సామాజిక్
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

3-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 275 పేజీలు: 10+4 వెల: 8.00

జార్ఖండ్‌లో ఇండియా కూటమి సీట్ల పంపకాలు

రష్యాపై క్షిపణులు ప్రయోగిస్తాం: జెలెన్‌స్కీ

5లో

# ఐదేళ్లలో అన్నీ సిమెంటు రోడ్లు

## సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు అదృశ్యం

## రహదారుల మరమ్మతులకు రూ. 860 కోట్లు

## 76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు

## అనకాపల్లి జిల్లా పరవాడలో సిఎం చంద్రబాబు



శనివారం పరవాడలో మరమ్మతులను ప్రారంభిస్తూ రోడ్‌రోలర్‌ను నడిపిన సిఎం చంద్రబాబు

**అనకాపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వున్న రోడ్లన్నింటినీ వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులుగా రూపొందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సంక్రాంతికి ఇతర ప్రాంతల నుంచి రాష్ట్రానికి వచ్చేవారు తమ రాష్ట్రంలోని రోడ్లును చూసి గర్వపడే విధంగా రోడ్లు ఉండాలని అధికారులకు స ్పష్టం చేశారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.860కోట్లతో చేపట్టిన గుంతలు లేని రహదారులు కార్యక్రమానికి ముఖ్యమంత్రి అనకాపల్లి జిల్లా పరవాడలో శనివారం శ్రీకారం చుట్టారు. వెన్నెలపాలెం జంక్షన్ వద్ద రోడ్ల మరమ్మత్తుల పనుల శిలాఫలకం ఆవిష్కరించి తానే స్వయంగా యంత్రాన్ని ఆపరేట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో రాష్ట్ర్టంలో రోడ్ల మౌలికవసతుల కల్పనకోసం కూటమి ప్రభుత్వం చేపట్టనున్న భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. సంక్రాంతి సమయంలో రోడ్లపైకి డ్రోన్లను పంపించి గుంతలను తనిఖీ చేయిస్తామని చెప్పారు. సకాలంలో రోడ్ల పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను వదిలిపెట్ట బోమని స్పష్టంచేశారు. గత ఐదేళ్లలో రోడ్లన్నీ నరకానికి రహదారులుగా తయారయ్యారని >>2



శనివారం విశాఖ రిషికొండలోని ప్యాలెస్‌ను అధికారులతో కలసి సందర్శించిన సిఎం చంద్రబాబు

# పర్యావరణ కాలుష్యాన్ని పెంచిన దీపావళి

## ఢిల్లీ, హర్యానా, యుపిల్లో భారీగా వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 2:** పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లో వరిదుబ్బులు కాల్చడంద్వారా పెరుగుతున్న వాయుకాలుష్య నివారణకు సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానం కూడా జోక్యంచేసుకున్నా పరిస్థితుల్లో మార్పులు రాలేదు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో దీపావళి సందర్భంగా వాయుకాలుష్యం మరింతగా పెరిగిపోయింది. గడచిన రెండురోజులవరకూ సరిహద్దుల్లో వరి దుబ్బులు మండించడంవల్ల వచ్చిన కాలుష్యానికి దీపావళి తోడయింది. ఢిల్లీలో బాణాసంచా కాల్పులపై నిషేధం ఉన్నప్పటికీ ప్రజలు లెక్కచేయలేదు. పెద్దమొత్తంలో బాంబులు, ఇతర సామగ్రిని కాల్చడంతో వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. దీనితో వాయు నాణ్యత దారు >>2

# 'దీపం' పథకం పేద మహిళలకు వరం

## -మంత్రి నాదెండ్ల

**తిరుపతి కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉంటుందని, దీపం 2.0 పథకం పేద మహిళలకు వరం అని పౌర సరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక చెన్నారెడ్డి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2.0 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టివేశారని అన్నారు. ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. 2014 - 2019 సంవత్సరంలో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారన్నారు. జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ దీపం 2 పథకం పేదలకు అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు ఈకేవైసి ఇబ్బందులు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించి అర్హులైన అందరికీ దీపం 2 పథకం లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి లబ్ధిదారులకు దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసారు.



# విజయవాడ, విశాఖలో 'మెట్రో'కు చర్యలు

- రూ. 42,362 కోట్లతో ప్రతిపాదనలు
- విజయవాడలో మొదటిదశ రెండు కారిడార్లు, విశాఖలో మూడు కారిడార్లు
- నిధుల కోసం కేంద్రాన్ని కోరాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్టణాల్లో మెట్రోరైలు ప్రాజెక్టులను చేపట్టేందుకు రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపినటు సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2024 ధరలను అనుసరించి రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. "ఎక్స్" వేదికలో ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు సంబంధించిన అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆయన కీలకంశాలు తెలిపారు. ఎపి పునర్విభజన చట్టం -2014 ప్రకారం మెట్రోరైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాల్సి వుంది. విజయవాడలో రెండు దశల్లో మూడు కారిడార్ల పనులను రూ.25,130 కోట్లుకు ప్రతిపాదనల్లో అంచనా వేసారు.విజయవాడలో మొదటి దశలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి గన్నవరం వరకు కారిడార్-2లో పండిట్ నెహ్రూ బస్ట్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు నిర్మిస్తారు. మొత్తంగా రెండు మెట్రో కారిడార్ల పొడవు 38.40 కిలో మీటర్లు ఉంటుంది.

వీటికి 2024 ధరల ప్రకారం అంచనా వ్యయం రూ.11,009 కోట్లు, ఇందుకు 91 ఎకరాల భూమి అవసరమవుతుంది.ఇందుకు వ్యయం రూ.1,152 కోట్లుగా ప్రతిపాదనలో అంచనా వేసారు.రెండో దశలో విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి అమరావతి పొడవు 27.80 కిలో మీటర్లు ఉంటుంది.అంచనా వ్యయం రూ.14,121 కోట్లుగా ఉంది.అవసరమయ్యే భూమి 61 ఎకరాలుగా ఉంది. వ్యయం రూ.742కోట్లుగా ఉంది.విశాఖలో రెండు దశల్లో నాలుగు కారిడార్ల పనులను రూ.17,232 కోట్లు అవసరమని అంచనా వేసింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశలో కారిడార్-1లో స్టీల్ ప్లాంటు గేటు నుంచి కొమ్మాది కూడలి,కారిడార్-2 గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు, కారిడార్-3 తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకు ఉంటాయి. మూడు కారిడార్ల పొడవు 46.23 కిలో మీటర్లు ఉంటుంది.అంచనా వ్యయం రూ.11,498 కోట్లు, అవసరమయ్యే భూమి 99.75 ఎకరాలు, వ్యయం రూ.882 కోట్లుగా అంచనా వేసారు.

ఇక రెండవ దశలో కొమ్మాది నుంచి బోగాపురం విమానాశ్రయం వరకు మెట్రో లైను 30,67 కిలో మీటర్లు నిర్మిస్తారు.ఇందుకు అంచనా వ్యయం రూ.5,734 కోట్లు,ఇందుకు అవసరమయ్యే భూమి 6.13 ఎకరాలు అసవసరమవుతుంది, వ్యయం రూ.23కోట్లుగా అంచనా వేసారు. ఎపి పునర్విభజన చట్టం -2014 ప్రకారం మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులివ్వాలని, రెండు నగరాల్లో కలిపి 258 ఎకరాల భూసేకరణకు అయ్యే రూ.2,799 కోట్లు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిసింది. >>2



# 25 నుంచి శీతాకాల పార్లమెంటు

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించే అవకాశం

**న్యూఢిల్లీ, నవంబరు 2:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈనెల 25వ తేదీనుంచి ప్రారంభం అయి డిసెంబరు 20వ తేదీవరకూ జరుగుతాయని వెల్లడి అయింది. ఈసారి శీతకాల సమావేశాల్లో వన్‌నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై చర్చలు తీవ్రస్థాయిలో జరిగే అవకాశం ఉంది. అలాగే వక్ఫ్‌సవరణ చట్టాల బిల్లుపైనా చర్చలుజరిగే అవకాశం ఉంది. అంతకుముందే హోం మంత్రి >>2



శనివారం కర్నూలు-బళ్లారి రహదారిపై రాస్తారోకో చేస్తున్న ప్రజలు

# యురేనియం తవ్వకాలపై ప్రజల తిరుగుబాటు

## ఆత్మహత్యలకైనా వెనుకాడబోమని హెచ్చరిక

## 12 గ్రామాల ప్రజలు మూడు గంటలు రాస్తా రోకో

## మద్దతు తెలిపిన ఎమ్మెల్యే విరూపాక్షి

**దేవనకొండ,నవంబరు 2,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాల అనుమతులు నిలుపుదల చేయాలంటే రోజురోజుకు ఉప్పెనలా ఉద్యమం ఎగసిపడుతుంది. శనివారం కప్పట్రాళ్ల స్టేజ్ వద్ద యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా కర్నూలు-బళ్లారి రహదారిపై 12గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి 3గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఎం డౌన్..డౌన్.. అంటూ నినాదాలు చేశారు. ఈ రాస్తారోకోకు మద్దతుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, నెల్లిబండ, బంటుపల్లి,కరివేముల,తెర్నేకల్,కప్పట్రాళ్ల,కోటకొండ,బండపల్లి,బేతపల్లి,చెల్లెలచెలిమిల,జిల్లెడుబుడకల సర్పంచ్‌లు,ఎంపిటిసిల,వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ 2017లోనే ప్రజలను మభ్యపెట్టి కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు పరిధిలో యురేనియం పరిశోధనలకు 9బోర్ల తవ్వకాలకు టిడిపి ప్రభుత్వంలోనే చేపట్టడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు.

యురేనియం తవ్వకాలు చేపడితే వాయుకాలుష్యంతోపాటు ప్రజలు తీవ్రఅనారోగ్యాలకు గురవుతారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యురేనియం తవ్వకాలపై అనుమతులు రద్దు చేయాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి తవ్వకాలు నిలుపుదల చేసేంతవరకు పోరాడుతామన్నారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరుగకుండ ప్రజలపక్షాన ఉండి పోరాడుతామని పేర్కొన్నారు. పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ ఆందోళన కార్యక్రమానికి వచ్చి ఎమ్మెల్యే విరుపాక్షి ప్రజలతో >>2

# చిన్నారిని చిదిమేసిన కిరాతకుడు

## మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య



హంతకుడు సుశాంత్(ఫైల్)

**వడమాలపేట, నవంబరు 2 ప్రభాతవార్త:** అభం, శుభం తెలియని మూడేళ్ల బాలికకు మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారం చేసి చంపేసిన దారుణ సంఘటన తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పురం పంచాయతీలోని యానాది కాలనీలో జరిగింది. బంధువు వరుసకు మామ అయిన యువకుడే చాక్లెట్లు కొనిస్తానని తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టాడు. బాధితుల, పోలీసుల కథనం మేరకు... శుక్రవారం గ్రామంలో బంధువుల ఇంటికి స్లాబ్ వేస్తుండగా పాప తండ్రితో పాటుగా, బంధువులతో కలసి నాగరాజు అలియాస్ సుశాంత్ పనికి వెళ్లారు. స్లాబ్ పూర్తయిన తరువాత ముగ్గురు కలసి మద్యం సేవించారు. ఇంటికి వస్తుండగా పాప తండ్రి కిందపడడంతో గాయపడ్డాడు.

అతనికి కట్టుకట్టించేందుకు పాపతల్లి సాయంత్రం పుత్తూరు సమీపం ఈసలాపురంకు తీసుకెళ్లారు. ఆ సమ యంలోవారికుమార్తె మూడు సంవత్సరాల చిన్నారి ఇంటిముందు ఆడుకుంటూఉంది. మద్యం మత్తులో ఉన్న సుశాంత్ (22) >>2

# స్టార్టప్ హబ్‌గా ఎపి

## పెట్టుబడులకు అనుకూల వాతావరణం

## జాప్యం లేకుండా అనుమతులు: మంత్రి లోకేష్



**విజయవాడ నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎపి స్టార్టప్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారవుతోందని రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. అమెరికాలో పర్యటిస్తున్న నారా లోకేష్ యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా, సేల్స్‌ఫోర్స్‌తో పాటు గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో వేర్వేరుగాసమావేశమై మాట్లాడారు. సువిశాలమైన తీరప్రాంతం విస్తృతమైన రోడ్లు, జల, వాయు రవాణా మార్గాలతో పాటు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉంది. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారికి ఇదే మించి సమయం అన్నారు.

పరిశ్రమలకు అవసరమైన వాతావరణం ఏర్పరుస్తున్నాం. జాప్యం లేకుండా అనుమతుల కోసం ఆర్థికాభివృద్ధి బోర్డును పునరుద్ధరించాం. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అనంతపురంలో ఆటోమొబైల్, కర్నూలులో రెన్యుబుల్ ఎనర్జీ విశాఖలో ఐటీ ఫార్మా, వైద్య పరికరాల తయారీ ప్రకాశంలో బయోఫ్యూయల్ గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించాం. అంతర్జాతీయ స్థాయి నిపుణులను తీర్చిదిద్దేందుకు ఎఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. అన్నివిధాలా అనుకూల వాతావరణం నెలకొన్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలి అని వారిని కోరారు. ఈ గవర్నెన్స్ పబ్లిక్ సర్వీసెస్ స్మార్ట్‌సిటీ కార్యక్రమాల అమలుకు మీ సహకారం కోరు తున్నాం. విశాఖపట్నంలో ఆర్ అండ్ డి సెంటర్‌ను ఏర్పాటుచేయండి అని సేల్‌ఫోర్స్ ప్రతిని >>2

# ఇక హిందువులకే కొండపై కొలువు!

## టిటిడిలో కీలక ప్రక్షాళనకు సిద్ధం

## పవిత్రతకే ప్రాధాన్యమివ్వనున్న కొత్త బోర్డు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో రానున్న రోజుల్లో కీలక నిర్ణయాలు దిశగా అడుగులు పడనున్నాయా! ఇప్పటికే వ్యవస్థ నిర్వీర్యం అయ్యి తిరుమల పవిత్రతను దెబ్బతీశారనే ఆరోపణలతో పూర్తిస్థాయిలో వ్యవస్థలో కీలక ప్రక్షాళన చేపడతారా అనే ప్రశ్నలకు టిటిడి ఉద్యోగుల్లో అవుననే సమాధానం వినిపిస్తోంది. అంతేగాక దేవదేవుని పవిత్రతను దెబ్బతీసిన, పలు రకాలుగా వడ్డీకాసులవాని ఖజానాకు గండివేసిన వారిపై చర్యలకు ఉపక్రమిస్తారా అనే వ్యాఖ్యల చర్చ మొదలైంది. కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను మరింతగా కాపాడేందుకు నూతనంగా ఏర్పాటుకానున్న ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు తీసుకుని, ఆదిశగా పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు చర్యలు తీసుకోనుందనే విషయం వినిపిస్తోంది. ఇప్పుడు ఈ విషయాలన్నీ టిటిడి బోర్డు తాజాఛైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడుకూడా తనఅనుచరులతో, మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి ఆ దిశగా అడుగు లేసేందుకు సన్నద్ధమవుతున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో టిటిడి పాలనవ్యవహారాలు భ్రష్టుపట్టించారనే ఆవేదన కూడా వెలిబుచ్చారంటే పరిస్థితి ఏంటనేది తెలుస్తుంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఏడుకొండల వెంకన్నకు ఉన్న ఆస్తులను గుర్తించి పరిరక్షించాలనే తొలిప్రాధాన్యతతో బాటు తిరు >>2



రిషికొండ ప్యాలెస్‌లోని ఓ దృశ్యం

# కొండపై కొలువు!

>>మలలో హిందూ ఉద్యోగులే పనిచేయాలనే ఆయన ఆలోచనతో ఉన్నారు. టిటిడి వైద్య సంస్థలు, ఆస్పత్రుల్లో అవసరమైన కనీస వైద్యసదుపాయాలు మెరుగుపరచడం, ఉద్యోగులకు నాణ్యమైన వైద్యసేవలందించే దిశగా ఆయన పనితీరు సాగించనున్నారనేది ఇప్పటికే టిటిడిలో చర్చ మొదలైంది. శ్రీవేంకటేశ్వరస్వామి ప్రథమ సేవకుడిగా ప్రమాణస్వీకారంచేసిన తరువాత వారం రోజుల్లో టిటిడిలో కీలక ప్రక్షాళన చేపట్టేందుకు కూడా ఆయన కార్యాచరణ రూపొందించుకున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే పలురకాలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, ఉద్యోగులు, ఇంజనీరింగ్ విభాగం పనితీరు, నిధులు వ్యయం, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం దర్యాప్తు అంశాలపై స్వయంగా ఛైర్మన్ హోదాలో ఆయన పర్యవేక్షించనున్నారనేది సమాచారం. సామాన్యభక్తులకు గంటలోపే దర్శనం చేయించాలనే ప్రణాళికలు కూడా ఆయన మదిలో ఉన్నట్లు టిటిడి ఉద్యోగులు చెబుతున్నారు. మరీ రానున్న బుధవారం 6వతేదీ ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. టిటిడిలో అధికారులుకూడా ఒకింత ఆలోచనలో పడ్డారు. ఇప్పటివరకు 2019వ సంవత్సరం నుండి శ్రీవాణి ట్రస్ట్ పేరుతో నిధుల సేకరణ, ఆలయాల పునరుద్ధరణ, నిర్మాణాలు, హిందూ ధర్మపరిరక్షణకు నిధులు వినియోగంపై ఆరా తీసి ట్రస్ట్‌నే రద్దుచేసే యోచనలో నూతన బోర్డు కార్యాచరణ రూపొందించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. 10,500 రూపాయలు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల పేరుతో విరాళాలు సేకరిస్తున్న టిటిడి ఇందులో 500 రూపాయలు విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్‌కు పోతే మిగిలిన 10వేల రూపాయలు ట్రస్ట్ పేరుతో నిధులు జమ ఎంతవరకు పారదర్శకత అనే కోణంలో కూడా నూతన బోర్డు విచారణ చేపట్టే ఆలోచన చేయనుంది. అంతేగాక గత ఐదేళ్ళ ప్రభుత్వంలో, వైసిపి పెద్దలతో, గత అధికారులతో సఖ్యతగా మెలిగి ఇప్పుడు కీలక స్థానాల్లో ఉన్న వారిపై నిఘా ఉంచనున్నారనే సమాచారం ఇప్పుడే హాట్‌టాపిక్‌గా మారింది.

# కిరాతకుడు

>> చెంచమ్మను చాక్లెట్లు తీసిస్తానని సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో తీసుకెళ్లాడు. పాఠశాల వెనుక ఉన్న పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, చంపి, అక్కడే పూడ్చి పెట్టేశాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు పాప కనిపించకపోవడంతో వెతికి, అందరిని విచారించారు. సాయంత్రం సుశాంత్‌తో పాటు చూశామని గ్రామస్తులు తెలపడంతో అతన్ని అడిగారు. నేను చాక్లెట్లు కొనిచ్చి ఇంటి వద్దనే వదిలానని బుకాయించాడు. ఎంత అడిగినా చెప్పకపోవడంతో వడమాలపేటకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుశాంత్‌పై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఎస్‌ఐ ధర్మారెడ్డి ఏఎంపురం గ్రామానికి వెళ్లి అతన్ని తీసుకొచ్చారు. అతిగా మద్యం సేవించి ఉండడంతో అతన్ని నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. అర్ధరాత్రికి పోలీసులు తమ పద్ధతిలో విచారించడంతో నిజం చెప్పాడు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం పాప తండ్రి స్వగ్రామానికి తీసుకెళ్లారు. నిందితుడు సుశాంత్‌పై పలు కేసులు నమోదు చేశారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి**

చిన్నారిపై అత్యాచారం హత్య ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఆదేశించారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

# తిరుగుబాటు

>> మాట్లాడి సోమవారం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడిస్తామని చెప్పడంతో ప్రజలు ఆందోళన విరమింపచేశారు. 3గంటల పాటు రాస్తారోకో చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి : టిడిపి నాయకుడు మల్లెపల్లె రంగడు**

కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు చేపట్టేందుకు వచ్చిన అనుమతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యురేనియం తవ్వకాలు చేపట్టడం వల్ల మానవాళి, వన్యప్రాణులకు ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు.

**తవ్వకాలు జరిపితే పచ్చని పొలాలు నాశనమవుతాయి : మర్యాద రంగన్న,రైతు**

కప్పట్రాళ్ల ఫారెస్ట్ సమీపాన పంటపొలాల్లో బోర్లు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నాం. యురేనియం తవ్వకాలు చేపడితే తమ పచ్చని పొలాలు బీడుభూములుగా మారిపోతాయి. దీంతో రైతాంగానికి తీవ్రవ నష్టం వాటిల్లుతుందన్నారు.

# కాలుష్యాన్ని పెంచిన దీపావళి

>> ఐంగాపడిపోయింది. ప్రస్తుతం ఢిల్లీ ఎన్సీ ఆర్‌ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ సూచీ 300కిపైగానే నమోదవుతోంది. ఎయిర్‌క్వాలిటీ అండ్ వెదర్‌ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ (సఫర్) సంస్థప్రకారం ఇది అధ్వాన్నమైన స్థాయిలోఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీతోపాటునేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోప్రజలు విషయవాయువులే పీలుస్తున్నారు. దీనివల్ల తీవ్ర అనారోగ్యసమస్యలను ఎదుర్కొంటున్నారు. దీపావళి రాత్రి అధికస్థాయిలో వాయుకాలుష్యం నమోదయింది. పలుప్రాంతంలో ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ గరిష్టంగా 999 పాయింట్లకుచేరింది దీనితో ఢిల్లీ, ఎన్సీ ఆర్‌ప్రజలు తీవ్ర ఆరోగ్యసమస్యలు ఎదుర్కొన్నారు. 69శాతం కుటుంబాల్లోకనీసం ఒకరులేదా అంతకంటే ఎక్కువ మంది గొంతునొప్పి, దగ్గుతోసహా కాలుష్యసంబంధిత శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్నట్లుసర్వే వెల్లడించింది. ఢిల్లీ ఎన్సీ ఆర్‌ప్రాంతంలో 21 వేలకంటే ఎక్కువమ ందిపై నిర్వహించినసర్వేలు 62శాతంకుటుంబాల్లో ఎక్కువమంది కళ్ల మంటలు ఎదుర్కొన్నారు. 46శాతంమంది ముక్కుకారడం వంటిసమస్యలు చెప్పారు. 31శాతంమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లేదా ఆస్తమా ఉన్నట్లు తెలిపారు. మరో 31శాతంమంది తలనొప్పిని ఎదుర్కొన్నారు. 23శాతం మంది ఏకాగ్రతను కోల్పోతున్నట్లు చెపితే 15శాతం మంది నిద్ర సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 31శాతం మంది మాత్రం కాలుష్యం కారణంగా ఎలాంటి ఇబ్బందులనునివేదించకపోవడం విశేషం.



శనివారం పరవాడలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# ఐదేళ్లలో అన్నీ సిమెంటు రోడ్లు

>> చెప్పారు. వీటన్నిటికీ యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టామన్నారు. రోడ్లు నాగరికతకు చిహ్నామని రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని మంచి రోడ్లు కూడా వస్తాయని అది పరవాడ గ్రామం నుంచే ప్రారంభం అవుతుందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్ల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో రూ.76వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని వీటిని రెండున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనికి అదనంగా మరో రూ50వేల కోట్లు ఖర్చుచేసి భోగాపురం మూలపేట అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు విజయవాడ ఈస్ట్ బైపాస్ వంటి రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వచ్చే ఐదు ఏళ్లలో మొత్తం రూ1.25 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరగబోతున్నట్లు వెల్లడించారు దేశంలోనే అతిపెద్ద సముద్రతీరం మన రాష్ట్రానికి ఉందని తద్వారా మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు అనేక పోర్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోను ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని తద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఆయా గ్రామంలో లభించే వనరుల ఆధారంగానే చిన్నపాటి వ్యాపారాలు పరిశ్రమలను ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల మనోభావాలకు సంబంధించిన ప్రాజెక్టు అని దీనిని లాభాల బాటలోకి నడిపే విధంగా అవసరమైన చర్యలు చేపట్టేటందుకు కేంద్రంతో చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పెద్ద ఎత్తున సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు గ్రామాల్లో సిమెంట్‌రోడ్డు లేని వీధి అనేది లేకుండా చేస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 24వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తామన్నారు. మద్యం పాలసీ అమలు విషయంలో రాజీపడబోమని ఎక్కడ బెల్ట్ షాపు పెట్టినా బెల్ట్‌తీస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సి వున్న రూ.1061 కోట్ల బిలు ్లల బకాయిలు చెల్లించడంతోపాటు రోడ్ల మరమ్మత్తులకు రూ.860కోట్లు మంజూరు చేయడం ద్వారా తమ శాఖ తలెత్తుకునేలా చేశారని చెప్పారు. అనంతరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో రోడ్ల పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈకార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయకుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
విదియ రా.10.06
అనూరాధ పూర్తి
వర్జ్యం ఉ.10.18-12.03
దు.ఉ.4.08-4.54
శుభసమయం : ఉ.6.00-7.00
సా.5.40-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అన్ని విధాల మంచిది. వస్తుకొనుగోలు.

**వృషభం:** గృహనిర్మాణ యత్నాలు నిదానంగా సాగుతాయి. జీవిత భాగ స్వామ్యంతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయటం అన్ని విధాలా మంచిది.

**సింహం:** భూ వివాదాలు ఎదురై చికాకులు కలిగించినా పరిష్కరించు కొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కన్య :** కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** పారిశ్రామిక వైద్యరంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మిత్రుల నుండి కొంత సాయం అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మకరం:** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టిన సోదరుల సాయం అందిస్తారు. శుభవార్తలు.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్టార్టప్ హబ్‌గా ఎపి

>> ధులను కోరారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని గూగుల్ ప్రాంగణాన్ని లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్, ప్రతినిధులు బికాస్ కోలే రావు సూరపునేని, చందు తోటలతో లోకేష్ భేటీ అయ్యారు. గూగుల్ ప్రతినిధులు తమ సంస్థ పనితీరు ఇతర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రాంతం. విజనరీ నాయకుడు చంద్రబాబు నేతృత్వంలో ఏఐ ఆధారిత ఈ గవర్నెన్స్ స్మార్ట్‌సిటీ కార్యక్రమాలను అమలుచేస్తోంది. ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటలైజ్ చేయడం ద్వారా మెరుగైన పౌరసేవలు అందించేందుకు ఏఐ టూల్స్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ కల్పించండి. స్మార్ట్‌సిటీల్లో జియో స్పేషియల్ సేవల్లో భాగంగా రియల్‌టైమ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విపత్తుల నిర్వహణ పట్టణ ప్రణాళికతో సహా స్మార్ట్‌సిటీ కార్యక్రమాలను గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానించడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి ఏపీలో డిజిటల్ ఎడ్యుకేషన్ యువత నైపుణ్యాభివృద్ధికి ఏఐ ఆధారిత శిక్షణ ఇవ్వండి. డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడం, ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం స్మార్ట్‌సిటీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో మాతో భాగస్వామ్యం వహించండి అని మంత్రి లోకేష్ కోరారు.

**విజయవంతంగా ముగిసిన మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన**

అమెరికాలో మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల యాత్ర విజయవంతంగా ముగిసింది. వారం రోజుల పర్యటనలో 100 కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు. ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సిఎం చంద్రబాబు విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఎపిని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేష్ పర్యటన సాగింది. ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి.

ఈ భేటీలు ఫలితంగా జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగేఅవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు. చివరి రోజున న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామివేత్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ పూర్ణ ఆర్ సగ్గుర్తిని కలవడానికి ట్రాఫిక్ రద్దీలో కాలినడకన వెళ్లారు.

బ్లూప్రింట్‌తొవచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎనకమిక్ డెవలప్‌మెంట్‌బోర్డు చురుగ్గాపని చేస్తోందని తెలిపారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా పారిశ్రామికవత్తేలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# 'మెట్రో'కు చర్యలు

>> 2014-10 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా విజయవాడ, విశాఖలో మెట్రోరైలు ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రయత్నం జరిగిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికలు(డిపిఆర్) కేంద్రం ఆమోదానికి వెళ్లాయి. మెట్రో రైలు కొత్త విధానం ప్రకారం వాటిని సవరించాలని కేంద్ర, పట్టణ, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ సూచించింది. అయితే గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు సాగనివ్వలేదని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. విజయవాడ, విశాఖలో మెట్రోరైలు ప్రాజెక్టులు ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం మూడు నెల్లోనే డిపిఆర్‌లు తయారు చేయించింది. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక పరిమితులు, నిధుల కొరత దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు మొత్తం కేంద్రమే భరించాలని విజ్ఞప్తి చేసింది.

# పార్లమెంటు

>> అమిత్‌షా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. గుర్‌గావ్‌లోని బాద్‌షాపూర్‌ప్రాంతంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ సవరణ బిల్లుకు ఈ శీతాకాల సమావేశాల్లోనే ఆమోదం పొందడం జరుగుతుందన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దేశద్రోహం కేసులు

**ఢాకా, నవంబరు 2:** హిందూ మైనార్టీలే లక్ష్యంగా బంగ్లాదేశ్ యంత్రాంగం వ్యవహరిస్తున్నదనేందుకు తాజాగా వారిపై నమోదుచేసిన దేశద్రోహం కేసులే ఉదాహరణ. ఇటీవల ఛత్తోగ్రామ్‌లో మైనార్టీలకు రక్షణ కల్పించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాషాయ జెండా ఎగురవేసారు. మరో 20 మందివరకూ గుర్తుతెలియనవ్యక్తులపైనా గతనెల 25న కేసునమోదుచేసారు. తమ 8 డిమాండ్ల అజెండాకు బంగ్లాదేశ్‌లోని అవామీ లీగ్ భారత ప్రభుత్వం సాయంగా నిలిచాయని పుండరీక్‌ధామ్ ప్రెసిడెంట్‌కేసు బాధితుడు అయిన చిన్మయ్‌కృష్ణదాస్ బ్రహ్మాచారి తెలిపారు.

తమ నిరసన బంగ్లా ప్రభుత్వా నికి వ్యతిరేకం కాదని అన్నారు. తీరాచూస్తే ఆయనపై దేశద్రోహంకేసులు నమోదు చేసారు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ సైతం ఎన్నికల ప్రచారంలో ఈ దేశద్రోహం కేసులు, హిందూ మైనార్టీలపై దాడులను ఖండించారు. ఇలా ఉండగా హోంమంత్రిత్వ శాఖ అనుమతి ఉంటే తప్ప పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి దేశద్రోహం కేసును తనంతతాను నమోదు చేయలేరని పరిశీలకులు చెపుతున్నారు.

# అయ్యప్పభక్తులకు రూ.5 లక్షల ప్రమాదబీమా

## కేరళ ప్రభుత్వ నిర్ణయం

**తిరువనంతపురం, నవంబరు 2:** అయ్యప్పదర్శనానికి వచ్చే భక్తులకోసం కేరళలోని సీఎం పినరయి ప్రభుత్వం ఉచిత బీమా కవరేజిని వర్తింపచేయాలని నిర్ణయించింది. సీఎం పినరయి విజయన్ నేతృత్వంలోనిప్రభుత్వం ఆలయానికి వెళ్లేక్రమంలోప్రాణాలుక ఓల్పోయిన భక్తులకు రూ.5 లక్షల బీమాను వర్తింపచేస్తారు. అలాగే మృతదేహానిన స్వగ్రామానికి తరలించేందుకు అధికారులే ఏర్పాట్లుచేస్తారు. దేవాలయాలను నిర్వహించే ట్రావెన్‌కోర్ దేవస్వాం బోర్డు ఈస్పెసల్ బీమా కవరేజి పథకానికి బీమా ప్రీమియం చెల్లిస్తుంది. రెండునెలల మకరవిళక్కు ఈ ఈనెల 16వ తేదీప్రారంభం అవుతుంది. డిసెంబరు చివరి వారం వరకూ కొనసాగుతుంది. కొద్దిసేపు ఆలయాన్ని మూసివేసి మళ్లీ జనవరి మూడో వారం వరకూ భక్తులకోసం ఆలయాన్ని తెరుస్తారు. ఈసారి రికార్డుస్థాయిలో 14 వేలమంది పోలీసు సిబ్బంది వలంటీర్లు భద్రతలో మొహరించాలని నిర్ణయించారు. సమీక్ష సమావేశానికి పలువురుమంత్రులతోపాటు అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

యాత్రీకులకోసం పార్కింగ్ సదుపాయాన్ని 10వేల స్లాట్లకు పెంచారు. టెంపుల్‌టౌన్ పరిసరాల్లో ఉన్న అన్ని రెస్టారెంట్లలో అన్నిదక్షిణభారత భాషల్లోరేట్‌కార్డులు ఏర్పాటుచేస్తారు. ఆలయ పట్టణం పరిసరాల్లోభక్తులకు వైద్యసేవలు అందుతాయి. శబరిమలైకు వచ్చే ఒక్కభక్తుడు కూడా స్వామివారి దర్శనం కాకుండా తిరిగి వెళ్లకుండా ఉండేలా ఏర్పాట్లుచేస్తామని మంత్రి విఎన్‌వాసవన్ తెలిపారు. వర్చువల్ బుకింగ్ క్యూ మొదలయింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోనివారికి రోజుకు పదివేల దర్శనం టికెట్లు ఇస్తామన్నారు. భక్తులు శబరిమల యాత్రను సజావుగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తారు. సముద్రమట్టానికి 914 కిలోమీటర్ల ఎత్తులో పశ్చిమకనుమల పర్వత శ్రేణుల్లో శబరిమల ఆలయం ఉంది. పతనంతిట్ట జిల్లాలోని పంబానుంచి నాలుగు కిలోమీటర్లదూరంలో ఉంటుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 210825
2nd Prize Rs.7000/- 81424
3rd Prize Rs.3500/-
06957 13691 26926 41154 41956
45416 62073 63024 82290 85716
4th Prize Rs.200/-
0173 1469 2717 3155 4355
5444 5882 7047 7721 9361
5th Prize Rs.100/-
1177 1307 2910 3490 3518
3607 6423 6968 7886 8658
6th Prize Rs.50/-
0008 1289 3724 5443 6601 8240
0102 1340 3757 5615 6673 8339
0153 1390 3878 5761 6794 8529
0194 1572 3905 5883 6802 8535
0315 1604 3914 5945 7162 8651
0357 1651 3924 5994 7166 8671
0401 1856 4001 6004 7198 9060
0457 1894 4109 6095 7206 9102
0460 2022 4282 6097 7230 9196
0829 2222 4454 6179 7407 9382
0874 2618 4614 6354 7458 9402
0904 3123 4675 6394 7753 9446
1011 3190 4953 6397 7816 9540
1030 3217 5007 6402 7887 9586
1070 3412 5076 6482 8089 9817
1136 3522 5119 6529 8092
1244 3603 5241 6576 8222

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 610873
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
18337 19251 44944 56674 64333
65714 66428 67980 94296 95869
4th Prize Rs.200/-
0580 1413 2570 3081 4593
5949 6628 6983 7814 8019
5th Prize Rs.100/-
0118 0422 0956 1668 2505
2809 3386 3715 7018 8249
6th Prize Rs.50/-
0066 1441 2930 4493 6901 8610
0305 1574 3047 4619 6953 8683
0394 1627 3139 4659 7093 9001
0533 1715 3245 4765 7146 9205
0645 2087 3262 5264 7253 9206
0678 2109 3881 5361 7313 9272
0695 2123 3919 5449 7354 9338
0758 2167 3921 5476 7355 9426
0776 2294 3970 5759 7393 9486
0895 2368 3979 5944 7643 9540
1127 2422 4087 5987 7924 9600
1145 2425 4088 6071 8132 9613
1171 2534 4101 6092 8188 9770
1225 2562 4189 6490 8243 9922
1279 2568 4254 6733 8256 9990
1307 2615 4257 6834 8409
1404 2905 4305 6876 8551

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 511363
2nd Prize Rs.7000/- 21859
3rd Prize Rs.3500/-
08271 16024 17357 36722 44594
66637 66930 75449 75549 76731
4th Prize Rs.200/-
1918 2941 3831 5149 5184
5513 5867 6088 7146 8432
5th Prize Rs.100/-
1197 2521 3463 5037 5318
6366 9229 9374 9649 9714
6th Prize Rs.50/-
0193 2195 3735 5405 6695 8117
0248 2223 3857 5479 6792 8352
0309 2240 4020 5487 6854 8359
0413 2289 4203 5556 6868 8443
0425 2449 4219 5557 7143 8649
0788 2595 4403 5710 7264 8688
0942 2998 4425 5712 7266 8822
0962 3016 4459 5713 7312 9035
1136 3085 4479 5760 7385 9145
1152 3089 4683 5773 7521 9244
1304 3200 4717 5864 7559 9281
1608 3370 4790 5878 7594 9334
1849 3551 4972 5908 7632 9650
1903 3581 5066 5958 7739 9937
2008 3622 5175 6159 7829 9986
2015 3678 5311 6479 8062
2022 3720 5403 6597 8109

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 939300
2nd Prize Rs.7000/- 13739
3rd Prize Rs.3500/-
02383 05102 06005 13653 23820
30981 37898 39322 57006 58348
4th Prize Rs.200/-
0301 0397 0418 1414 4220
5324 6506 9053 9139 9183
5th Prize Rs.100/-
0455 1201 1761 4966 5756
6197 6582 6716 7961 9879
6th Prize Rs.50/-
0018 1817 3800 5272 7270 8958
0099 1920 3844 5291 7518 9076
0120 2164 3894 5380 7693 9149
0173 2215 4011 5448 7718 9223
0213 2270 4065 5454 7770 9257
0281 2280 4214 5706 7804 9293
0367 2427 4347 5839 7857 9393
0644 2450 4355 6138 7984 9492
0669 2891 4489 6299 7999 9508
0903 3043 4519 6332 8110 9547
0942 3078 4559 6385 8180 9720
1032 3097 4600 6532 8190 9722
1091 3302 4731 6556 8203 9787
1249 3403 4862 6657 8294 9808
1293 3523 4888 6667 8335 9935
1636 3624 5013 6734 8375
1745 3648 5142 7255 8426

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 977238
2nd Prize Rs.7000/- 64698
3rd Prize Rs.3500/-
33732 34190 41078 42969 44434
67406 73150 82567 89890 96924
4th Prize Rs.200/-
1868 2075 2351 3681 4650
7362 7857 8779 9676 9924
5th Prize Rs.100/-
0620 1431 2820 3591 4054
4317 6755 7958 8373 8381
6th Prize Rs.50/-
0171 1305 4087 5082 6805 7967
0419 1349 4105 5110 6888 7971
0559 1568 4122 5226 6907 8010
0579 1601 4131 5283 6986 8550
0630 1619 4325 5393 7075 8966
0631 1952 4344 5566 7076 9159
0633 2413 4394 6018 7163 9327
0671 2541 4462 6031 7185 9462
0705 2751 4555 6202 7402 9469
[illegible]

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 477839
2nd Prize Rs.7000/- 01878
3rd Prize Rs.3500/-
22538 23901 23998 29352 33403
36192 82172 83684 90526 97820
4th Prize Rs.200/-
1535 3641 5589 5800 6544
7176 7800 8090 8711 9991
5th Prize Rs.100/-
0383 1870 2583 3397 3774
5710 8284 8413 8912 9976
6th Prize Rs.50/-
0163 1632 3033 4931 6840 8179
0166 1676 3061 5174 6858 8286
0176 1876 3069 5241 6884 8363
0186 1897 3121 5267 6894 8456
0363 2272 3620 5477 6900 8474
0523 2316 3635 5490 6946 8667
0726 2419 3682 5497 7097 8678
0769 2449 3793 5664 7137 8682
0804 2478 3911 5794 7201 8716
[illegible]

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 288726
2nd Prize Rs.7000/- 34644
3rd Prize Rs.3500/-
13823 19232 21509 27367 47516
47682 49561 60146 69218 76550
4th Prize Rs.200/-
1031 2433 3279 3451 4310
4565 5817 7229 8486 9126
5th Prize Rs.100/-
0072 0426 1712 3545 3808
5851 6829 8403 8631 9912
6th Prize Rs.50/-
0004 2067 3360 5139 6434 8489
0009 2076 3513 5163 6632 8694
0328 2212 3566 5259 6710 8776
0371 2219 3661 5276 6748 8780
0443 2278 3695 5327 6754 8885
0617 2347 3926 5516 6877 8959
0713 2405 3945 5543 6906 9119
0907 2416 4452 5583 6974 9329
0967 2567 4455 5791 7385 9539
[illegible]

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 158447
2nd Prize Rs.7000/- 16188
3rd Prize Rs.3500/-
11961 15638 21558 32079 50893
52641 93331 94885 96321 97724
4th Prize Rs.200/-
2652 2965 3210 3769 6127
6829 7648 8586 9162 9244
5th Prize Rs.100/-
0504 4017 4126 4437 4849
4918 6313 8053 8734 9678
6th Prize Rs.50/-
0225 2090 4107 5594 7055 9030
0272 2203 4400 5740 7175 9185
0280 2211 4404 5750 7223 9192
0288 2323 4709 5783 7329 9203
0397 2460 4713 5889 7403 9286
0676 2545 4729 5986 7468 9298
0698 2561 4777 6066 7680 9328
0879 2697 4931 6347 7824 9531
0908 2897 4971 6371 7937 9595
[illegible]

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 723946
2nd Prize Rs.7000/- 49687
[illegible]

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 338546
2nd Prize Rs.7000/- 78465
[illegible]

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 173842
2nd Prize Rs.7000/- 95983
[illegible]

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 761317
2nd Prize Rs.7000/- 83672
[illegible]



# శివయ్యకు కోటి బిల్వార్చన అమ్మవారికి లక్ష కుంకుమార్చన

## ఆధ్యాత్మిక చింతనలో శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,నవంబర్ 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ధార్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. తిరుపతికి సుమారు 34 కిలో మీటర్ల దూరంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి ధార్మిక నిలయంగా ఉంది.ఇక్కడి ఆలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించటంతో దివ్యక్షేత్రం 'శివనామస్మరణతో పునీతమౌతుంది.' కాశిలో మరణం,శ్రీకాళహస్తిలో కాలుమోపటం మోక్షానికి మార్గమని గ్రంథాలు చెబుతున్నాయి.ఈ నేపధ్యంలో దివ్యక్షేత్రంలో ఈ ఏడాది కార్తీక మాసం స్వామికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన స్వామికి బిల్వాలతో పూజించటం ఇష్టమని చెబుతారు.ఈ నేపధ్యంలో శనివారం స్వామి సన్నిధిలో 'కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు' ప్రారంభించారు.గతంలో అలంకార మండపంలో ఉత్సవర్లకు మాత్రమే నిర్వహించే వారు.అయితే ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో ఓ భక్తి భావానికి అవకాశం కల్పించింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళ వారం ఉదయం శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు ప్రారంభ మయ్యాయి. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కైలాసగిరి కొండకోనల్లోంచి తెచ్చిన బిల్వాలతో స్వామికి అర్చన చేయటం అలాగే దాతలు, దేవస్థానం భాగస్వామ్యంతో అందుబాటులో ఉంచిన కుంకుమలతో పూజలు ప్రారంభించారు. ఈ పూజలు27 రోజులు జరుగుతాయి. ఇందుకుగాను 25 మంది వేదపండితులను వివిధ ప్రాంతాల నుంచి రప్పించారు.తమిళనాడులోని కాంచిపురం,ఇతర వేదపాఠశాలలు,అలాగే రాష్ట్రంలోని మూల మూలల్లో గల వేద పాఠశాలల నుంచి వేదపండితులను రప్పించారు. ఉదయం శ్రీకా రానికి ఆలయ ఇఓ ఆదేశాలతో డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి దంపతులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులుడాక్టర్ స్వామినాధన్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో కోటి బిల్వార్చన, కుంకుమార్చనలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్బంగా సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను ఆవాహన గావించుటకు వేద మంత్రాలను పఠించారు. దీక్షాధారణ గావించారు. తరువాత వేద పండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఈ కార్యక్రమాల్లో ఆలయానికి చెందిన పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్‌లు పూజల ఏర్పాటును జరిపించారు.ఆలయ వేదపండితులు మారుతీ శర్మ,అర్ధగిరి స్వామి, సంగమేశ్వరశర్మ, విశ్వనాధ్ శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస శర్మ, హేమంత్ శర్మ, కృష్ణమాచార్యులు, చైతన్య, జ్యోషులతో పాటు వంద మంది వేదపండితులు వేద మంత్రాలను పఠించారు. నిరంజన్ గురుకుల్ బిల్వాలతో కుంకుమలతో పూజిం చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలకు సంబందించి పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరిస్తూ స్వామి వారికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ నిర్ణయించారన్నారు.



## తిరుపతి జిల్లాలో అత్యాచారం, హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించనున్న హోంమంత్రి అనిత

### బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా స్వయంగా అందజేత

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో అత్యాచారం . హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని హోంమంత్రి అనిత ఆదివారం పరామర్శించనున్నారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తానని బాధిత కుటుంబాన్ని కలిసి స్వయంగా ఆమె భరోసా అందించనున్నారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కుఉ అందజేయనున్నారు.

# గోరంట్ల మాధవ్‌పై మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పోలీసులకు ఫిర్యాదు



**విజయవాడ.నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంటు గోరంట్ల మాధవ్‌పై ఏపీ మహిళా కమీషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ పోలీసులకు ఫిర్యాదుకు చేసారు.అత్యాచార బాధితుల పేర్లను గోరంట్ల మాధవ్ బయటకు చెప్పడం దుర్మార్గమని వాసిరెడ్డి పద్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో పోలీసు అధికారిగా వ్యవహరించినప్పటికి మాధవ్ ఈ కనీస నైతిక బాధ్యతను విస్మరించడం సరికాదన్నారు. ఈ విషయంలో స్పష్టమైన అధికారిక ఆదేశాలు. న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించని రీతిలో గోరంట్ల వ్యవహార సరళి ఉందన్నారు. ఆయనపై ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే తాజాగా ఆమె టీడీపీలో చేరే దిశలో ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. ఆ దిశలో ఆమె విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ద్వారా టీడీపీ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది

## మంత్రి కొలను పార్ధసారధి

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్ధసారధిఅన్నారు. ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం చేయటం లేదని ప్రతిపక్షాలు విమర్శించటం శోచనీయం అని మంత్రి విమర్శించేరు. విజయవాడలో శనివారం తెలుగు దేధం పార్టీ నాయకుల శ్రీ గొట్టిపాటి రామకృష్ణ ఆధ్వర్యంలోని జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడరు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు స్వంత జిల్లా నెల్లూరుకు ఆయన పేరు పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహనీయులు సేవలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించటంలో ముందు ఉంటారనిమంత్రి వివరించేరు. బలహీన పార్టీ బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ అద్యక్ష పదవిని బలహీన వర్గాల వారికి ఇవ్వటం గొప్ప విషయమని మంత్రి అన్నారు. మంత్రి వర్గంలోను, ఇతర పదవులు కూటా యించటం లోనూ బీసీ లకు అధిక ప్రాధాన్యత ముఖ్య మంత్రి ఇచ్చారని మంత్రి పార్థసారధి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష మందికి పార్టీ సభ్యత్వం ఉండాలని ముఖ్యమంత్రి లక్ష్యం పెట్టుకున్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పార్ధ సారథి విజ్ఞప్తి చేసేరు. శాసన సభ్యులు గద్దే రామ్మోహన్ రావు , ఆర్టీసీ , చైర్మన్ కొనకల్ల నారాయణ గొట్టిపాటి రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివ కేశవుల కటాక్షంతో అందరూ సుభిక్షంగా ఉండాలి!

## - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జగ్గంపేటగ్రండేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త:** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయాల వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు కార్తీక మాస ప్రథమ రోజు ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాభిషేకం నిర్వహించి రుద్రాభిషేకం, రుద్ర యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ శివ కేశవుల కటాక్షంతో అందరూ సుభిక్షంగా పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కార్తీక మాసం తొలిరోజు ఈ యొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఎప్పుడు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటునానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు, నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, జ్యోతుల నెహ్రూ కుమార్తె సునీత అల్లుడు తోట సర్వారాయుడు దంపతులు, మారిశెట్టి భద్రం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 2, ప్రభాతవార్త:** విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ప్రారంభం పురస్కరించుకుని పంచామృత అభిషేకం నిర్వహించారు. మండలం కత్తిపూడిలో గల శివాలయంలో కార్తీకమాస ప్రారంభం పురస్కరించుకొని ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రమణ్య కుమార్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం నెల రోజులు స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని ప్రతీరోజూ ఉదయం 6 గంటలకు స్వామికి పంచామృత రుద్రాభిషేకం నిర్వహిస్తామని, సోమవారం రోజున తెల్లవారుజామున మూడు గంటల నుండి అభిషేకాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్తీక మాసం ప్రారంభ రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఫొటో జర్నలిస్టులకు అవార్డుల ప్రదానం

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవాల్లో భాగంగా ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి, ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాయాగ్రాహకుల పోటీల్లో విజేతలకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు, పీఏఐ చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, క్యాన్సర్ వైద్య నిపుణులు డా.సుబ్బారావు, సీనియర్ ఫోటోగ్రాఫర్ షంషుద్దీన్‌లు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఛాయా చిత్రాలు గతానికి,వర్తమానానికి వారధులన్నారు. కళ్ళెదుటి దృశ్యాల్లో సజీవకతను నిలిపేది ఫోటోగ్రాఫరులు అన్నారు.సామాజికంశాలపై వారు గురిపెట్టి తీసే ఫోటోగ్రాఫ్స్ ప్రజలను ,ప్రభుతను జాగృతం చేస్తారన్నారు.విజేతలైన ఫోటోగ్రాఫర్లతో పాటు ఫోటీలో పాల్గొన్న వారంతా అభినందనీయులన్నారు.

## ఛాత్ పండుగ సందర్బంగా దేశవ్యాప్తంగా ఏడువేలకుపైగాప్రత్యేకరైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 2,ప్రభాతవార్త** ప్రతి ఏటా కార్తీక మాసలంలో తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,జార్ఖండ్ రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకునే ఛత్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఏడువేలపైచిలుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 4నుండి 8వ తేదీ వరకు జరుపుకునే ఛత్ పండుగ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే 854ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా 4,500 ఛత్ పండుగ ప్రత్యేక రైళ్లను సమర్థవంతంగా నడిపిన రైల్వేశాఖ ఈ ఏడాది 7,296ప్రత్యేక రైళ్లను నడుపుతుండగా దక్షిణ మధ్య రైల్వే గత ఏడాది 626ప్రత్యేక రైళ్లను నడుపగా,ఈ ఏడాది 854రైలు సర్వీసులను నడుపుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 1న 29రైలు సర్వీసులను నడుపగా,ఈ నెల 2న శనివారం మరో 32ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

## - రాష్ట్ర ఎన్జీవో నేతలు కె.వి శివారెడ్డి, ఎ.విద్యాసాగర్

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కును వినియో గించ కునేందుకు పట్టభద్రులైన ఉద్యోగులు సంసిద్ధం కావాలని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అద్యక్షులు కె.వి శివారెడ్డి పిలుపునిచ్చారు.వారి కుటుంబ సభ్యులు ఈ నెల 6వ తేదీ లోపు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కులు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. అందుకు వారందరు భాగస్వాములు కావాలని గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థుల ఎన్నికల సంఘం నోటిపికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీవో హోమ్ నందు పశ్చిమ కృష్ణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రాష్ట్ర అద్యక్షుడు కె.వి శివారెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఈ నెల 6వ తేదీ చివరి రోజు కావడంతో ఓటును నమోదు చేసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా పట్టభద్రు తలపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని గత ఎన్నికలలో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నట్లే పట్టభద్రుల ఎంఎల్‌సిలో కూడా మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. కృష్ణా గుంటూరు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలోని పట్టభద్రుల ఓటును నమోదు చేసుకు నేందుకు స్థానిక హోమ్‌లలో ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యోగులతో పాటు పట్టభద్రు లైన ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగి ంచు కోవాలని కేవీ శివారెడ్డి కోరారు. హెచ్ఓడి మరియు డైరెక్టర్ పనిచేసే ఉద్యోగులు కూడా ఓటరుగా నమోదు కావాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును నమోదు చేసుకొనేందుకు ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటు చేసిన ఫలిసిటేషన్ ఈ కేంద్రంలో ఓటు నమోదు చేసుకునే ప్రతి పట్టభద్రుడు వారి సిర్టిఫికెట్ల జిరాక్స అను దృవీకరించేందుకు గెజిటెడ్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలోని జిరాక్స్ మిషన్‌ను అందుబాటులో ఉంచి ఉచితంగా జిరాక్స్ కాపీను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఓటు హక్కు ఉందికదా అని చాలా మంది గ్రాడ్యుయేట్ అభ్యర్థులు అనుకుంటున్నారని ఐతే ఇప్పుడు నమోదు చేసుకొన్న ఓటు ద్వారా మాత్రమే పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందనే విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ టరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉద్యోగులు ఓటు హక్కు ద్వారా నియంతృత్వ పోకడలు కలిగిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జిరగిందన్నారు. అదే స్ఫూర్తితో ఫిబ్రవరి లో జరగనున్న కృష్ణా గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఉద్యోగి వార కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకోని ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని ఎ.విద్యాసాగర్ కోరారు.

కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘ కోశాధికారి కె. రంగారావు జిల్లా కార్యదర్శి సభ్యులు డి.సత్యనారాయణ రెడ్డి పి. రమేష్. జి రామకృష్ణ ఎం. నాగేంద్ర నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్ షేక్ నాజీరుద్దీన్ వివి ప్రసాద్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఏపీ ఎన్జీజీవో నేతలు కె.వి శివారెడ్డి ఎ.విద్యాసాగర్

# 4నెలల్లోనే రహదారుల మరమ్మతుల కోసం రూ.860కోట్లు మంజూరు : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,నవంబర్ 2,ప్రభాతవార్త :** నేడు రాష్ట్రం ఆర్ధికంగా ఇబ్బందులున్నా గుంతలులేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే ఏకైక సంకల్పంతో రూ.860కోట్లు ఆర్ అండ్ బి శాఖకు కేటాయించడం గర్వకారణమని రాష్ట్రరోడ్లు భవనాలు,పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖమంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.ఇంత భారీ ఎత్తున నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు ఆర్ అండ్ బి శాఖ రుణపడి ఉంటుందన్నారు.గత ప్రభుత్వం రోడ్లకు సంబంధించి ఏడాదికి రూ.1060కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 4నెలల స్వల్పకాల వ్యవధిలోనే రూ.860కోట్లు రోడ్ల మరమ్మత్తులకు కేటాయించడం అసాధారణ నిర్ణయమన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్న తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనించాలన్నారు.రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతునా న్న, ఎన్డీయే కూటమి,కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమపథకాలు అందించడంలో ఎక్కడా రాజీపడని విధంగా పాలన అందిస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గ నిర్దేశకంలో రోడ్ల నిర్మాణంలో పిపిపి విధానం అమలు తీరును పరిశీలిస్తున్నా మని,ఆ నివేదికల ఆధారంగా 2నెలల్లో పిపిపి విధానంలో ఎన్ని కిమీ మేర రోడ్లు రాష్ట్రంలో చేపట్టవచ్చో అధ్యాయనం చేసి,టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. -గత ప్రభుత్వంలో ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి గతంలో ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు అంటే తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి...కానీ వైసీపీ ప్రభుత్వంలోకాంట్రాక్టర్లకు చేసిన పనులను కూడా బిల్లులు చెల్లించకపోవడంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు.ఈనాడు కాం ట్రాక్టర్లను పార్టీ పేరుతో వేదించకుండా పాత పెండింగ్ బిల్లులు రూ.200కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబు కే దక్కుతోందన్నారు.

నాడు వైసీపీ ప్రభుత్వం 2019కి ముందు కాంట్రాక్టర్లు చేసిన పనులపై విజిలెన్స్ ఎంక్వైయిరీలు అంటూ కోర్టు ఆర్డర్ ఇచ్చిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన పరిస్థితులు సైతం చూశామన్నారు.

నాడు ఆర్ అండ్ బి,నీరు చెట్టు,ఇతర ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్ల విషయంలో ఏ బిల్లులు ఇచ్చిన పాపాన వైసీపీ ప్రభుత్వం పోలేదన్నారు.

పార్టీలకు అతీతంగా పెండింగ్ బిల్లులు రూ.200కోట్లు విడుదల చేయడంతో కాంట్రాక్టర్లలో తిరిగి భరోసా కల్పించి,వారికి పునర్జన్మ కల్పించిన పరిస్థితి ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవకు బిఆర్‌నాయుడు -6న ప్రమాణస్వీకారం

### - ఏర్పాట్లలో టిటిడి అధికారగణం



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆయనకు దేవుని పట్ల ఉన్న ప్రగాఢ భక్తివిశ్వాసం....సామాజిక సేవచేయాలనే తపన.....దేవదేవుని చెంత సేవకుడిగా సేవచేసుకునే భాగ్యం కలగడం జీవితంలో మరచిపోలేనని చిత్తూరు జిల్లా వాసి అయిన టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బిఆర్ నాయుడు చెబుతున్నారు. తాను నిస్వార్థంగా ఆ దేవుని చెంత భక్తుల సేవలో తరించాలనే కోరిక నెరవేరిందని భావిస్తున్నారు. ఏడుకొండలవాడా గోవిందా అంటూ తిరుమలకొండెక్కి వచ్చే భక్తులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించే దిశగా పనితీరు సాగించడం తన మొదటి ప్రాధాన్యతగా చెబుతున్నారు. భక్తుల సేవకు అంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో అటు అధికారులతో ఇటు పాలకమండలి సభ్యులతో కలసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేసేందుకు సిద్ధమవుతున్నారు. టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడమే ప్రాధాన్యతాంశంగా పేర్కొంటూన్నారు. నిత్యం ఏడుకొండలవాడా గోవిందా...ఆపదమొక్కులవాడ గోవింద అంటూ తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా సంస్కరణలు చేయడానికి సుముఖత చూపుతున్నారు. ఈనెల 6వతేదీ బుధవారం తిరుమలలో టిటిడి ఛైర్మన్‌గా నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## శ్రీవారి సేవలో విజిలెన్స్ రిజిష్ట్రార్ శ్రీనివాస శివరామ్



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్)శ్రీనివాసశివరామ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారిసేవలో సినీనటి హేమమాలిని



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామివారి దయతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు సినీనటి హేమమాలిని తెలిపారు. ఐదేళ్ళ వయసులో తిరుమలకు వచ్చానని, చాలా కాలం తరువాత శనివారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సినీనటి ఈషాదయల్, మాగుంట శ్రీనివాస్, హేమమాలిని ముగ్గురు కలసి శనివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్నకు దేశవ్యాప్తంగా వేల కోట్ల ఆస్తులు

**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన హిందూ దేవుడుగా ఖ్యాతిచెందాడు. పలురకాలుగా దాతలు, భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కానుకలుగా ఇచ్చిన ఆస్తులు రోజురోజుకూ రెట్టింపవు తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించింది. ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేపట్టారు. దేశవ్యాప్తంగా 7,123 ఎకరాల్లో ఆస్తులు విస్తరించివున్నాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు, కర్నాటక,కేరళ,వ ుహారాష్ట్ర, ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు. ఆపదమొక్కులవాడు, అనాధ రక్షకుడు... తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటుండగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న ఆదాయం సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతోంది.

అత్యంత ధనవంతుడుగా వడ్డీకాసుల వెంకన్న కీర్తింపబడుతున్నాడు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు గుర్తించారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటికీ టిటిడి ఏ ఒక్క ఆస్తిని వదులుకోలేదని వెల్లడించారు. టిటిడికి సంబంధించి శ్రీవారికి ఆస్తులు వివిధ జాతీయబ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో 14వేల కోట్లరూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా ఉండగా ఒక్క ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌లోనే 1,600కోట్ల రూపాయలు ఉండటం విశేషం. అంతేగాక 15టన్నుల బంగారుకూడా శ్రీవారి ఖాతాలో నిల్వ ఉంది.

## వరుససెలవులు.. వారాంతం భక్తులతో తిరుమల కిటకిట

### -వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు



**తిరుమల,నవంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వరుస సెలవులు...వారాంతంకావడంతో మూడురోజులుగా తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం ఈ రద్దీ మరింతగా పెరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఏటిజిహెచ్ వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం కేటాయించారు.. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఐదారుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ,క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

తెలుగు రాష్ట్రాల్లో రబీ (యాసంగి) సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఈ సీజను మార్చి లేదా ఏప్రిల్‌వరకూ కొనసాగనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశ వ్యాప్తంగా ఈఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటలసాగు ఆలస్యమైంది. కొన్ని చోట్ల అదునులో ఏ పంటలూ విత్తుకోలేకపోయారు. మరోపక్క అప్పుడప్పుడూ కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకు గురై రైతులు నష్టాలపాలయ్యారు. ఈవిధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీవర్షాలతో పంటనష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీ సీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతంచివరి దశకు చేరుకోవడం, అలాగే ఏపంటా వేయకుండా ఖాళీగా ఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతిఉంటే రబీపంటలుగా పప్పుదినుసులు, నూనెగింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. గత కొంత కాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్ ధరలు, సంప్రదాయ పంటల కన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు. మరోపక్క రబీ పంట దిగుబడులకు సకాలంలో, తగినంత వర్షాలు కీలకంగా ఉంటాయి. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే బోర్ల కింద కూడా వరిసాగు చేపట్టడం వల్లనీటి వినియోగంతోపాటు, విద్యుత్ వినియోగం పెరిగి యాసంగి పంట చివరి దశలో ఎండిపోవడం గత కొన్ని సం॥లుగా పరిపాటిగా మారింది. మరోపక్క కష్టాల్లోకొట్టుమిట్టాడుతున్నఅన్నదాతలకు యాసంగి పంటలకు ఏమేరకు మద్దతు ధర వస్తుందనేది కలవరానికి గురి చేస్తోంది.

# రబీపైనే అన్నదాతల ఆశలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశ వ్యాప్తంగా రబీ సీజను ప్రారంభమైంది. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు రబీకి సిద్ధమవుతున్నారు. దీంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల కింద రబీ సాగు పనుల్లో రైతులు ఇప్పటికే నిమగ్నమయ్యారు. తెలంగాణలో ఈ యాసంగి (రబీ) సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 75 నుండి 78లక్షల ఎకరాల వరకూ వివిధ పంటలు సాగవుతాయని అంచనా. గత ఏడాది కంటే 5.35 శాతం ఎక్కువగా సాగయ్యే అవకాశం ఉంది. గత యాసంగి సీజనులో రాష్ట్రంలో 71లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఈసీజనులో దాదాపు 7లక్షల ఎకరాలు ఎక్కువగా సాగయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే గత ఏడాది 55.30 లక్షల ఎకరాలకు సాగు నీటి సదుపాయం అందించగా, ఈసారి 57 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు నీటి పారుదల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దీనికి తగినట్లుగా రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టారు. ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి దాదాపు 19.60లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి. గత ఏడాది ఇదే సీజనులో 15.99 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించింది. ఈసారి అంతకంటే 3.61 లక్షల టన్నులు అదనంగా కావాలని కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపించింది. ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా, 1.6 లక్షల డిఎపి, 7వేల టన్నుల ఎంఒపి, కాంప్లెక్స్ 7వేల టన్నులు, ఎంఎస్‌పి 6 వేల టన్నులు చొప్పున వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. గత యాసంగిలో కేంద్రం సరఫరా చేసిన ఎరువుల్లో కొన్ని నాసిరకంగా గుర్తించారు. ఎరువుల బస్తాల నుండి 10 వేల నమూనాలను తీసి ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో 11 శాంపిల్స్ నాసిరకంగా ఉన్నాయని నిర్ధారణ జరిగింది. మరి ఈసారి కేంద్రం సరఫరా చేసే ఎరువులు ఎలా ఉంటాయనేది చూడాలి. ఇక ఆంధ్రప్రదేశ్ వచ్చే రబీలో రాష్ట్రంలో 57.65 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ నిర్దేశించింది. తద్వారా 94.69 లక్షల టన్నుల మేర దిగుబడులు వస్తాయని అంచనా. ప్రధానంగా 18.97 లక్షల ఎకరాల్లో వరి, 11.17 లక్షల ఎకరాల్లో శనగ, 8.44 లక్షల ఎకరాల్లో మినుము, 5.23లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 2.74లక్షల ఎకరాల్లో జొన్నలు, 2.51లక్షల ఎకరాల్లో వేరుశనగ, 2.46లక్షల ఎకరాల్లో పెసర, 1.77లక్షల ఎకరాల్లో పొగాకు పంటలు సాగు చేయనున్నారు. రబీలో 94.96 కోట్ల రూపాయల సబ్సిడీతో 8.89 లక్షల క్వింటాళ్ల విత్తనాలు



అవసరం అవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 2.64 లక్షల క్వింటాళ్ల సెనగ విత్తనం అవసరం కాగా, ఇప్పటి వరకూ 26 వేల క్వింటాళ్లను పంపిణీకి చర్యలు చేపట్టింది. అలాగే 50,076 క్వింటాళ్ల వరి, 45.647 క్వింటాళ్ల వేరుశనగ, 16,249 క్వింటాళ్ల మినుము విత్తనాలను ఏర్పాట్లు చేసింది. సీజనులో 20.05 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేయగా, ఇప్పటికే 6.95 లక్షల టన్నులు ఎరువులు ఉండగా, కేంద్రంనుండి ఇటీవల 1.47లక్షల టన్నులు వచ్చాయి. ప్రస్తుతం అందుబాటులో 8.42లక్షల టన్నుల ఎరువులు ఉన్నాయి. మరోపక్క ఈ రబీలో రైతులకు రూ.1 లక్ష కోట్ల రుణాల పంపిణీ లక్ష్యంగా బ్యాంకర్లు నిర్దేశించారు. ఇందులో రూ.68,060 కోట్ల పంట రుణాలు, రూ.32,390 కోట్ల టర్మ్ రుణాలు ఉన్నాయి. గత ఏడాది రాష్ట్రంలో 3.60 లక్షల మంది కౌలు రైతులకు రూ.4,100 కోట్లపంట రుణాలు పంపిణీ చేయగా, ఈ ఏడాది కనీసం 5 లక్షల మందికి రూ.5 వేల కోట్ల ఇవ్వాలని నిర్ణయించాయి. కాగా అకాల వర్షాల వల్ల పంట నష్టంతో తెలంగాణలో యాసంగి సాగు ముందే ప్రారంభించాలన్న చర్చ సాగుతోంది. ప్రతీ ఏటా యాసంగిలో అకాల వర్షాలు దెబ్బతిస్తున్నాయి. గత యాసంగిలో అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో చేతికి అందివచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇందులో మక్కలు, మామిడి, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఈ వర్షాలకు వరి రైతులే ఎక్కువగా నష్టపోయారు. వడగళ్లతో పొలంలోనే కంకి నుండిధాన్యం గింజలు రాలిపోవడం, ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షాలతో తడవడం, కొట్టుకుపోవడం వల్ల నష్టం సంభవించింది. మొత్తంగా అకాల వర్షాల కారణంగా దాదాపు 8,700 కోట్లరూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సి వచ్చింది. మరోపక్క నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో వానాకాలం (ఖరీఫ్) సీజన్ లో కొన్ని జిల్లాల్లో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు సెప్టెంబరు మొదటి వారం వరకూ వరినాట్లు వేస్తున్నారు. నారు, వరినాట్ల సమయంలో వర్షాలు, సాగు నీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలు కురిసి సాగుకుభూమి సిద్ధం కాకపోవడంతో ఆలస్యంగా వేసిన పంట డిసెంబరు, జనవరి నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత యాసంగి సాగు కోసం ఫిబ్రవరిలో నాట్లు వేస్తుండటంతో పంట కాలం మే, జూన్ వరకూ పోతోంది. ఇది అకాల వర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. దీనికి తగినట్లుగా వానా కాలం పంట చేతికి వచ్చాక భూమి ఆరక ముందే యాసంగి పంటలు వేస్తే దిగుబడి సరిగా వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గతంలో పంజాబ్ రైతులు ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే రైతులు కొంతకాలం ఖరీఫ్, రబీ సాగుకు కొంత కాలం భూమికి విరామం ఇస్తుంటారు. అయితే తెలంగాణలో సాగు సమయం మించిపోతుండటంతో వానా కాలం, యాసంగి సాగుకు పెద్దగా విరామం ఇవ్వడంలేదు. కాగా తెలుగు రాష్ట్రాల్లో వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయని ఉద్యాన శాఖ ఇప్పటికే ఒక ప్రతిపాదన చేసింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి రూ.2.80 లక్షల ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60వేల లీటర్ల నీరు అవసరం ఉం డగా, రూ.25వేలవరకూ సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తికి ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, ఎకరానికి రూ.30 వేల పెట్టుబడితో నికరంగా 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లంకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు, 69 వేల రూపాయలు ఖర్చవుతుంది. ఇది పోను నికరంగా రూ.2,16,000 ఉంటుంది. బెండకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయల వ్యయం కాగా, 1,03,000 రూపాయల నికర ఆదాయం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రైతులు రబీ పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. ●

తమిళనాడు

ప్రారంభం ప్రభంజనమే అనిపించింది. తమిళ అగ్ర నటుడు విజయ్ రాజకీయాల్లోకి తన రాక సూచికగా నిర్వహించిన తొలి బహిరంగ సభ తమిళ రాజకీయ యవనికపై ఒక కొత్త దృశ్యాన్ని ఆవిష్కరించింది. తమిళనాటనే గాక దక్షిణాది ప్రాంతాలన్నిటిలోను అతడు చిరపరిచితుడైన సినీనటుడు కావడం, ఉత్తరాదిన కూడా అప్పుడప్పుడు మెరుస్తూండడంతో ఆ బహిరంగ సభ కొత్త చర్చలకు తెరలేపింది. తమిళగ వెట్రికజగం (టివికె) పేరుతో ఎనిమిది నెలల క్రితం ప్రారంభించిన ఈ పార్టీ అప్పటి నుండి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నా, గత ఆదివారం (27, అక్టోబరు) నిర్వహించిన మహాసభతో పెద్ద సంచలనమే సృష్టించిందనవచ్చు. విల్లుపురం జిల్లాలోని విక్రంవాండిలో భారీఏర్పాట్లతో నిర్వహించినసభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే గాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో వచ్చిన అభిమానులను చూస్తే అతడికి గల 'ఫాలోయింగ్' ఎంతటిదో అర్థమవుతుంది. దాదాపు 50 నిమిషాల పాటు అతడు ఎంతో ఉద్వేగంతో చేసిన ప్రసంగం వింటే, అతడి తాజా ప్రయత్నం వెనుక ఎంత నిబద్ధత ఉన్నదో స్పష్టమవుతోంది. సినిమాలలో 'దళపతి'గా తెచ్చుకున్న ప్రజాదరణను రాజకీయాలలో పరీక్షించుకోవడం కోసం పార్టీని స్థాపించినట్లు కనిపించినా, 'తమిళ ప్రజల పక్షపాతి'గా తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఏదో ఒక 'వాదం' కోసం కాదనీ, తాను ఎవరికీ 'ప్రత్యామ్నాయం' కాదనీ విజయ్ చెప్పిన తీరుచూస్తే అతడి మాటల్లో నిజాయితీ కనిపించిందనే విశ్లేషకులు అంటున్నారు. సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఎంతగానో రాణించిన ఎమ్జీఆర్, ఎన్టీఆర్‌లే తనకు స్ఫూర్తి అని అంటున్నప్పుడు దిక్కులు పిక్కటిల్లేలా అభిమానుల నుంచి జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. తమిళనాడులో అవినీతి ప్రబలిపోయిందనీ, రాజకీయ కుటుంబాలు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశాయనీ, 'ద్రవిడ' పేరు చెప్పి ప్రజలను వంచించే పార్టీలు పాలిస్తున్నాయనీ, అందుకే 'ఎవరోఒకరు వచ్చి రాష్ట్రాన్ని రక్షించరా!' అని ప్రజలు ఎదురు చూస్తున్నారు గనుకనే తాను సినిమా తెరనుంచి రాజకీయ తెరపైకి వచ్చాననీ ఆయన అంటుంటే అక్కడకు వచ్చిన అందరి మనసులు ఉర్రూతలూ

# కొత్త 'దళపతి'!

**ఎ.వి.వి ప్రసాద్**

గాయి. సినిమాలలో విజయ్ తెరపై కనిపించగానే ప్రేక్షకులు ఏదో పూనకం వచ్చినట్టు ఊగిపోతారు. భారీగా కరతాళ ధ్వనులు చేస్తుంటారు. అదే 'ఫాలోయింగ్' ఈ సభలోను కనిపించడం విశేషం. అవినీతి ముసుగులో వచ్చే రాజకీయం తనకు తెలీదనీ, సినిమాలలో ఎంతో 'డిమాండ్' ఉన్న సమయంలో దానిని వదిలేసి ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చాననీ అంటున్నారు. పెరియార్, కామరాజ్‌ల రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని అంటూనే 'ద్రవిడ కార్డు' రాజకీయం తాను చేయబోననీ, అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థాయికి తేవడానికే తాను ఇప్పుడు నిలబడ్డాననీ అన్నారు. సభలో ఆయన అన్న ప్రతిమాటకు అభిమానుల నుంచి లభించిన హర్షధ్వానాలను బట్టి



నటుడు విజయ్

చూస్తే తమిళుల భావి ఆశాజ్యోతి విజయ్ అనే అనిపిస్తుంది. అయితే తమిళనాడులో ఇప్పుడు అటువంటి 'రాజకీయ శూన్యత' ఉన్నదా?అన్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. మరో 14 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డిఎంకె పార్టీకూడా సామాన్యమైనదేమీ కాదు. అర్థశతాబ్దంపైగాద్రవిడ వాదంతో పెనవేసుకుపోయి అనేకసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీ. దాని అధినేత ఎం కరుణానిధి ఇప్పుడు లేకపోయినా ఆయన వారసునిగా ఎం.కె స్టాలిన్ కూడా గత మూడున్నరేళ్లుగా మంచి 'రేటింగ్'తోనే ముందుకు సాగుతున్నారు. అర్థశతాబ్దం నుంచి పలుమార్లు అధికారంలో ఉన్న 'స్టార్ పొలిటీషియన్' ఎమ్జీఆర్ స్థాపించిన అన్నాడిఎంకె పార్టీ కూడా జయలలిత ఉన్నంత వరకు పెద్ద సంచలనాలే సృష్టించింది. అటు కాంగ్రెస్ డిఎంకె పార్టీని, ఇటు బిజెపి అన్నాడిఎంకె పార్టీని పట్టుకొని వేలాడుతున్నాయి గానీ వాటికి అంతగా ప్రాధాన్యం లేదనే చెప్పాలి. ఇక వామపక్షాలు నామమాత్రమే. అంటే రెండుప్రధాన పార్టీలైన డిఎంకె, అన్నాడిఎంకె మధ్య మాత్రమే అధికార పంపిణీ జరుగుతోంది. వాటికి ప్రత్యామ్నాయంగారంగంలోకి దిగాలని పలువురు అగ్ర నటులే గతంలోకూడా ప్రయత్నించారు. ముఖ్యంగా ఎమ్జీఆర్‌కు సమ ఉజ్జీఅయిన శివాజీ గణేశన్ భారీ ఫాలోయింగ్‌తోనే పార్టీపెట్టారు కానీ దానిని అధికారంవైపు నడపలేకపోయారు. మరో అగ్ర నటుడు విజయ్‌కాంత్ గట్టి పోటీ ఇచ్చారు కానీ ఆయన కూడా అసెంబ్లీలో కొన్నిసీట్లకే పరిమితమయ్యారు. 'సూపర్‌స్టార్' క్రేజ్ సాధించిన రజనీకాంత్ 'రాజకీయాల్లోకి వచ్చేస్తున్నా'నంటూ చాలా సార్లు ఊరించి రకరకాల కారణాల వల్ల మళ్లీ వెనక్కి తగ్గారు. అదే సమయంలో మరో అగ్ర నటుడు కమల్‌హాసన్ కూడా పార్టీపెట్టి విఫల యత్నంచేశారు. ఇంకా శరత్‌కుమార్ వంటి మరి కొందరు సీనియర్‌నటులు కూడా రాజకీయ ప్రవేశంచేశారు కానీ వారుకూడా పేరుకే పరిమితమయ్యారు. కొందరు పార్టీ పెట్టి ప్రధాన పార్టీలతో పొత్తు పెట్టుకొని రెండుమూడు అసెంబ్లీ సీట్లు సాధించడానికే పరిమితమయ్యారు కానీ 'రాజకీయ తెర'పై పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. జయలలిత మరణానంతరం అన్నాడిఎంకె పార్టీలో 'వర్గపోరాటం' పెరిగిపోయి ఎన్నికల్లో తగినంతగా రాణించలేకపోతోంది. తమిళనాట గొప్పచరిత్రను సృష్టించిన కరుణానిధి, ఎమ్జీఆర్, జయలలిత, వారికి ముందు అన్నాదురై కూడా సినిమా రంగం నుంచివచ్చి రాజకీయాలనుఏలిన వారే. ఇప్పుడు విజయ్ కూడా తాను అంతటి 'శక్తిమాన్' అంటున్నారు. ప్రజాదరణ అధికంగానే ఉన్న డిఎంకెను ఓడించి 2026ఎన్నికల్లోఆయన ఎంతమేరకు ఆశించిన ఫలితాన్ని సాధించగలరో ఎదురు చూడాల్సిందే. విజయ్ మరో ఎమ్జీఆర్ అవుతారో, లేక మరో కమల్‌హాసన్, విజయ్‌కాంత్‌లా మిగిలిపోతారో చూడాలి. ప్రస్తుతానికైతే ఆయన ఒక రాజకీయ సంచలనమే. దక్షిణాదిలో 'ద్రవిడ రాజకీయం' చాలా భిన్నమైనది. అది చివరికి ఎటువంటి ఫలితాలనిస్తుందో మరి! ●

ఉత్తరకొరియా

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు, ఒకరినొకరు అంతంచేసుకోవాలన్న కక్షలు కార్పణ్యాలు, మరోపక్క ఉక్రెయిన్‌పై రష్యా నిరంతర దాడులుఇలా ప్రపంచంలో ఏదో ఒకచోట ఉద్రిక్తతలు, హింస చెలరేగుతున్న తరుణంలో నియంత రాజ్యంనుంచి ప్రయోగించిన నిషేధిత క్షిపణి ప్రయోగాలు ఇప్పుడు అగ్రరాజ్యాలను కలవరపెడుతున్నాయి. ఉత్తరకొరియా నియంతగా ముద్రపడిన అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించినా లక్ష్యపెట్టకుండా సుదూర లక్ష్యాలు ఛేదించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి అమెరికా, జపాన్ లాంటి దేశాలకు సవాల్ విసిరారు. పొరుగుననే ఉన్న దక్షిణకొరియాను తమకు శత్రుదేశమేనని ప్రకటించి సరిహద్దులనుసైతం బాంబులతో పేల్చేసిన కిమ్‌మరింత రెచ్చగొట్టేవిధంగా ఆ దేశంలోకి చెత్తబెలూన్లు పంపించి అలజడి సృష్టించారు. ఇప్పుడు ఏకంగా సుదూర లక్ష్యాలు ఛేదించే క్షిపణుల ప్రయోగాలపై దృష్టిపెట్టినట్లు కిమ్ పోకడలు అద్దంపడుతున్నాయి. పైగా శత్రుదాడులను తిప్పికొట్టేందుకు మనకున్న సంకల్ప బలాన్ని మరెవ్వరూ నిలువరించలేరని కిమ్‌ప్రకటించారు. ఇదే సరైన సైనిక చర్య అని అందువల్లనే మనం అణ్వాయుధ సంపత్తిని బలోపేతం చేసుకుంటున్నామని, ఈవిధానాలు మనం ఎప్పటికీ మార్చుకోకూడదని ప్రకటించిన కిమ్ లక్ష్యం అమెరికాయే అని ఆయన చర్యలు స్పష్టంచేస్తున్నాయి. అత్యంత భారీ వార్‌హెడ్స్ మోస్తూ అమెరికా భూభాగంలోకి ప్రవేశించే క్షిపణులను ఉత్తరకొరియాఅభివృద్ధి చేస్తున్నట్లు అమెరికావద్ద ఇప్పటికే సమాచారం ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తలమునకలవుతున్న అమెరికాకు ప్రస్తుత క్షిపణి ప్రయోగంపై అంతగా ఫోకస్ పెట్టనప్పటికీ కిమ్ చర్యలను ఓ పక్క గమనిస్తూనే ఉంది. కిమ్ ఆదేశాలతోప్రయోగించిన ఈ ఖండాంతర క్షిపణి ఏడువేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి తూర్పు తీరం వైపు సముద్రంలోపడిపోయింది. ఈవిషయం ఉత్తర కొరియాపై డేగకన్నుతో ఉన్న దక్షిణకొరియా, జపాన్‌లు కూడా ధృవీకరించాయి. ఐక్యరాజ్య సమితి దీర్ఘకాలికంగా విధించిన ఆంక్షలను సైతం ఉత్తరకొరియా నియంత ధిక్కరించాడని ఈక్షిపణి ప్రయోగం చెపుతోంది. చివరిసారిగా గత ఏడాది ఒక ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. ఆ

# పెద్దన్నకు సవాల్ విసురుతున్న కిమ్

**గన్ని మోహన్**

క్షిపణి 73 నిమిషాలు ప్రయాణించి వెయ్యికిలోమీటర్లు వెళ్లిందని అప్పట్లోనే దక్షిణకొరియా అంచనా వేసింది. తాజా క్షిపణిని ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్యాంగ్ నుంచి ఉదయం 7.10 గంటలకు ప్రయోగిస్తే సుమారు గంటా26 నిమిషాలు ప్రయాణించి ఉత్తరకొరియా తూర్పువైపు సముద్రంలో కూలిపోయింది. రానున్న కాలంలో అమెరికా వరకూ చేరుకునే విధంగా ఇప్పుడు ఉత్తరకొరియా క్షిపణి తయారీలో నిమగ్నం అయిందని ఈ చర్యలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో పొరుగుననే ఉన్న తన శత్రుదేశంగా కిమ్ భావిస్తున్న దక్షిణ కొరియాపైనా దాడిచేసేందుకు కొన్ని అణుక్షిపణులు కూడా ఉత్తరకొరియా సిద్ధంచేస్తున్నట్లు దక్షిణకొరియా అటు ఐక్యరాజ్యసమితిని, ఇటు అమెరికాను కూడా హెచ్చరించింది. రష్యాతో అంటకాగుతున్న కిమ్ ఉక్రెయిన్‌పై యుద్ధానికి సహకరించేందుకు వేలకొద్దీ సైనికులను కూడా రష్యాకు పంపించారు. అమెరికాకు బద్ధశత్రువులుగా ఉన్నదేశాలతో దోస్తీ చేయడంకిమ్‌కు వెన్నతో పెట్టిన విద్య. తన ముందు తరాలనుంచి కూడా ఇదే ధోరణిలో వెళుతున్న ఉత్తరకొరియా ఆర్థికవృద్ధిలో పూర్తిగా వెనుకబడినా అణుక్షిపణుల తయారీలో మాత్రం వెనకడుగు వేయడంలేదు. ప్రస్తుతం చేసిన క్షిపణి పరీక్షలు అమెరికాను లక్ష్యంగా చేసుకునే ప్రయోగించి నట్లు తెలుస్తోంది. డొనాల్డ్‌ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో అప్పటి దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జాయ్ ఇన్ మధ్యవర్తిత్వంతో జరిపిన ముఖాముఖి భేటీ సత్ఫలితాలివ్వలేదు. సరికదా కిమ్ తన వైఖరిని కూడా మార్చుకోలేదు. దక్షిణకొరియా తీరంలో ఉన్న అమెరికా సేనలు తక్షణమే వెను దిరగాలని, తమ దేశంపై విధించిన ఆంక్షల న్నింటినీ ఎత్తివేస్తేనే అమెరికా షరతులను అంగీకరిస్తామని తెగేసి చెప్పిన కిమ్ అప్పటినుంచి తన అణు పరీక్షలను మరింత ముమ్మరం చేసారు. ఈ ప్రయోగాల్లో ఐక్యరాజ్యసమితి ఆదేశాలు సైతంకిమ్ బేఖాతరు చేసాడు. సుదూర లక్ష్యం ఛేదించే తమ ఖండాంతరి క్షిపణి హాస్వాంగ్-19 ఎన్నడూ లేనంత దూరానికి గతంలోఎప్పుడూ ఎగరనంత ఎత్తులో ప్రయాణించిందని పైగా ఈ పరీక్షలను కిమ్ స్వయంగా పర్యవేక్షించాడని దక్షిణ కొరియా వేగులు చెపుతున్నారు. రష్యా, అమెరికా వద్ద ఉన్న ఖండాంతర క్షిపణుల పొడవు 20 మీటర్లు మాత్రమేనని తమహాస్వాంగ్ పొడవు 28మీటర్లు ఉన్నందున లక్ష్యఛేదన మరింత కచ్చితత్వంతో ఉంటుందని ఉత్తర కొరియా అధినేత సంబరపడుతున్నాడు. అయితే పొడవయిన క్షిపణులశత్రు దేశాల నిఘారాడార్లకు సులువుగా చిక్కుతాయని దక్షిణ కొరియా విశ్వసిస్తోంది. ఈ పరీక్షలతో అమెరికాను చేరుకోగల ఖండాంతర క్షిపణుల అభివృద్ధి చేయడంలో సాంకేతిక పరిమితులను కూడా అధిగమించా మని ఉత్తరకొరియా భావిస్తున్నా, సులువుగా రాడార్లకు చిక్కుతాయని అందువల్ల వాటిని ధ్వంసం చేయడం కూడా సులువేనని దక్షిణ కొరియా చెపుతోంది. కానీ ఈ పరీక్షలను చూస్తుంటే కిమ్ రష్యా, చైనాలకు దగ్గరవుతూ ఇతర ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలన్నింటినీ దూరం పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ వైఖరిని అత్యంత నిశితంగా పరిశీలిస్తున్న దక్షిణకొరియా వేగులు మాత్రం ఇప్పటి వరకూ చైనా, రష్యాలతో మాత్రమే కిమ్ అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికా అంటేనే ఒంటికాలుపై లేచి ఆగ్రహిస్తున్న కిమ్‌ఎప్పటికైనా అమెరికాకు కంట్లో నలుసుగానే కొనసాగుతాడని నిస్సందేహంగా చెప్పవచ్చు. మరిన్ని దుందుడుకు పరీక్షలకు వెళ్లకుముందే అంతర్జాతీయ వేదికలు కిమ్‌ను కట్టడిచేయకపోతే ఎంతటి వినాశనానికి అయినా వెనుకాడబోడు. అందుకుతాజాగా నిర్వహించిన పరీక్షలే ప్రత్యక్ష ఉదాహరణ. ●



కిమ్‌జాంగ్ ఉన్

# ఉపాధ్యాయ విద్యాసంస్థలను విస్మరిస్తే ఎలా?



**మల్లాడి శ్రీనగేష్**

ఉపాధ్యాయ విద్యకు పునాది, పట్టుకొమ్మలైన జిల్లా విద్యా శిక్షణాసంస్థలు, డైట్‌లు బి.ఇ.డి. కళాశాలల ఉనికి తెలుగు రాష్ట్రాల్లో ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో, డైట్‌లలో 100 శాతం సిబ్బంది లేమితో ఉపాధ్యాయ విద్యకు తీరని నష్టం కలిగించటం రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కోలుకోలేని స్థితిలోఉంది. ఆయా జిల్లాల్లో డైట్‌లలో డి.ఎల్.ఇ.డి. కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నప్పటికీ, బి.ఇ.డి. కళాశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని తమ భవిష్యత్తుగా ఎంచుకొని నాణ్యమైన డిగ్రీని పొందటానికి అష్టకష్టాలు పడుతున్నప్పటికీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, భర్తీ కాని సబ్జెక్టువారీ సిబ్బంది, కళాశాలల్లో అరకొర సౌకర్యాలు వంటి కీలకాంశాలు ఉపాధ్యాయవిద్యలోనాణ్యతా ప్రమాణాలకు గొడ్డలిపెట్టుగా పరిణమించాయి. పదోన్నతులు లేదా సర్వీస్ నిబంధనల వివాదాలు విద్యార్థులను విపత్కర పరిస్థితుల్లోకి నెట్టేశాయి. అధ్యాపకులు లేదా ఉపన్యాసకులు లేకపోతే పాఠాలు ఎవరు చెబుతారు. భవిష్యత్తరాల విద్యార్థులను ఎవరు తీర్చిదిద్దుతారు. ఇప్పటికే అభ్యసనాలేమితో ఎంతోమంది విద్యార్థులు పాఠశాలలకు దూరమౌతున్నారు. ఒక తరగతిలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ, ఆ విద్యార్థి ఆ తరగతి సామర్థ్యాలు కనబరచలేని దుస్థితిలో, గడచిన తరగతి సామర్థ్యాలు ప్రదర్శించటానికి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. ఒక విద్యార్థి 5వ తరగతిలో ప్రవేశించినా కనీసం 3వ తరగతి పాఠ్యాంశాన్ని చదవలేని స్థితిలో వున్నారని కనీస గణిత సామర్థ్యాలు కూడా కొరవడ్డాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ మధ్య కాలంలోనే కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ నివేదిక 2022 ప్రకారం, 3వ తరగతి చదువుతున్న 58 శాతం విద్యార్థులు క్యాలెండర్లోని నెల, తేదీ రోజులను గుర్తించలేని స్థితిలో ఉన్నారు. మాతృభాషలో చదవటం, క్షుణ్ణంగా చదవటం అన్న అంశాలను విశ్లేషిస్తే జాతీయస్థాయిలో 11శాతం మందికి ఈ విషయాలలో కనీస సామర్థ్యాలు లేవని వెల్లడైంది. 37శాతం మంది కనీస స్థాయిలో ఉండగా, 42 శాతం మంది కొంచెం మెరుగ్గా వున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలను పరిశీలిస్తే 30 శాతం మంది విద్యార్థులకు తెలుగు భాష చదవటంలో కనీస సామర్థ్యాలు కూడా లేవని నేషనల్ ఎడ్యుకేషనల్ అండ్‌రీసెర్చ్ (ఎన్.సి.ఆర్.టి.), కేంద్ర విద్యాశాఖల నివేదికలో వెల్లడైంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలి. పిల్లల అభ్యసనా సామర్థ్యాలను ఎలా మెరుగుపరచాలి, భావితరాలను ఎలాబాగు చెయ్యాలి. దీనికి కారణం విద్యలో నాణ్యత లేకపోవటంకాదు. అభ్యసనాసామర్థ్యాల సాధనలో వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరచటానికి, మారుతున్న కాలంలో అంతర్జాతీయ ప్రమాణాల ఒరవడిని అందరి విద్యార్థుల్లో అనుసంధానం చేయటానికి, సమ్మిళిత విద్యకు సరిపడవ్యూహాల రచనలో సహకరించు ఉపాధ్యాయ విద్యకు పట్టుకొమ్మలైన డైట్, బి.ఎడ్. కళాశాలల ఉనికి ఎక్కడ? డైట్, రాష్ట్రస్థాయి విద్యా శిక్షణా పరిశోధనాసంస్థలలో సుశిక్షితులైన అధ్యాపకుల, ఉపన్యాసకుల నియామకాలు లేక ఏళ్లు గడుస్తుంటే ఈ ప్రశ్నలకు పరిష్కారమెక్కడ? ఉపాధ్యాయ విద్యను ప్రోత్సహించని, విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్టమైన వ్యవస్థను సమకూర్చని ఏ ప్రభుత్వమైనా ప్రగతిగురించి ప్రస్తావించటం నేల వీడి సాము చేయటమే అవుతుంది. పాఠశాల విద్యకు ఉపాధ్యాయుల నైపుణ్యం, బోధనా ప్రక్రియలు, మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దటానికి కావలసిన శిక్షణలు, పూర్వ ఉపాధ్యాయ, సర్వీసులో వున్న ఉపాధ్యాయులకు అందించాల్సిన బోధనా మెళకువలు, శిక్షణలు, విద్యావ్యవస్థ పునర్నిర్మాణానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై పరిశోధన, పరిపాలన, కరిక్యులమ్ పునఃసమీక్ష, జాతీయ విద్యావిధానం 2020లో పొందుపరచిన కీలక అంశాలపై అవగాహన, జాతీయ విద్యాచట్రంలో నూతనంగా ప్రతిపాదించిన అంశాలు, తదనుగుణంగా రాష్ట్ర కరిక్యులమ్ రచన, పాఠ్యపుస్తకాల పునఃసమీక్ష వంటికీలకాంశాలు ఇప్పటి ప్రభుత్వాలకు కీలకం అని చెప్పకతప్పదు. ఈ దిశగా తదనుగుణ



మైన ప్రణాళికలు రూపొందించి వ్యవస్థను బలోపేతం చేయకపోతే బాలలకు నాణ్యమైన విద్య అందించటంలో న్యాయం చేయటం కష్టతరమే! ఎందుకనగా జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం పూర్వప్రాథమిక విద్యను ప్రత్యేకాంశంగా ప్రాథమిక విద్యతో అనుసంధానం చేయటం అందుకు విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ సమన్వయంతో ప్రణాళికలు చేపట్టడం ఇవన్నీ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు ముందున్న ప్రధానాంశం. దీనికితోడు విద్యాశాఖకు ప్రత్యక్షంగా కనిపించే విద్యార్థుల్లో కొరవడిన తరగతివారీ విద్యా సామర్థ్యాల సాధన కూడా విద్యావ్యవస్థకు ముందున్న ముఖ్యమైన సవాలే! విద్యార్థులను పాఠశాలకు తీసుకురావటం, బడిలో చేర్పించటం మాత్రమే పాఠశాలల లక్ష్యం కారాదు. బడిలో చేరిన విద్యార్థి చదువు, తరగతివారీ విద్యా సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులను వినూత్న బోధనా విధానాలపై శిక్షణలను అందించటం, అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను తీర్చిదిద్దటం ప్రధాన లక్ష్యంగా పాఠశాల యాజమాన్యాలు గుర్తెరగాలి. ఈ సమస్యలను సమూలంగా పరిష్కరించాలంటే ఉపాధ్యాయులను తీర్చిదిద్దే రాష్ట్రస్థాయి ఎస్.సి.ఆర్.టి.లను, బి.ఎడ్. కళాశాలలను, డైట్‌లను బలోపేతం చెయ్యాలి. ఆయా కళాశాలల్లో ఖాళీగావున్న ప్రొఫెసర్ల, అధ్యాపకుల, ప్రిన్సిపాల్ ఖాళీలను భర్తీ చేసి ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను, వ్యవస్థను బలోపేతం చెయ్యాలి. నిజానికి తెలంగాణా రాష్ట్ర విభజన తర్వాత జిల్లాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ కొత్త జిల్లాల్లో డైట్‌లు ఏర్పాటు చేయలేదు సరికదా 2022లో అప్పటి ప్రభుత్వం, ఖాళీగా వున్న డైట్ ఉపాధ్యాయ సిబ్బందిని నియమించటానికి ఏకీకృత సర్వీసు నిబంధనలు ఒక అడ్డుగోడగా నిలచినప్పటికీ కళాశాలల్లో, డైట్ సంస్థల్లో నియామకాలు తప్పని సరిగా గుర్తించి తక్షణమే బి.ఇ.డి., డైట్‌లలో నియామకాలు జరపా లని, ఉపాధ్యాయ విద్యనుబలోపేతం చెయ్యాలని నిర్ణయిం చారు. కాని అప్పటికీ, ఇప్పటికీ నిర్ణయాలు కార్యరూపం దాల్చలేదు. ఉపాధ్యాయ విద్యను ప్రధాన ఎజెండాగా రూపొందించలేదు. సర్వీసు నిబంధనల సమస్య ఉన్నదన్నది వాస్తవమే. కాని సంవత్సరాల తరబడి తగిన పరిష్కారాలను యోచించకపోతే పాఠశాల విద్యలో పోటీని ఎలా ఎదుర్కోవాలి. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలు ముఖ్యంగా జాతీయ విద్యావిధానం సూచించిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థులకు అందించటానికి కావలసిన ఉపాధ్యాయ శిక్షణ, కావలసిన సాంకేతికతను ఉపాధ్యాయ విద్యలో సమ్మిళితం చేయటం ఎలా అనే అంశాలు పెద్ద చర్చనీయాంశంగా వున్నవిషయం విద్యారం గంలో వున్న ప్రతిఒక్కరికీ విదితమే. కాని సర్వీస్ నిబంధ నలు ఉన్నందువలన సాధ్యమైన మార్గాలను అన్వేషించి సిబ్బంది నియమాలకు ప్రభుత్వం చొరవ చూపాలి. ఉపా ధ్యాయ విద్యను పటిష్టపరచాలి. ఈ పరిస్థితికి ప్రధాన కారణం సుశిక్షితులు, నైపుణ్యమున్న ఉపాధ్యాయ శిక్షణా సంస్థలలో బి.ఎడ్. లేదా టీచర్ ట్రైనింగ్ వృత్తి అర్హతను సాధించకపోవటమే ప్రధాన కారణం. ఎందుకనగా ప్రతి బాలుడు లేదా బాలిక సహజంగానే సహజమైన ప్రతిభను కలిగి వుంటారు. ఆ ప్రతిభను వెలుగులోనికి తేవటానికి రాయిని సైతం శిల్పంగా చెక్కే నైపుణ్యమున్న శిల్పిలా ఉపాధ్యాయుడికీ నేర్పరితనం ఉండాలి కదా! ఈ లోపమే పాఠశాలకు వచ్చే విద్యార్థికి శాపంగా పరిణమించి ప్రతిభ వున్నా తన పయనం పరీక్షలమయమైపోతోంది. ఈ పరిస్థి తులను తక్షణమే తీర్చిదిద్దాలి. ప్రైవేట్ కళాశాలలపై పటి ష్ఠమైన పర్యవేక్షణ, నిఘా ఉంచాలి. అపుడే ప్రభుత్వ కళా శాలలకు ఉనికి, ఉజ్వల భవిష్యత్తు. విద్య ఉమ్మడి జాబితా లో ఉందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కుమ్ములాడితే మనం నిలబడిన కొమ్మను మనం నరుక్కున్నట్టే. అందుకే ప్రభు త్వాలు స్వార్థ ప్రయోజనాలకన్నా విద్యార్థి ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలి. భావి భారతాన్ని నిర్మించటంలో విద్యావ్యవస్థకు మొదటి పీట వెయ్యాలి. అప్పుడే ప్రగతి సాధ్యమౌతుంది. కలల సాకారానికి ఓ చక్కటి మార్గం సుగమమౌతుంది. ●

# జార్ఖండ్‌లో ఇండియా కూటమి సీట్ల పంపకాలు ఖరారు

## జెఎంఎం 43 స్థానాలు, కాంగ్రెస్ 30 సీట్లకు పోటీ



**రాంచి, నవంబరు 2:** జార్ఖండ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విపక్ష ఇండియా కూటమి శనివారం తన సీట్ల పంపకాలను ఖరారు చేసింది. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆధ్వర్యంలోని జార్ఖండ్‌ముక్తిమోర్చా 43 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్‌పార్టీ 30స్థానాల్లో పోటీచేస్తుండగా రాష్ట్రీయ జనతాదళ్ ఆరుస్థానాల్లో పోటీచేస్తుంది. ఇక వామపక్షాలు మూడుస్థానాల్లో పోటీచేస్తాయి. నిర్సా, సింద్రి, బాగోదర్ స్థానాలను వామపక్షాలకు వదిలేసారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులవరంగా ధనవార్, ఛత్రాపూర్, విశ్రాంపూర్ అసెంబ్లీ స్థానాల్లో స్నేహపూర్వక పోటీ ఉంటుందని వెల్లడించారు. ధన్వార్‌స్థానంలో బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపి బాబూలాల్ మరాండీని పోటీచేయిస్తోంది. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సిపిఐఎంఎల్ సంయుక్తంగా జార్ఖండ్ ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. మూడుసీట్లను మినహాయిస్తే అంటే ఛతార్‌పూర్, బిశ్రామ్‌పూర్, ధన్వర్ స్థానాలనుమినహాయిస్తే ఇతర అన్ని స్థానాలకు సీట్ల పంపకాలను ఖరారు చేసారు. జెఎంఎం మాత్రం ధన్వర్ స్థానంలో సిపిఐఎంపై స్నేహపూర్వక పోటీ చేస్తోందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి వినోద్‌పాండే తెలిపారు. అయితే ఇండియా బ్లాక్ మాత్రం అధికారికంగా సీట్ల పంపకాలపై ప్రకటన చేయలేదు. 82 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీకి రెండువిడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈనెల 13,20 తేదీల్లో పోలింగ్, 23వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. జెఎంఎం ఇప్పటికే తన మొదటి జాబితాను విడుదలచేసింది. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ బర్హేత్ స్థానం నుంచి పోటీచేస్తుంటే ఆయన భార్య కల్పనా మురుసోరెన్ గాండే అసెంబ్లీ స్థానంలోపోటీకి దిగారు. సోరెన్ ఇప్పటికే మీడియాతో మాట్లాడుతూ ఇండియా బ్లాక్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70స్థానాలకు పోటీచేస్తుందని ప్రకటించారు. 81 స్థానాల్లో 70స్థానాలు కాంగ్రెస్, జెఎంఎం సంయుక్తంగా పోటీ చేస్తాయన్నారు. ఈ సందర్భంగానే సోరెన్ మాట్లాడుతూ కేంద్రం నుంచి జార్ఖండ్‌కు రావాల్సిన 1.36 లక్షలకోట్ల బకాయిలను విడుదలచేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంకోసం ప్రధానిమోదీ, హోంమంత్రి అమిత్‌షాలు జార్ఖండ్‌కు రానున్నందున వారికి తమ రాష్ట్రానికి రావాల్సిన బొగ్గు రాయల్టీ బకాయిలు 1.36 లక్షల కోట్లు అందచేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే బిజెపి ఎంపిలు కూడా ఇందుకోసం కృషి చేయాలని కోరారు.

**బకాయిలు చెల్లించాలని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నా: ప్రధాని మోడీని కోరిన జార్ఖండ్ సిఎం**

తమ రాష్ట్రానికి అందాల్సిన బకాయిలు వెంటనే అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కోరారు. వాటి ఆలస్యం కారణంగా తమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలకు శనివారం చేతులు జోడించి అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటించనున్న నేపథ్యంలో సోరెన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అలాగే ప్రధానికి రాసిన లేఖను పంచుకున్నారు. ప్రధాన మంత్రి, హోంమంత్రి రాష్ట్రానికి వస్తున్నారు. జార్ఖండ్‌కు రూ.1.36లక్షల కోట్ల బొగ్గు బకాయిలను క్లియర్ చేయమని మరోసారి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. బిజెపి ఎంపిలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని రాసిన లేఖను పోస్ట్ చేశారు. ప్రధాని రాసిన లేఖలో బొగ్గు కంపెనీల నుంచి మాకు రూ.1.36లక్షల కోట్లు రావాలి. చట్ట నిబంధనలు,న్యాయపరమైన ప్రకటనలు ఉన్నప్పటికీ బొగ్గు కంపెనీలు ఎటువంటి చెల్లింపులు చేయడంలేదు. రాష్ట్రం లేవనెత్తిన న్యాయమైన డిమాండ్ చెల్లింపులో ఈజాప్యం ప్రజలకు కోలుకోని నష్టాన్ని కలిగిస్తోంది అని పేర్కొన్నారు. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈనెల 13,20నరెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# రష్యాపై క్షిపణులు ప్రయోగిస్తాం, అనుమతివ్వండి: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, నవంబరు 2:** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న సుదీర్ఘ యుద్ధంలో రష్యా కీవ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. రాజధాని కీవ్‌ను నేలమట్టం చేయడమే లక్ష్యంగా గత నెలలో 20 సార్లు రష్యా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా వేల సంఖ్యలో సైనికులను ఆ దేశానికి పంపింది. ఈ విషయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ రష్యాపైకి క్షిపణులు ప్రయోగించడానికి తమ మిత్రదేశాలు అనుమతివ్వాలని కోరారు. రష్యాకు మద్దతుగా మోహరించిన ఉత్తర కొరియా సేనలను దీటుగా ఎదుర్కొవాలంటే క్షిపణులు ప్రయోగించాలన్నారు. రష్యా తన భూభాగంలో సిద్ధంగా ఉంచిన ఉత్తరకొరియా సైనికుల స్థావరానలు తాము చూసి, వాటిపై నిఘా పెడతామని జెలెన్‌స్కీ అన్నారు. తమ వద్ద సుదూర లక్ష్యాలను చేదించే క్షిపణుల సౌలభ్యం ఉంటే వారిని అడ్డుకోవడానికి వినియోగిస్తామని వెల్లడించారు. రష్యా కర్మాగారాల్లో ఉత్తర కొరియా ఆయుధాలు, సైనికులు మాత్రమే కాకుండా తమ ఆక్రమిత ప్రాంతాలైన కుర్స్క్‌లోను వారి సైనికులే ఉన్నారని వారు ఉక్రెయిన్‌పై దండెత్తడానికి సిద్ధమవుతున్నారని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మిత్రదేశాలు తమకు ఆయుధ సహాయం చేయకుండా ఉత్తరకొరియా సైన్యం మాపై దాడి చేసేవరకు వేచి చూద్దాం అనే ధోరణిలో ఉన్నారని జెలెన్‌స్కీ మండిపడ్డారు. అక్టోబర్‌లో ఉక్రెయిన్‌పై 2 వేల డ్రోన్లతో దాడి చేసినట్లు రష్యా వెల్లడించింది. నెలరోజుల వ్యవధిలో రష్యా 2,023 డ్రోన్లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 1,185 డ్రోన్లను సమర్థంగా అడ్డుకున్నట్లు చెప్పారు. మరో 738 డ్రోన్ల వల్ల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ యేడాది ప్రారంభం నుంచి ప్రత్యర్థి రష్యా మా దేశంపై 6,987 డ్రోన్లను ప్రయోగించింది. జనావాసాలు, మౌలిక సదుపాయాలను దెబ్బతీయడమే లక్ష్యంగా దాడులు చేస్తోంది అని తెలిపారు. అయితే ఉక్రెయిన్ ఆరోపణలను రష్యా ఖండించింది. జనావాసాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నామనడం సరికాదని స్పష్టం చేసింది. తమ దేశానికి ముప్పు పొంచి ఉందనే కారణంతో ఉక్రెయిన్ మిలిటరీ మౌలిక సదుపాయాలను, ఇంధన వ్యవస్థను దెబ్బ తీసేందుకే దాడులు చేస్తున్నామని పేర్కొంది.

# 205కు పెరిగిన స్పెయిన్ వరద మృతులు




**మ్యాడ్రిడ్, నవంబరు 2:** యురోప్ దేశం అయిన స్పెయిన్ ప్రస్తుతం భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మెరుపువరదలు స్పెయిన్‌లో విలయం సృష్టించాయి. ఆదేశంలోని తూర్పు, దక్షిణప్రాంతాన్ని ముంచెత్తాయి. గ్రామాలు, పట్టణాలు మొత్తం నీటమునిగాయి. ఇక మూడు రోజులక్రితం సంభవించిన ఈ మెరుపు వరదలకు మరణించినవారి సంఖ్య 200 దాటిందనే తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 205 మంది మృత్యువాతపడినట్లు అధికార గణమే ప్రకటించింది. వారిలో ఒక్క వాలెన్సియా నగరంలోనే 202 మంది మరణించారు. మరో ఇద్దరు కాస్టిల్లా మంచా రీజియన్‌లోను, మరొకరు యాండలూసిలో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. ఈ వరదలకు డజన్లకొద్దీ ప్రజల ఆచూకీ ఇప్పటికీ తెలియడంలేదు. గ్రామాలు పట్టణాలు మొత్తం నీటమునిగిపోయాయి. ప్రధాన నగరాల్లోను నదులను తలపించేవిధంగా రోడ్లు ఉన్నాయి. కార్లు, పెద్దపెద్ద కంటైనర్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. ముఖ్యంగా వాలెన్సియా ప్రాంతం ఈ వరదలకు తీవ్ర ప్రభావితం అయింది. ఇక్కడ అంచనాలకు మించి వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో ఏడాదికి కురిసే వర్షం ఎనిమిది గంటల్లోనే కురిసిందని వాతావరణశాఖ ప్రకటించింది. భారీ వృక్షాలు విద్యుత్‌లైన్లు తెగిపడ్డాయి. ఇళ్లల్లోని సామాగ్రి కొట్టుకుపోగా దుకాణాలుకూడా బురదలో కూరుకుపోయాయి. రహదారులుసైతం గుర్తుపట్టకుండా మారిపోయాయి. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరదలు సంభవించి మూడురోజులైనా అనేక నగరాలు గ్రామాలు ఇంకా నీటమునిగే ఉన్నాయి. గల్లంతయిన వారికోసం అధికారులు తీవ్రంగా గాలింపుచేపడుతున్నారు. ఇప్పటివరకూ 4500 మందిపౌరులను సివిల్‌గార్డులు రక్షించినట్లు అంతర్గత మంత్రి ఫెర్నాండోగ్రాండే మర్లాస్కా తెలిపారు. సుమారు 3 వేల మంది అధికారులు సిబ్బంది రక్షణ సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కార్లు, శిథిలభవనాల్లోని మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్లు, స్నిఫర్‌డాగ్‌ల సాయంతో సహాయక చర్యలు చేపడుతున్నారు.

# కెనడాతో క్షీణిస్తున్న భారత్ సంబంధాలు

## నిజ్జర్ హత్యపై అమిత్‌షా ప్రమేయం అన్న విమర్శలపై భారత్ కౌంటర్



**న్యూఢిల్లీ, నవంబరు 2:** భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నప్పటికీ కెనడా వైఖరిలో మార్పు రాడంలేదు. మరోసారి పేట్రేగింది. ఆదేశ మంత్రి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అసంబంధమైన ఆరోపణలు చేసారని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్‌ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరులపై దాడుల వెనక భారత్ పాత్ర ఉందంటూ ఆదేశ మంత్రి ఆరోపణలు చేసారు. ఈ వ్యవహారంలో కెనడా అధికారికి సమన్లు జారీ చేసామని, అట్టావాలో పబ్లిక్‌సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీకి సంబంధించిన స్టాండింగ్‌కమిటీ ముందు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై కెనడా డిప్యూటి మంత్రి డేవిడ్ మోరిసన్ నిరాధారమైన ఆరోపణలుచేసారు. దానిపై తీవ్రనిరసన తెలుపుతూ అలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన దౌత్యసంబంధాలపై తీవ్రప్రభావంచూపిస్తుందని చెప్పామని భారత విదేశాంగప్రతినిధి రణదీర్‌జైస్వాల్ వెల్లడించారు. మోరిసన్ వ్యాఖ్యలపై అమెరికా కూడా స్పందించింది. ఈ ఆరోపణలు ఆందోళనకరమని తాము కెనడా ప్రభుత్వంతో సంప్రదిస్తున్నట్లు ప్రకటించింది. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్యవెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గత ఏడాదిచేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాలమధ్య దౌత్య బంధాలు భగ్గుమన్నాయి. ఈక్రమంలోనే నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్‌వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు తీవ్రం అయ్యాయి. దీనితో సంజయ్‌వర్మతోసహా ఆదేశంలోని మన దౌత్యవేత్తలందరినీ భారత్ వెనక్కి పిలిపించింది. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక రాయబారిసహా ఆరుగురు దౌత్యవేత్తల్ని కూడా భారత్ బహిష్కరించింది. తాజాగా కెనడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్‌మోరిసన్ ఆదేశ పౌరరక్షణ జాతీయ భద్రతాకమిటీముందు తానే చెప్పినట్లు అంగీకరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఈ కమిటీ ఉపాధ్యక్షురాలు కన్సర్వేటివ్ ఎంపి రాక్వెల్ డాంచో కెనడాలో పౌరజాతీయ భద్రతపై ప్రశ్నలు కురిపించారు. కెనడా ఎన్నికల్లో భారత ఏజెంట్ల జోక్యం, నేరకార్య కలాపాలపై కెనడాలోని పౌరరక్షణ జాతీయ భద్రతా స్టాండింగ్ కమిటీ విచారణ జరిపింది. భారత హోంమంత్రి ప్రమేయం ఉందని వాషింగ్టన్ పోస్టుకు ప్రభుత్వం నుంచి ఎవరు సమాచారం ఇచ్చారని కెనడా జాతీయభద్రతా సలహాదారు నథాలియా డ్రైయిన్‌ను రాక్వెల్ ప్రశ్నించారు. అయితే ఈ సమాచారం తానే చెప్పినట్లు డిప్యూటి మంత్రి వెల్ల డించారు. జర్నలిస్టులకు చాలా చోట్లనుంచి సమాచారం వస్తుందని, ఆ వ్యక్తిగురించి ధృవీకరించాలని కోరారని, తాను ధృవీకరించినట్లు మంత్రి కమిటీ ప్రతినిధి రాక్వెల్‌కు జవాబిచ్చారు.

# అన్మోల్ కోసం భారత్ వేట ప్రారంభం



**ముంబయి, నవంబరు 2:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ కదలికలపై అమెరికా అప్రమత్తంచేయడంతో ఇపుడు భారత్ ఆతడిని స్వదేశానికి రప్పించే యత్నాలు ముమ్మరంచేసింది. బాలివుడ్‌నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటిబయట కాల్పులఘటన సహా పలు కేసుల్లో అన్మోల్‌పై ఆరోపణలున్నాయి. అలాగే ఇటీవల ముంబయిలో సంచలనం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్యకేసు నిందితులతో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు కూడా వెల్లడించారు. దాంతో ఆతడిని భారత్‌కు రప్పించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతి కోరుతూ గతనెల ముంబయి పోలీసులు ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్‌వేసారు. లారెన్స్ తరపున అన్మోల్ పలు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో భాగమయ్యాడని ఆ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఈనేపథ్యంలో అన్మోల్ కదలికలపై అమెరికా అధికారులు సమాచారం ఇవ్వడంతో ముంబయి క్రైమ్‌బ్రాంచ్ ఆతడిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. గత ఏడాది ఏప్రిల్ 14న సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పులుజరిగాయి. అందుకు బాధ్యత వహిస్తూ అన్మోల్ సామాజిక మాధ్యమాల్లో పోస్టుపెట్టాడు. ఆకేసు విచారణలోభాగంగా ముంబయి పోలీసులు ఆతడిపై లుకౌట్ నోటీసులు జారీ చేసారు. అలాగే 2022లో ప్రముఖ పంజాబిగాయకుడు సిద్దూ మూసేవాలా హత్యలో కూడా అన్మోల్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఆతడిపై సుమారు 18కి పైగా కేసులున్నాయి. భాను పేరుతో చెలామణి అవుతున్న అన్మోల్ నకిలీపాస్‌పోర్టును ఉపయోగించి దేశం వీడి పారిపోయాడు. అన్మోల్ గురించి సమాచారం ఇచ్చినవారికి రూ.10 లక్షల రివార్డు ఇస్తామని ఇటీవలే జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ప్రకటించింది.



# కేదార్‌నాథ్ దర్శనాలు నిలిపివేత

## శీతాకాలంతో ఆలయ తలుపులు మూసివేతకు ఏర్పాట్లు

**డెహ్రాడూన్, నవంబరు 2:** కేదార్‌నాథ్‌దామ్ ఆలయ తలుపులు ఆదివారంనుంచి మూసివేస్తున్నారు. శీతాకాలం వస్తున్న నేపథ్యంలో తగిన ఆచారాలన్ని ముగించి బంద్‌చేస్తారు. చివరిరోజు కావడంతో వేలాది మంది భక్తులు భూకుంత్ భైరవనాథుని ఆశీస్సులు అందుకుంటారు. శతాబ్దాలుగా అనుసరిస్తున్న కేదార్‌నాథ్‌ధామ్ తలుపులు మూసేముందు ప్రత్యేకపూజలుచేస్తారు. భాయ్‌దూజ్ పండుగ సోదరసోదరీమణుల మధ్య పవిత్ర బంధాన్ని సూచిస్తుంది. ఈరోజున సోదరీమణులు తమ సోదరుల నుదుటిపై తిలకందిద్ది వారి దీర్ఘాయువు శ్రేయస్సుకోసం ప్రార్థనలుచేస్తారు. నిబంధనలప్రకారం లార్డ్‌కేదారనాథ్ ద్వారపాలకుడయిన భుకుంత్‌భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరునెలలపాటుమూసేస్తారు. శనివారంప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలో కేదార్‌బాబా పంచముఖి డోలీని ప్రతిష్టిస్తారు. ఆ తర్వాత ఆరునెలలపాటు ఉఖిమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలేబాబా ఆరాధన, దర్శనం జరుగుతాయి. అదేసమయంలో బద్రీకేదార్ ఆలయ కమిటా ఆలయ తలుపులు మూసివేయడానికి సన్నాహాలు చేస్తుంది. కేదార్‌నాథ్ ఆలయ పూజారి శివశంకర్ లింగ్‌తోపాటు బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయకమిటీ తీర్థపురోహిత్ సమాజ్, పంచపాండకమిటీ అధికారులు ఇప్పటికే భైరవనాథ్ ఆలయానికిచేరుకున్నారు. భైరవనాథ్ జలాభిషేకం తర్వాత అన్నదానం ప్రార్థనలు సమర్పించి హవన యాగం, ప్రత్యేక పూజలుచేస్తారు. ఈసారికేదార్‌నాథ్‌ధామ్‌కు చేరిన యాత్రీకులు సంఖ్య 15.5లక్షలు దాటింది. దర్శనంకోసం ప్రతిరోజు సుమారు 20వేల మంది వరకూ భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకున్నారు.



# రైతులకు ఇచ్చిన నోటీసులన్నీ వాపస్

## వక్ఫ్ భూముల వివాదంపై కర్ణాటక సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 2:** వక్ఫ్ భూముల వివాదంలో రైతులకు జారీ చేసిన అన్ని నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య శనివారం అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, కర్ణాటక వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 'వక్ఫ్ ఆస్తులతో ముడిపడిన భూరికార్డులకు సంబంధించి రైతులకు అందించిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని డిప్యూటీ కమిషనర్లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఆయన పేర్కొన్నారు' అని సిఎంఒ కార్యాలయం తెలిపింది. కాగా, విజయపుర జిల్లాకు చెందిన పలువురు రైతులకు తమ భూములు వక్ఫ్ ఆధీనంలోకి వస్తాయని వెంటనే ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో రైతులు తీవ్ర నిరసనలు తెలిపారు.

అయితే బిజెపి అధికారంలో ఉన్న 2019 నుంచి 2022 మధ్య విజయపుర జిల్లా లోని రైతులకు వక్ఫ్ బోర్డు నోటీసులు పం పించిందని కాంగ్రెస్ ఆరోపించింది. దీనిపై ఇటీ వల సిద్ధరామయ్య స్పందించి రైతులు ఎవరినీ ఖాళీ చేయబోమని, వారికి జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకుంటామని చెప్పారు. 50 యేళ్ల క్రితమే తమ పేరిట కొన్ని భూములు రిజిస్టర్‌అయినట్లు వక్ఫ్‌బోర్డు పేర్కొందని, అయితే, ఏదైనా క్లెయిమ్‌లు చెల్లుబాటు కావాలంటే వక్ఫ్, రెవెన్యూ రికార్డులు తప్పనిసరిగా సమ లేఖనం చేయాలని కర్ణాటక హోంమంత్రి జి.పర మేశ్వర తెలిపారు. లేదంటే రెవెన్యూ రికార్డులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## అమెరికా, ఇజ్రాయెల్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే


# కోలుకోలేని దెబ్బ కొడతాం: ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక



**టెహ్రాన్, నవంబరు 2:** సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడటంపై ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీఖమేని మండిపడ్డారు. తమ దేశంతోపాటు మిత్రపక్షాలపై దాడికి దిగితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఇజ్రాయెల్, అమెరికాలను హెచ్చరించారు. ఇరాన్, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో ఇజ్రాయెల్, అమెరికాలు చేస్తున్న పనులకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు జియోనిస్టులు అయినా అమెరికా అయినా, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో వారు చేస్తున్న పనులకు తగిన ఫలితం అనుభవిస్తారు. మళ్లీ మాపై దాడులకు యత్నించిన వారిని కోలుకోలేని దెబ్బ కొడతాం' అని ఖమేనీ విడియో సందేశంలో పేర్కొన్నారు. అక్టోబరు 1న టెల్‌అవీవ్‌పై దాదాపు 200 క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇటీవల ఇజ్రాయెల్ చేసిన దాడికి ఇరాన్ ప్రతీకారం తీర్చుకొనేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఈ పత్రిక కథనం ప్రకారం ఇజ్రాయెల్‌లోని ఏయే లక్ష్యాలను ఢీకొట్టాలో ఇప్పటికే టెహ్రాన్ నిర్ణయించింది. దాడి ప్రణాళికను మాత్రం అమెరికా అధ్యక్ష ఎన్నికలైన తర్వాతే అమలుపరచాలని భావిస్తోంది. ఇటీవల ఓ సమావేశం సందర్భంగా ప్రతిదాడికి సిద్ధంగా ఉండాలని సైనిక అధికారులను ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ఆదేశించినట్లు తెలుస్తోంది. మరో వైపు ఇరాక్ భూభాగం నుంచి ఇరాన్ తన అనుకూల మిలిటెంట్లతో దాడి చేయించొచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# ఉగ్రవాదులకు దీటుగా బదులిస్తాం

## హెచ్చరించిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**లక్నో, నవంబరు 2:** జమ్మూకశీనమర్‌లో వరుస ఉగ్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటి వరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం అని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. కాగా నేటి తెల్లవారుఝామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

# ఎలాన్ మస్క్‌కు బహిష్కరణ గండం

## అవన్నీ రాజకీయ ప్రేరేపిత యత్నాలు



**వాషింగ్టన్, నవంబరు 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెరికా ఎన్నికల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి నిజమని తేలితే మస్క్‌కు బహిష్కరణ ముప్పు ఉండొచ్చన్న వార్తలు వచ్చాయి. అవన్నీ తనను అణచివేసేందుకు రాజకీయంగా ప్రేరేపితమైన ప్రయత్నాలంటూ ఆయన స్పందించారు. 1990లో ఎలాన్ మస్క్ తన ఉద్యోగ జీవిత ప్రారంభంలో అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ వార్తలు వచ్చాయి. అవే నిజమైతే.. మస్క్ బహిష్కరణకు గురికావచ్చొ లేకపోతే ఆయన అమెరికా పౌరసత్వం రద్దు కావొచ్చంటూ న్యాయనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికాలో జన్మించిన మస్క్‌కు తన తల్లి ద్వారా కెనడా పౌరసత్వం లభించింది. ఇప్పుడాయన అమెరికా పౌరుడిగా ఉన్నారు. ఇక ఈ వార్తలపై మస్క్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'నవంబర్ ఐదున జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిస్తే నన్ను అణచివేసేందుకు చేయాల్సిందంతా చేస్తారు. నేను అదే విషయం చెపుతుంటే ఆ మాటలను ఇంకా చాలామంది నమ్మడం లేదు' అని పేర్కొన్నారు.

# పీకే జన్‌సురాజ్‌కు స్కూల్ బ్యాగ్ గుర్తు




**పాట్నా, నవంబరు 2:** ఎన్నికల వ్యూహకర్తనుంచి రాజకీయ పార్టీని స్థాపించి పార్టీ అధినేతగా మారిన ప్రశాంత్‌కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి ఎన్నికల గుర్తుగా స్కూల్‌బ్యాగ్‌ను ఎన్నికల సంఘం కేటాయించింది. బీహార్ ఉప ఎన్నికల్లో ఈగుర్తుపై ఆపార్టీచేస్తోంది. తరారీ, రామ్‌గఢ్, బెలగంజ్, ఇమామ్‌గంజ్ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోప్రశాంత్‌కిశోర్ విస్తృతంగా ప్రచారంచేస్తున్నారు. శనివారం గయాలో ఆయన మీడియాతోమాట్లాడుతూ జన్‌సురాజ్‌పార్టీ గుర్తుగా స్కూల్ బ్యాగ్‌ను ఎంచుకోవడంలో గల ఆంతర్యాన్ని వివరించారు. గడచిన 35 ఏళ్లలో ఆర్జేడి, జెడియు అధ్యక్షులు లాలూప్రసాద్‌యాదవ్, నితీశ్‌కుమార్‌ల ప్రభుత్వ హయాంలలో బీహార్ పిల్లల వెనక నుంచి స్కూలు బ్యాగ్‌లు తొలగించారని ప్రశాంత్ ఆరోపించారు. వారిని బాల కార్మికులుగా చేసి బస్తాలను వారి వీపులకు కట్టారని విమర్శించారు. బీహార్‌ప్రజల పేదరికాన్ని అంతంచేసే మార్గం స్కూల్‌బ్యాగ్ అని ఉపాధికి మార్గం స్కూలు బ్యాగ్ అన్నారు. బీహార్‌లో వలసలను ఆపాలంటే స్కూలు బ్యాగ్ ఒక్కటే మార్గమన్నది జన్‌సురాజ్ ఆలోచనగా చెప్పారు. అందుకే ఎన్నికల చిహ్నంగా స్కూలు బ్యాగ్‌ను జన్ సురాజ్ ఎంచుకున్నది. ఎందుకంటే విద్య ద్వారా మాత్రమే ప్రజలు అభివృద్ధిచెందుతారని, పేదరికాన్ని నిర్మూలించ వచ్చని ప్రశాంత్‌చెప్పారు. కులం, ఉచితరేషన్ ఆధారంగా రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం మానేయాలని బీహార్ ప్రజలను ప్రశాంత్ కిశోర్ కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న వెనుకబాటుకు ఈఓటింగ్ ప్రవర్తన కారణమని ఆరోపించారు. మీకు మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే మీరు జాత్, భాత్‌కు ఓటువేయడం మానేయాలని బీహార్ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ పిలుపునిచ్చారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## సమన్వయంతో ముందుకెళదాం- జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

భీమవరం నవంబర్ 2 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా భీమవరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గుంతలులేని రోడ్లు సాధనగా ముందడుగు కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఏపీ ఐసీసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు చినఅమీరం గ్రామంలోని జువ్వలపాలెంరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయన్ని సందర్శించి టిడిపి నాయకులతో ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. భీమవరం టౌన్ ఉండి రోడ్ లోని అల్లూరి శ్రీరామరాజు ఫంక్షన్ హాల్ యందు పశ్చిమగోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించారు. ఈసమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ,ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ పులపర్తి రామాంజనేయులు కనుమూరి రఘురామకృష్ణరాజు ఆరుమిల్లి రాధాకృష్ణ బోలిశెట్టి శ్రీనివాసు బొమ్మిడి నాయకర్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిలు పొత్తూరి ఆంజనేయరాజు వలవల మల్లికార్జునరావు (బాబ్జి) జనసేన నియోజకవర్గ ఇన్చార్జులు బన్నీ వాసు జుత్తిక నాగరాజు బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ పాక సత్యనారాయణ మరియు బిజెపి అసెంబ్లీ కన్వీనర్లు ఎన్డీఏ కూటమి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## రూ 800 కోట్లుతో రోడ్లకు మరమ్మత్

ప్రభాతవార్త పాలకొల్లు నర్సాపురం :శనివారం పాలకొల్లు నియోజకవర్గంలో గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు- దొడ్డిపట్ల రహదారి మరమత్తు పనులను అడవిపాలెం వద్ద రూ 30 లక్షలు వ్యయంతో పనులకు భూమి పూజలు చేసి,గుంతల పూడ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి రామానాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏ ప్రాంతం అయినా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం,శాంతి భద్రతలతో పాటు రహదారులు బాగుంటేనే ప్రాంతాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.చంద్రబాబు నాయుడు హయాంలో ఇంటింటికి,వాడ వాడకు సిమెంటు రోడ్లు వేసి అభివృద్ధి చేశారన్నారు.గ్రామాలు నుండి మండలాలకు,జిల్లాలకు అనుసంధానం చేస్తూ రహదారులకు చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారన్నారు.ఆనాడు ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పాయ్ సహకారంతో చంద్రబాబు కృషితో రాష్ట్రంలో నాలుగు లైన్లు,ఆరు లైన్లును జాతీయ రహదారులను అభివృద్ధి జరగాయన్నారు. విశాఖపట్నం వెళ్లాలంటే 12 గంటలు నుండి 18 గంటలు పట్టేదని, జాతీయ రహదారులు అభివృద్ధితో విశాఖపట్నంకు 5 గంటలు, హైదరాబాదుకు 8 గంటల లోపుగా చేరుకుంటున్నామని అన్నారు.రాష్ట్రంలో రూ 800 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని, సంక్రాంతి లోపుగా ప్రమాదం లేని ఆరోగ్యకరమైన రహదారులుగా తీర్చిదిద్దుతామన్నారు. దురదృష్టవశాత్తు ఒక్క ఛాన్స్ తో గత ఐదేళ్లుగా అన్ని వ్యవస్థలతో పాటు రహదారుల వ్యవస్థ చాలా అధ్వానంగా తయారయిందన్నారు. ప్రపంచ మ్యాపుని గాని ఇండియా మ్యాపు గాని చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి గత ప్రభుత్వం అధినేత తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ 300 కోట్లు కూడా కనీసం రోడ్లకు ఖర్చు పెట్టలేదని మంత్రి తెలిపారు.గత ఐదు సంవత్సరాల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూసామని, పాలకొల్లులో అయిదు మంది గుంతల రోడ్డులకు ప్రమాదంతో మరణించి, ఎంతోమంది ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తామని రాష్ట్ర జలవనురులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,డిఇలు బి.వి. రమణ, సి. హెచ్.వెంకట నారాయణ,సి. హెచ్.సత్యనారాయణ, తహాశీల్దారు గ్రంథి పవన్, యంపిడివో యన్. ప్రేమాన్విత, వివిధ శాఖల మండల అధికారులు, నాయకులు జీవి, పేచ్చెట్టి బాబు, మామిడి శెట్టి పెద్దిరాజు కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మహమ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాసరావు,చెరుకూరి అంజిబాబు, అంతర్వేది విఘ్నేశ్వర రావు, గుడాల అన్నవరం, గ్రంథం శ్రీనివాసు, కాపుశెట్టి సోంబాబు, ఆరిమిల్లి రామ శ్రీనివాసు,రుద్రరాజు సత్యనారాయణ రాజు, పీతల శ్రీనివాసు, పాలవలస తులసి రావు,చిట్టూరి సీతారామాంజనేయులు, టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





## చాట్రాయి ఎస్ఐకి జిల్లా ఎస్పీ అభినందనలు

చాట్రాయి, నవంబర్ 2, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన వివిధ చోరీ కేసులలో నిందితులను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన చాట్రాయి ఎస్సై రామకృష్ణను ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు. చాట్రాయి పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఎస్సై రామకృష్ణ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ చోరీలో చాట్రాయి ఎస్ఐ చింతలపూడి కి చెందిన కొప్పుల నాగ పుల్లారావు, బేలూరి హిమకర్ లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చాట్రాయి ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక దొంగతనాలు చేయటం వీరు అలవాటుగా చేసుకున్నారని చెప్పారు. పగటిపూట తాళం వేసి ఉన్న ఇల్లును ఎంచుకొని తాళాలు పగల కొట్టి బీరువాలను ఇనుపరాడ్డులతో బద్దలు కొట్టి వాటిలో ఉన్న వెండి బంగారు సామాగ్రిని దొంగిలించుతున్నారని చెప్పారు. ఈ చోరీలు పై పూర్తిగా పెట్టాల్సిందిగా నూజివీడు డిఎస్పీ ఎన్ వి ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ లు ఆదేశించగా తన సిబ్బందితో నిఘా పెట్టి గాలింపు చేసినట్టు చెప్పారు. ఈ విధంగా పలు జిల్లాలలో ఈ ముఠాకు సంబంధించిన గ్యాంగ్ ను అరెస్ట్ చేయగా 44 లక్షలకు పైగా విలువైన సొత్తును ఏలూరు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.



## నేడే మంత్రి సారథి చాట్రాయి మండల పర్యటన

చాట్రాయి, నవంబర్ 2, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఆదివారం ఫ్యాక్టరీ మండలంలో పర్యటించినట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు లక్ష్మణరావు చెప్పారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పోలవరం చేరుకుంటారని శ్రీ ఉమా కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించిన అనంతరం చాట్రాయి చేరుకుంటారని ఆయన చెప్పారు. చాక్రాయిలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం చదువుబండ గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసి బహిరంగ సభ నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు మరియు బిజెపి జనసేన నాయకులు విరివిగా పాల్గొనాలని ఆయన కోరారు.


## బల్లిపాడు లో గోవర్ధన గిరి పూజా కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 2 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో శ్రీ మదన గోపాల స్వామి వారి దేవస్థానం లో గోవర్ధన గిరి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మరిగంటి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో దేవస్థాన పూజారులు సత్యనారాయణఆచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి .శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .



## శివనామ స్మరణలతో హెూరెత్తిన శివాలయాలు .

అత్తిలి - నవంబర్ 2 ( ప్రభాత వార్త ): శివ కేశవులకు ప్రీతి పాత్రమైన కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి . తెల్లవారు ఝామునే భక్తులు కాలువలలో స్నానాలు ఆచరించి శివాలయాన్ని దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. అత్తిలి లో ప్రసిద్ధి చెందిన ఉమా సిద్దేశ్వరా స్వామి వారి ఆలయంలో నిత్యాభిషేకాలు చేపట్టారు. స్వామివారికి రుద్రాభిషేకం , అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. సాయంకాలం భక్తులు శివాలయంలో ఆకాశ దీపాలను వెలిగించారు. అత్తిలి లో గల వేణుగోపాల స్వామి , ఆంజనేయ స్వామి , రామాలయం , అమ్మవార్ల ఆలయాలలో కార్తీక దీపాలను భక్తులు వెలిగించి పూజలు చేసారు.



## ఆచంట తహసీల్దార్ గా జి. కనకరాజు బాధ్యతలు స్వీకరణ

పోడూరు(ఆచంట ), నవంబర్-02, ప్రభాతవార్త: ఆచంట తహసిల్దారుగా జి. కనకరాజు శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ కనకరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ రెవెన్యూ సేవలు నిష్పక్షపాతంగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎమ్. సోమేశ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయలలిత, రెవిన్యూ సిబ్బంది కలిసి కనకరాజు కు శుభాకాంక్షలు తెలిపారు.



## బిజెపిలోకి చేరికలు

పోడూరు, నవంబర్-02, ప్రభాతవార్త: పాలకొల్లు రూరల్ మండలం లంకల కోడేరు గ్రామంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ భావాలకు ఆకర్షితులై ఎనిమిది మంది బిజెపి తీర్థం పుచ్చుకున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ ఎర్రంశెట్టి పద్మారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని కోరారు. బిజెపి దేశం కోసం, ధర్మం కోసం పోరాడే ఏకైక పార్టీ అన్నారు. బిజెపి తీర్థం పుచ్చుకున్న వారిలో ఎం సుబ్రహ్మణ్యం, ఏ సత్యనారాయణ, ఎస్ గంగాధర్ రావు, సిహెచ్ వెంకటనారాయణ, ఎం రాజేష్, వి భార్గవ, ఎం శ్రీను, కట్ట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ దొంగ నరసింహ కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ధ్యానం పై శిక్షణ


అత్తిలి - నవంబర్ 2 ( ప్రభాత వార్త ):అత్తిలి లో ఆదివారము ధ్యానం పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు దాసం వెంకట ప్రసాద్(పెద తాతయ్య) తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న తమ గృహం వద్ద శిక్షణా తరగతులు జరుగుతాయని తెలిపారు. ద్రాక్షరామం కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ కే.సత్య ఝాన్సీ శిక్షణ ఇస్తారని తెలిపారు. ధ్యానులు తప్పకుండ హాజరు కావల్సిందిగా కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయించు కోవాలి

పోడూరు, నవంబర్ 02,ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయించుకోవాలని పోడూరు తహసీల్దార్ మౌలానా అబ్దుల్ పాజీల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు గడువు ఈ నెల-06 తో ముగియనుందని తెలిపారు. ఓటు నమోదుకు పట్టభద్రులు 2021 అక్టోబర్ 31 కి ముందు డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫారం-18 లో తమ వివరాలను నమోదు చేసికొని, దానితో పాటు డిగ్రీ, ఇంటర్, పదవ తరగతి సర్టిఫికేట్ల ను గెజిటెడ్ అధికారి వారిచే దృవీకరించి జత చేయాలన్నారు వీటితో పాటు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు జిరాక్స్ కాఫీలను కూడా సమర్పించాలన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.



## మధ్యాహ్న భోజన పథకము తనిఖీ



పోడూరు, నవంబర్ 02,ప్రభాతవార్త: పోడూరు మండలం పండిత విల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకము తనిఖీ చేసినట్లు మండల తహసిల్దార్ మౌలానా అబ్దుల్ ఫాజీల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆహార పదార్థములు, సాంబారు రుచికరముగా లేకపోవడంతో ఏజెన్సీని హెచ్చరించినట్లు తెలిపారు. ఇకపై రుచిగా, సుచిగా విద్యార్థులకు సరిపడా భోజనము మెనూ ప్రకారం అందించాలని ఏజెన్సీకి తెలియజేసినట్లు తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం విషయంలో శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులను మరియు విద్యా కమిటీ చైర్మన్ లకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకన్నకు రజిత యజ్ఞోపవీతం.



అత్తిలి - నవంబర్ 2 ( ప్రభాత వార్త ):శ్రీ భూ సమేత బాలాజీ వెంకటేశ్వర స్వామి ( ఉత్సవమూర్తి )కి అత్తిలి కి చెందిన కొప్పినీడి శ్రీరామ రంగారావు , లీలా దంపతుల కుమార్తె కుమారి మేఘనా పుష్పశ్రీ నూతన రజిత యజ్ఞోపవీతం బహుకరించారు.ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య లు సంప్రోక్షణ అనంతరం స్వామి వారికీ అలంకరించారు. ప్ ఈ సందర్భంగా ప్రత్యేక అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అవినీతిని అంతం చేయడంలో ఎసిబి వేగవంతం

### - అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకుంటేనే దేశ ప్రగతి .. ఎసిబి సిఐ బాలకృష్ణ




భీమవరం నవంబర్ 2 ప్రభాతవార్త :అవినీతిని అంతం చేయడంలో ఎసిబి వేగవంతంగా పని చేస్తుందని ఉమ్మడి గోదావరి జిల్లాల ఎసిబి సిఐ బాలకృష్ణ (ఏలూరు) అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకుంటేనే దేశ ప్రగతి అని అన్నారు. అవినీతిని అరికట్టడం వల్ల సమ సమాజ స్థాపన జరుగుతుందని అన్నారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ నీతి నిజాయితీతో ప్రతి వ్యక్తి ముందుకు సాగితే అవినీతిని కుంకటి వేళ్ళతో అంతం చేయవచ్చని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ లంచ గొండితనం, భూఖబ్జాలు పెచ్చు పెరిగిపోతున్నాయని, చట్టాలు ఎన్ని ఉన్నా అవినీతికి అంతం లేకుండా పోతుందని అన్నారు. అనంతరం అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, వదుపు గోపి, పుప్పాల శేషు, తోట రామ్మూర్తి, శ్రీరామచంద్ర మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.




బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 7995565216,7995565212

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం. 18-111-18, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శక్తి నగర్, లిసముద్రివాడ, విశాఖపట్నం - 531173. మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం. 25-3-6, ప్లాట్ నెం. 86, వార్డు నెం. 134, బ్లాక్ నెం. 25, టి.ఎస్.నెం. 936, కంభమ్మెట్టి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై నరసింహారావు, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, డి.నెం. 13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, డి.నెం. 13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. హామీదారులు: 1. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 2. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ అల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, డి.నెం. 13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. 3. శ్రీ పెనుమర్ల [illegible]

[illegible]

...అమరావతి మండలం, నరుకుళ్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, 4వ వార్డు, డి.నెం. 79 దగ్గర, రజక వీధి, ఎస్.నెం. 256-ఎ-1బి2 లోని 157.7 చ.గజాలు లేదా 132.108 చ.మీటర్ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సర్కార్ బజారు, దక్షిణం : తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, పడమర: పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.
పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం. 547/2006, తేది. 26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిస్టరు అయినది.
తేది : 02-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


## రహదారి పనులకు శ్రీకారం



పెనుమంట్ర, నవంబర్-02, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నెలమూరులో రహదారి మరమ్మతు పనులకు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రహదారుల గుంతలు కూడా పూడిక చేయ్యని అసమర్ధ ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు.

## కామ్రేడ్ కానూరి కన్నుమూత





నర్సాపురం: ప్రభాతవార్త : సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బ్రహ్మాజీ రావు మరణం ప్రజా ఉద్యమాలకు తీరంలోటని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అన్నారు. శనివారం నాడు ఉదయం 11 గంటలకు కానూరు బ్రహ్మాజీరావు మృతి చెందారు ఆయన పార్థివ దేహానికి సిపిఎం పార్టీ బృందం పూలమాలలేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ కానూరు బ్రహ్మాజీరావు ఉన్నత కుటుంబంలో పుట్టి సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా ఉద్యమాల్లో తనదైన పాత్రను పోషించారన్నారు నరసాపురం డివిజన్ కార్యదర్శిగా పనిచేశారన్నారు అనేక కార్మిక ప్రజా ఉద్యమాలలో సురికైనా పాత్ర పోషించిన బ్రహ్మాజీరావు సేవలు అనేకమన్నారు పార్టీ నాయకుడిగానే కాకుండా సీనియర్ జర్నలిస్టుగా బంగారు బాట పత్రికను నడిపి ప్రజా సమస్యలను పత్రిక ద్వారా ప్రభుత్వానికి చేరవేయటంలో ఆయన కలంబాట పట్టారన్నారు బ్రహ్మాజీ రావు కుటుంబానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం జిల్లా కార్యదర్శి బి బలరాం జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు తదితరులు వారి సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ పొగాకు నారాయణరావు కేతినీడీ వెంకటేశ్వరరావు పోలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు. ఎడిటర్ గా పాత్రికేయునిగా ప్రజాశక్తి పత్రిక విలేకరిగా బ్రహ్మాజీరావు పని చేశారు. బంగారు బాట పత్రిక పెట్టి ఎడిటర్ గా పని చేశా రు. ఆయన కుమారుడు ఉదయభాస్కర్ కాంగ్రెస్ పార్టీకి తాజా ఎన్నికల్లో పోటీ చేశారు. బ్రహ్మాజీ రా వు మృతి పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలిపారు. పలువురు న్యాయవాదులు ఉదయభాస్కర్ ను పరామర్శించారు. సిపిఐ నాయకులు నెక్కండి సుబ్బారావు న్యాయవాది క్రాంతి కుమార్ ఆరేటి మృత్యుంజయరావు తదితరులు సంతాపం తెలిపా రు.





కార్తీకమాసం సందర్భంగా వశిష్టా నది రేవుల్లో సౌకర్యాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య ప్రభాతవార్త నరసాపురం

# మహిళా సంఘాల వడ్డీలేని రుణాలకు ప్రత్యేక డ్రైవ్



సచివాలయంలో శనివారం డిఆర్‌డిఒలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామసభలు విధిగా నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదే శించారు. శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై డిఆర్‌డిఒలతో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉపాధి హామి పనుల విషయంలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. వచ్చే ఐదు నెలల్లో చేయాల్సిన పనులపై అధికారుల దిశా నిర్దేశనం చేశారు. నిర్దేశించుకున్న గ డువులోగా పనులు పూర్త య్యేలా చర్యలు చేపట్టా లని, మార్చిలోపు ఉపాధి హామి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్చిలోపు ఉపాధి హామి పనుల కోసం రూ.1372కోట్ల నిధులు ఖర్చు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడుగు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛభారత్ మిషనన కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా క్షేత్రస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలన్నారు. గ్రామస్థుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉపాధి పనులను చేపట్టాలన్నారు. ప్రతి ఇంట్లో టాయిలెట్ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, పంట కాలువల్లో పూడికతీత పనుల్లో వేగం పెంచాలని సూచించారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరా మహిళా శక్తి ముఖ్యఉద్దేశ్యం అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేయాలని, ప్రతి మహిళను స్వయం సహాయ సంఘాల్లో చేర్పించాలన్నారు. డిసెంబరు మొదటి వారంలో మహిళా శక్తి వారోత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇప్పించేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.

# ఏ బిజెపి పాలిత రాష్ట్రంతో పోల్చినా తెలంగాణదే రికార్డు

## మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం, నదిని శుభ్రం చేస్తాం

### ప్రధాని మోడీ విమర్శలకు సిఎం రేవంత్‌రెడ్డి కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** ప్రజలకు తాము ఇచ్చిన ప్రతి వాగ్దానం నెరవేర్చే విషయంలో నిబద్ధతతో ఉన్నామని, బిజెపి పాలిత రాష్ట్రాలతో పోలిస్తే తమదే రికార్డు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత పదేళ్లలో నెలకొన్న చీకటి, నిరాశను తాము గత 11 నెలల్లో పారదోలామని, తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం సూర్యుడిలా ఉదయిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విమర్శలపై స్పందించిన సీఎం, ఎక్స్(ట్విట్టర్) వేదికగా శనివారంనాడు ఖండిస్తూ ప్రధాని వ్యాఖ్యలు అవాస్తవాలని పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చామని సీఎం తెలిపారు. దేశంలోనే అతి పెద్ద రుణమాఫీ చేసింది తమ ప్రభుత్వమే నన్నారు. ఏడాది కూడా కాకముందే దేశంలోనే అతి పెద్ద రుణమాఫీ అమలు చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి, 22.22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రూ.18 వేల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేసి, కేవలం 25 రోజుల్లోనే జమ చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నందుకు మహిళలు తమను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధిక గ్యాస్ ధరలతో ఇబ్బంది పడుతుంటే, తెలంగాణలో రూ.500 సిలిండర్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ఇప్పటి వరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్స్ జరిగాయని, 42,90,246 మంది లబ్దిపొందారని తెలిపారు. దీంతో పాటు అన్ని పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. 11 నెలల్లోనే 50వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని సిఎం వెల్లడించారు. నియామకాల్లోనూ ఏ బిజెపి పాలిత రాష్ట్రంతో పోల్చినా తమదే రికార్డు అని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించామని, నదిని శుభ్రం చేసి పూర్వ వైభవం తీసుకొస్తామని సిఎం పేర్కొన్నారు. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురైన చెరువు, కుంటలు నాలాలను పరరిక్షించే చర్యలు చేపట్టామని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు. అలాగే ఫ్యూచర్ సిటీకి మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నామని, స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వివరించారు.

# వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించండి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులను సాంప్రదాయ పంటల నుండి వాణిజ్య పంటల సాగుకు ప్రోత్స హించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఇదే సమయంలో పంటల మార్పిడి ఆవశ్యకతను వివరిస్తూ సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేయాలన్నారు. హైదరాబాద్ ఎంసిహెచ్‌ఆర్‌డిలో కొత్తగా నియమితులైన వ్యవసాయ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణను వ్యవసాయంలో అగ్రగామిగా నిలబెట్టే ప్రభుత్వ లక్ష్యంలో అధికారులు భాగస్వామ్యం కావాలని కోరారు. రైతుల అనుభవాలకు సాంకేతిక విజ్ఞానాన్ని జోడిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చున్నారు. రైతుల ప్రతీ సమస్యకు పరిష్కారం చూపెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రైతుల నైపుణ్యాన్ని పెంచే విధంగా నిరంతరం శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలిపారు.

**పత్తి కొనుగోళ్లలో సడలింపు ఇవ్వాలి**

పత్తి కొనుగోళ్లలో తేమ శాతంపై సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతులు కనీస మద్దతుధర పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎక్కువ సేపు ఉండకుండా పత్తిని విక్రయించేలా సిసిఐ చర్యలు తీసుకోవాలన్నారు. తేమ శాతం 8 నుండి 12 మధ్య ఉండేలా రైతులకు అవగాహన కల్పించి, గరిష్ట మద్దతు ధర పొందేలాచూడాలని తెలిపారు. ఫిర్యాదులను రెండు రోజుల్లో పరిష్కరించేలా చూడాలన్నారు.

# కెసిఆర్, కెటిఆర్‌లను విద్యార్థులే తరిమికొడతారు

## గాలి మాటలకు ప్రసిద్ధి బిజెపి మహేశ్వర్‌రెడ్డి

### రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో మేము చేసే అభివృద్ధి చూసి విద్యార్థులు కెసిఆర్, కెటిఆర్‌లను రాష్ట్రం నుండి తరిమి కొడతారని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ జోస్యం చెప్పారు. గాంధీభవన్‌లో శనివారం ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ అశోక్‌నగర్‌లో ఉన్న ట్రైనింగ్ సెంటర్లు బాగుపడాలని బిఆర్‌ఎస్ చూస్తున్నదని ఆరోపించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసిందని ఆయన ఆవేదన చెందారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం చాలా నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ, బిసిలు చదువుకుంటే కెసిఆర్ ఓర్చుకోలేక పోయారని ఆరోపించారు. కెసిఆర్ సిఎం అయ్యాక విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం అయిందని వాపోయారు. విద్యార్థులు చదువుకుంటే ప్రశ్నిస్తారని భావించిన కెసిఆర్ 5,000 ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేశాడని గుర్తుచేశారు. ప్రైవేట్ యూనివర్శిటీలు తీసుకువచ్చి ప్రభుత్వం యూనివర్సిటీలను పక్కకుపెట్టారు. కెసిఆర్ హయాంలో విద్య శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిపరులైన విసిలను యూనివర్సిటీలకు నియమించారు. మేము నియమించిన విసి లకు మంచిట్రాక్ ఉంది. ఏ సిఎం కూడా విద్యశాఖ తన దగ్గర ఉంచుకోరు. కానీ మా సిఎం విద్యాశాఖ తనవద్ద పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నారు. మేము అధికారంలోకి రాగానే 11,000 టీచర్ పోస్టులు భర్తీ చేసామని వివరించారు. బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి మతి లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మహేశ్వర్‌రెడ్డికి సీటు లేదు. పార్టీలోనే మహేశ్వర్‌రెడ్డికి అతీగతి లేదు. మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు కూడా గాలి మాటలు మాట్లాడేవారు, బిజెపిలోకి వెళ్లాక కూడా అలాగే గాలి మాటలు మాట్లాడు తున్నాడని అనిల్ ఎద్దేవా చేశారు.

# బిసి కులగణన విజయవంతానికి అంతా సహకరించాలి

## మంత్రి శ్రీధర్‌బాబు



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**శంషాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన శంషాబాద్‌లోని పద్మావతి గార్డెన్‌లో శనివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీసీ కులగన పూర్తి అయితే బీసీలకు దీని ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణలో ఈ కార్యక్రమం విజయవంతం అయితే దేశవ్యాప్తంగా దీనిని అనుసరించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. 85 వేల మంది ఎన్ని మారేటర్లతో. 150 ఇళ్లకు ఒక సెన్సెక్స్ అధికారితో సర్వే నిర్వహించడం జరుగు తుందని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. శాసన మండలి చీఫ్ వీఫ్ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతు న్నాయని కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపి విజయం సాధించాలని ఆయన సూచిం చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులందరికీ తప్పకుండా గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు . నాయకులు కార్యకర్తలు నిరాశ పడకుండా మరింత రెడ్డి భూస్థాన్తో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ అనిత రెడ్డి. గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్మధుసూదన్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్ దేపా భాస్కర్ రెడ్డి. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. జల్లపల్లి నరేందర్. బండి శ్రీకాంత్ యాదవ్. గుంటి ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే జనవరిలో తహసీల్దార్ల ఎన్నికల తిరుగు బదలీలు

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి హామీ



**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** వచ్చే ఏడాది జనవరి 6 నుంచి 10 వ తేదీల మధ్య పూర్వ జిల్లాలకు తహసీల్దార్ల ఎన్నికల తిరుగు బదిలీలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, గౌతమ్‌కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రిని కలిశారు. ఈ దిశగా డిసెంబర్ నెలలోపు పదవీ విరమణ పొందే తహసీల్దార్లకు బదిలీలు చేయమని ట్రెసా చేసిన విజ్ఞప్తికి మంనరతి సానుకూలంగా స్పందించారు. అలాంటి వారిని పూర్వ జిల్లాకు పంపిస్తామని స్పష్టం చేశారు.

**కొత్త జూనియర్ అసిస్టెంట్ల ఇంక్రిమెంట్లపై ట్రెసా ఆవేదన**

వీఆర్‌ఏల నుంచి స్కేల్ పోస్టుకు మారిన జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లకు కొన్ని జిల్లాల్లో సంవత్సరం పూర్తయినా కలెక్టర్లు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలేదని ట్రెసా ఆవేదన వ్యక్తం చేసింది. క్లాసిపికేషన్ పేరుతో సీసీఎల్‌ఏకు లెటర్స్ రాస్తున్నారనీ, దీనివల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయా జిల్లాల కలెక్టర్లకు తగు సూచనలు ఇవ్వాలని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్‌ను ట్రెసా ప్రతినిధి బృందం కోరింది. దీనిపై సీసీఎల్‌ఏ సానుకూలంగా స్పందిస్తూ ట్రెసా కోరిన అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జలమండలి ఉద్యోగులకు పదోన్నతులు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** జలమండలిలో విధులు నిర్వ హిస్తున్న తొమ్మిది మంది ఉద్యోగులకు పదోన్నతలు లభించాయి. బోర్డు లో జనరల్ పర్పస్ ఎంప్లాయిగా పనిచేస్తున్న తొమ్మిదిమంది అసి స్టెంట్‌లకు పదోన్నతి కల్పించారు. వీరిలో ఏడుగురిని అసిస్టెంట్(ఎఫ్ అండ్ ఏ), ఇద్దరిని అసిస్టెంట్ పిఅండ్ఎ విభాగానికి కేటాయించారు. ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండి అశోక్‌రెడ్డి పదోన్నతి పొందిన ఉద్యోగులకు నియామకపత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉత్సా హంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్స నల్ డైరెక్టర్ సుదర్శన్, పిఅండ్ఎ సిజిఎం అబ్దుల్ ఖాదర్, జిఎం సరస్వతి పాల్గొన్నారు.

# వచ్చే ఐదేళ్లు కూడా రేవంతే తెలంగాణ సిఎం

## బిజెపి అంతర్గత విభేదాలపై ప్రజల దృష్టి మరల్చేందుకు అసత్యప్రచారాలు

## సంక్షేమ వసతిగృహాల్లోని ఏడు లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో దీపావళి వెలుగులు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బిజెపిలో రోజురోజుకు ముదిరిపోతున్న విభేదాలు, వర్గపోరు నుంచి ప్రజల దృష్టిని మరల్చేం దుకు బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి మతిలేని మాటలు మాట్లా దుతున్నారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అసహనం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఈ దఫానే కాదు రాబోయే ఐదేళ్లు కూడా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ప్రజా సమ్మతితో ప్రజారంజకంగా పాలిస్తారని ఆయన జోస్యం చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బిజెఎల్‌పి నేత రాజకీయ అజ్ఞానానికి, అవగాహనరాహిత్యనికి పరాకాష్ట అని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బిజెపి నాయకులకు ప్రజల వద్దకు వెళ్లే ముఖంలేక, కాంగ్రెస్ పాలనలో గ్యారెంటీలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండటంతో వారికి ఏ పనీపాట లేకపోవడంతో పగటికలలు కంటూ అవి నిజమని భ్రమించి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

రాష్ట్ర సంక్షేమ వసతి గృహాల్లో నివాసం ఉంటున్న విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఏడులక్షల మంది విద్యార్థుల జీవితాలలో నిజమైన దీపావళి వెలుగులు తెచ్చిందని ఆయన అన్నారు.

గత పదేళ్లుగా ఎలాంటి చార్జీలు పెంచకపోవడతో విద్యార్థులు చాలీచాలని భోజనంచేసి ఎదుగాల్సిన వయసులో పౌష్టికాహార లోపంతో అనేక బాధలు అనుభవించారని ఆయన ఆవేదన చెందారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళా, మైనార్టీ హాస్టల్ చార్జీల పెంపు కొత్త ఉత్సాహం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల డైట్ కాస్మొటిక్ చార్జీల పెంపు ఒక మూలధన వ్యయంగా ప్రభుత్వం భావించింది రేపటి పౌరుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని తీసుకొన్న నిర్ణయం సమాజం అంతా పండుగ చేసుకొనే నిర్ణయం అని ఆయన అన్నారు.




పోలీస్‌స్టేషన్‌లో కుటుంబసభ్యులు

# యేడాది క్రితం అదృశ్యమైన వ్యక్తిసహా ఐదుగురు పిల్లల ఆచూకీ

## ఆధార్ ఆధారంతో ఛేదించిన నాగోల్ పోలీసులు

**ఎల్.బి.నగర్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఆధార్‌కార్డు ఆధారంగా సంవత్స రం క్రితం ఐదుగురు పిల్లలతో అదృశ్యమైన ఓ వ్యక్తిని చేదించి పట్టుకున్న సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్లో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్‌స్టేషన్ సిఐ ఏ.సూర్యనాయక్ అందించిన ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రం ధన్బాద్ జిల్లా ప్రాంతానికి చెందిన భోల ప్రసాద్ బీహార్ రాష్ట్రం మధుబని ప్రాంతానికి చెందిన మాల్దీదేవిలు ఒకరికి ఒకరు ఇష్టపడి 17 సంవత్స రాల క్రితం ప్రేమ వివాహాన్ని చేసుకున్నారని సీఐ తెలిపారు. వారికి ఇద్దరు కుమార్తెలు, నలుగురు కుమారులు జన్మించారని, చాలీచాలని జీతాలతో పిల్లల పోషణ భారం కావడంతో అప్పుడప్పుడు భార్యాభర్తల మధ్య ఘర్షణలు జరిగేవని తెలిపారు. అదే ఘర్షణలో భాగంగా గత సంవత్స రం నవంబర్ 8న భార్యభర్తలు ఘర్షణ పడడంతో బాల్య(16 ),దీపక్ (12 ),సూరజ్ (10), సునీల్( 8 ),మనిషా( 7 )పిల్లలతో బోలా ప్రసాదు భార్యకు చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు సాయంకాలం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య మాల్దీదేవి తన భర్త మరియు ఐదు మంది పిల్లల ఆచూకీ కోసం ఇరుగుపొరుగు వారిని విచారించిన ఫలితం లేకపోవడంతో అదే రోజు నాగోల్ పోలీస్ స్టేషన్లో తన భర్త, నా ఐదు మంది పిల్లలు ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని దీంతో తన భర్త, పిల్లల ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు సీఐ వివరించారు. భోళా ప్రసాద్, మాల్దీదేవిల వివాహం ప్రేమ వివాహం కావడంతో భర్త బోల ప్రసాదు వివరాలు పూర్తిగా తెలియకపోవడం పట్ల పోలీసులు ఎంత ప్రయత్నం చేసిన ఫలించలేకపోయిందని తెలిపారు.

ఇటీవల కాలంలో మరోసారి బాధితురాలు ద్వారా ఆధార్ కార్డును తెప్పించుకొని స్టేషన్ ఎస్ఐ వి.రమేష్, క్రైమ్ పిసిలు సుభాష్, సాయిష్‌లకు చేదించమని అప్పజెప్పడం జరిగిందని దీంతో వారు ప్రత్యేక చొరవను కనబరిచి ఆధార్ కార్డులో ఉన్న నూతన సెల్‌ఫోన్ ద్వారా బోలా ప్రసాదు,తన ఐదు మంది పిల్లలతో నగరంలోని బోయిన్పల్లిలో ఉన్నట్లు గుర్తించి ప్రసాద్‌తో పాటు ఐదు మంది పిల్లలను పట్టుకొని బాధితురాలు మాల్దీదేవికి అప్పగించినట్లు సిఐ సూర్యనాయక్ తెలిపారు.

ఆధార్ ఆధారంతో సంవత్స రం క్రితం అదృశ్యమైన వ్యక్తి, ఐదు మంది పిల్లల ఆచూకీ కనుగొని పట్టుకొని బాధితులాలికి అప్పజెప్పడం పట్ల ఎస్సై వి.రమేష్, పిసిలు సుభాష్, సాయిష్‌లను అభినందించారు. సంవత్స రం పాటు తనకు దూరమైన నా భర్తను నా 5 మంది పిల్లలను నా వద్దకు చేర్చడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని నాగోల్ పోలీసులు అందించిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని బాధితురాలు మాల్దీదేవి అన్నారు.

# ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, భరోసా కేంద్రాలు మెరుగుపడాలి

## సేఫ్ సిటీ ప్రాజెక్టును సమీక్షించిన డిజిపి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీస్ శాఖలో అమలు చేస్తున్న సేఫ్ సిటీ ప్రాజెక్టు పనితీరును డిజిపి జితేందర్ శనివారం నాడు సమీక్షించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో సిఐడి డిజిపి శిఖా గోయల్, శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు అవినాష్ మహంతి, సుధీర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, భరోసా కేంద్రాలు, సిసిటివి కెమెరాలు, ఫోరెన్సిక్ ల్యాబ్స్ పనితీరు మెరుగు పడాలని కోరారు. దీంతో పాటు హైదరాబాద్ సహా పట్టణాలలోని రహ దారులపై ఏర్పాటు చేసిన పెలికాన్ సిగ్నల్స్ పనితీరు గురించి సంబంధిత అధికారులతో చర్చించారు.

సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (సి డి ఈ డబ్ల్యూ) సెంటర్‌లలో అదనంగా మరో మూడింటిని మంజూరు చేయాలని సూత్రప్రాయంగా అంగీకరించారు. రాచకొండ పరిధిలోని చౌటుప్పల్, భువనగిరి, సైబరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లిలో ఈ కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ కేంద్రాన్ని, జెహ్రా నగర్‌లోని సిడిఇడబ్ల్యు కేంద్రాన్ని పూర్తి చేయాలని పోలీస్ హౌసింగ్ అధికారులను డిజిపి ఆదేశించారు.

సేఫ్ సిటీ ప్రాజెక్ట్ నోడల్ అధికారి తరఫున డిసిపి శ్రీమతి డి. కవిత ప్రాజెక్ట్ పరిస్థి తిని వివరించారు. ఈ సమావేశంలో డిసిపిలు ఉషా విశ్వనాథ్, సృజన, సాయిశ్రీ, జిహెచ్‌ఎంసి డిఈ మమత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అఖిలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు 100 మిలియన్ టన్నులకు రవాణా సామర్థ్యం

## సింగరేణి కాలరీస్ సిఎండి బలరామ్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. ప్రస్తుతం బొగ్గు రవాణా సామర్థ్యం 80 మిలియన్ టన్నులు ఉండగా, దాన్ని 100 మిలియన్ టన్నులకు చేరే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో రానున్న కాలలో బొగ్గు ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరుకోనుందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఆమేరకు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల సామర్థ్యాన్ని కూడా పెంచాల్సి ఉందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ప్రస్తుతం 11 భారీ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటులు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 2 ప్లాంట్లు, ఒక సైడింగ్ ఏడాది లోగా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో జీడీకే-6, వీకే ఓపెన్ కాస్ట్ గనికి అనుబంధంగా 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఇంకో ప్లాంటు, మందమర్రి ఏరియాలో 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కేకే 1 రైల్వే వార్ఫ లోడింగ్ సైడింగ్ నిర్మించనున్నట్లు వివరించారు. అలాగే సింగరేణిలో ప్రస్తుతం 1.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మాత్రమే తొలగిస్తున్నామని, దీన్ని రోజుకు కనీసం 2 లక్షల క్యూబిక్ మీర్లకు పెంచాలన్నారు. అలాగే సింగరేణి థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనితీరు, కొత్త ప్లాంట్ల ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు డి సత్యన్నారాయణ, జి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు వెతకడం కాదు.. నైతికతతో పెంచుతున్న ఉత్పత్తి సామర్థ్యం

## ఉక్కుమనిషి వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళి

## ఎన్‌ఎండిసిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం




**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** భారతదేశంలోనే అతిపెద్ద ఐరన్ ఓర్ ఉత్పాదక సంస్థ ఎన్‌ఎండిసి అందులో పనిచేసే సిబ్బంది, అధికారులలో తప్పులు వెతకడం కంటే వారిలో నైతిక విలువలు పెంచి ఉత్పత్తి సామర్థ్యంను పెంచుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అదనపు డిజిపి మహేష్‌భగవత్ అన్నారు. శనివారం ఎన్‌ఎండిసి హెడ్‌క్వార్టర్ హైదరాబాద్‌లో విజిలెన్స్ వీక్ ముగింపు కార్యక్రమానికి హాజరైనారు. విజిలెన్స్ అవగాహనపై సుదీర్ఘంగా ఆగస్టు 16 నుంచి నవంబర్ 15వరకు కార్యక్రమాలను ఎన్‌ఎండిసి చేస్తున్నదని ఈ సందర్భంగా మహేష్‌భగవత్ తెలిపారు. మూడునెల నిడివితో సుదీర్ఘమైన ఈ కార్యక్రమం వల్ల నైతిక విలువలు పెంచుకోవడానికి నిఘా వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించడానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. సుభోద్ మ్యాగ్జిన్ నాలుగవ ఎడిషన్ ఆయన లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ సంక్షేమం కోసం సాంస్కృతిక సమగ్రతను పాటించాలని ఆయన కోరారు. సంస్థ సిఎండి అమితవ ముఖర్జీ మాట్లాడుతూ ఎన్‌ఎండిసి సామర్థ్యం పెంచడానికి విజిలెన్స్ వ్యవస్థను ఉపయోగించామని దీనివల్ల 100ఎంఎన్ టి లక్ష్యాన్ని చేరుకున్నామని ఆయనతెలిపారు. ఇది ఒక పెద్ద ముందడుగు అని ఆయన తెలిపారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్ మాట్లాడుతూ నైతిక విలువలు పెంపొందించేందుకు హైదరాబాద్, బైలదిలాజగదల్‌పూర్, నగార్‌నార్, పన్నా దోనిమలైలో 28 పాఠశాలలో 1800మంది విద్యార్థులకు అవగాహనకార్యక్రమాలు నిర్వహించాము. క్విజ్‌లు, పోటీలు స్లోగన్ రైటింగ్ వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించామని తెలిపారు,. వెయ్యి మంది విద్యార్థులకు మానస కోల్లాసమైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వాములు చేశామని తెలిపారు. భారతదేశపు ఐక్యత సమగ్రతకు పాటుపడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళి అర్పించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' థియేట్రికల్ రిలీజ్ సంక్రాంతికే..



విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ అద్భుతమైన హ్యాట్రిక్ కొలాబరేషన్ తర్వాత మోస్ట్ ఎవైటెడ్ వెంకీ అనిల్3 చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈ డైనమిక్ కాంబినేషన్ ఇప్పటికే రెండు పెద్ద హిట్‌లను అందించింది. బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో అనిల్ రావిపూడి ది స్పెషల్ రికార్డ్. అప్ కమింగ్ మూవీ ఫుల్ ఫ్లెడ్జ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇవ్వడంతో పాటు, యూనిక్ ట్రైయాంగిల్ క్రైమ్ నెరేటివ్‌ని అందిస్తుంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ టైటిల్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సంక్రాంతి రిలీజ్‌కి పర్ఫెక్ట్ మూవీ అనిపించింది. టైటిల్ డిజైన్‌లో రంగోలి, తుపాకీ ఎలిమెంట్స్ ఫెస్టివల్, సినిమా క్రైమ్ థీమ్‌లను సూచిస్తుంది. టైటిల్ ఫాంట్ ఎట్రాక్టివ్‌గా వుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో, వెంకటేష్ లుంగీ ధరించి, స్పోర్టింగ్ షేడ్స్, తుపాకీ పట్టుకుని సీరియస్‌గా పోజ్‌లో కనిపించారు. అతని ఆన్- స్క్రీన్ భార్య ఐశ్వర్య రాజేష్ సాంప్రదాయ లుక్‌లో, ఎక్స్ లవర్ మీనాక్షి చౌదరి మోడరన్ అవతార్‌లో ఉన్నారు. వెంకటేష్ లుక్ సాంప్రదాయ, స్టైలిష్ ఎలిమెంట్స్‌తో కట్టిపడేసింది. పోస్టర్‌లో వెంకటేష్ చరిష్మా అదిరిపోయింది. బ్యాక్‌గ్రౌండ్‌లో క్లూస్, ముఖ్యమైన తేదీలు, వార్తపత్రికల క్లిప్పింగ్‌లతో నిండిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ బోర్డు ఉంది. ఇది మూవీ ఆసక్తికరమైన కథాంశాన్ని సూచిస్తుంది. మొత్తం మీద, ఫస్ట్‌లుక్ పోస్టర్ క్యూరియాసిటీని రేకెత్తిస్తుంది. పోస్టర్ డిజైన్‌లో అనిల్ రావిపూడి మార్క్ ఆకట్టుకుంది. ఇప్పటికే డబ్బింగ్ పనులు జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియో గ్రఫీ చేస్తున్నారు. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నల గడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరిష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి. వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ-శేఖర్, డిజిటల్: హాష్ ట్యాగ్ మీడియా: మార్కెటింగ్: నాని.

# ప్రేక్షకుల ప్రశంసలే మాకు ఆనందం

'క' చిత్ర దర్శకులు సుజీత్, సందీప్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క' రీసెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద దీపావళి విజేతగా నిలిచింది. థ్రిల్లర్ సినిమాల్లో ఓ సరికొత్త ప్రయత్నంగా 'క' సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకుల్ని థ్రిల్ చేసేలా రూపొందించి దర్శకులుగా తొలి చిత్రంతోనే తమ ప్రతిభ నిరూపించుకున్నారు. సుజీత్, సందీప్. 'క' సినిమా సక్సెస్ పట్ల తమ సంతోషాన్ని లేటెస్ట్ ఇంటర్వ్యూలో పంచుకున్నారీ దర్శక సోదరులు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, 'క' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేక పోతున్నాం. ఇక్కడ విజయం సాధిస్తేనే మనుగడ అనుకున్నాం. అందుకే పట్టుదలగా సినిమా చేశాం. ప్రేక్షకులు మేము ఆశించిన ఫలితాన్ని ఇచ్చారు. ఈ దీపావళిని ఎంతో స్పెషల్‌గా చేశారు. మా కుటుంబ సభ్యుల సంతోషానికి హద్దు లేదు. కిరణ్ మమ్మల్ని సోదరుల్లా చూశారు. ప్రొడక్షన్ నుంచి ప్రతి విషయం ఆయన దగ్గరుండి చూసుకున్నారు. మాదాకా ఏ ఒత్తిడి రానీయలేదు. 'క' సినిమా కథను పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో చెబితే మరింత ఎగ్జైటింగ్ ఉంటుందని అనిపించింది. ఎందుకంటే ఇప్పుడు మన జీవితాల్లో ప్రైవసీ లేదు. సోషల్ మీడియాలో ప్రతి విషయం తెలుస్తోంది. కానీ ఒకప్పుడు ఉత్తరాల ద్వారా తప్ప మరొకరి జీవితాల్లో ఏం జరుగుతోందో తెలుసుకునే వీలు లేదు. అందుకే హీరోకు పోస్ట్ మ్యాన్ క్యారెక్టర్ డిజైన్ చేశాం. కొన్ని ప్రత్యేకతలు ఉండేలా కృష్ణగిరి అనే ఊరిని తీసుకున్నాం. మధ్యాహ్నమే చీకటి పడటం అనేది తెలంగాణలో ఒకఊరిలో జరుగుతుందని చదివాను. ఆ పాయింట్‌ను కృష్ణగిరికి అడాప్ట్ చేశాం. ఈ బ్యాక్ డ్రాప్‌లో మేము అనుకున్న అంశాలు మరింత ఎగ్జైటింగ్‌గా మారాయి. క్లైమాక్స్ నుంచి కథను సిద్ధం చేసుకుని వాటికి ఒక్కోపాయింట్ జస్టిఫికేషన్ ఇస్తూ స్క్రిప్ట్ చేశాం. మా మూవీకి సామ్ సీఎస్ ఇచ్చిన మ్యూజిక్ పెద్ద ప్లస్ పాయింట్ అయ్యింది. సినిమా మొత్తం బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక సౌండ్ క్రియేట్ చేశారాయన. ఇకపై మేము చేసిన సినిమాలు కూడా స్ట్రాంగ్ కంటెంట్‌తోనే యూనిక్ స్టోరీస్‌తో ఇంటర్నేషనల్ రేంజ్ ఐడియాస్ ఉన్న సినిమాలు చేస్తాం. 'క' సినిమాకు పీక్వెల్ చేసే ఆలోచన ఉంది. కృష్ణగిరి ఊరు నేపథ్యం ఏంటి ఆ ఊరిలోని ప్రత్యేకతలకు కారణాలు ఏంటి అనే అంశాలు క ప్రీక్వెల్‌లో చూస్తారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, 'క' సినిమా ప్రేక్షలకు ఇచ్చిన విజయం ఎంతో సంతృప్తి ని, సంతోషాన్ని ఇస్తోంది. సోషల్ మీడియాలో ఎక్కడైనా మా సినిమా గురించి నెగిటివ్‌గా వస్తే ప్రేక్షకులే వాటికి సమా ధానాలు ఇస్తున్నారు. నేను సుజీత్ తరచూ అనుకునే వాళ్లం. 'క' సినిమా స్క్రిప్ట్ వర్క్ సుజీత్ చేశాడు. నేను మిగతా ఎగ్జిక్యూషన్ చూసుకున్నాను. 'క' సక్సెస్ సందర్భంగా ప్రేక్షకులతో పాటు హీరో కిరణ్‌కి, మా ప్రొడ్యూసర్ గోపికి, డిస్ట్రిబ్యూటర్ వంశీకి థాంక్స్ చెబుతున్నాం. ఏ కథకైనా ప్రిమైజ్ ముఖ్యం. క సినిమాకు మేము చేసింది అదే. సాధారణంగా ఏ కథైనా ఫలానా ఏ,బీ,సీ ఆడియెన్స్‌కు నచ్చుతుందని విభజించుకుంటాం. క సినిమా మల్టీప్లెక్స్ ఆడియెన్స్ కన్నా ఎక్కువగా సినిమాను ఇష్టపడుతున్నారు. కిరణ్ మమ్మల్ని బ్రదర్స్‌లా చూసుకుని సపోర్ట్ చేశారు. ఆయన వల్లే ఇంత ఘన విజయం మాకు సాధ్యమైంది. డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మా ప్రాజెక్ట్‌లోకి వచ్చినప్పుడే మాకు ఎంతో నమ్మకం కలిగింది. ఆయన చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. ఇది తెలుగులోనే కాదే ఏ భాషలోనైనా మంచి విజయం సాధిస్తుందని అన్నారు. 'క' సినిమాకు ప్రేక్షకులదగ్గర నుంచి వస్తున్న రెస్పాన్స్ ఎక్కువ సంతోషాన్నిస్తోంది.




# 15న 'కుబేర' టీజర్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్ కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. ప్రొడక్షన్ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రం సాంగ్ షూట్‌తో పూర్తవుతోంది. ఏకకాలంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్‌లుక్ పోస్టర్స్, గ్లింప్స్ చాలా బజ్ క్రియేట్ చేశాయి. ధనుష్, నాగార్జున, రష్మికమందన్ వరల్డ్స్ ని చూపించే ఫాసినేటింగ్ పోస్టర్ ద్వారా మేకర్స్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగార్జున కూల్, కాన్ఫిడెంట్, వెల్త్‌తో కనిపించారు. ధనుష్ పేదరికంలో బలాన్ని చూపుతో కనిపించారు. మురికి వాడల్లో ఆడుకుంటున్న పిల్లల మధ్య రష్మిక కఠినమైన వాస్తవాలను రిఫ్లెక్ట్ చేస్తూ కనిపించారు. పోస్టర్ సూచించినట్లుగా, శేఖర్ కమ్ముల కుబేర యూనిక్ అండ్ ఇంట్రస్టింగ్ కాన్సెప్ట్‌ను ఎక్స్ ప్లోర్ చేస్తుంది. పాత్రలు, వారి నేపథ్యాలను లోతుగా ప్రెజెంట్ చేసే టీజర్ నవంబర్ 15న విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కురామ్ మోహన్ రావు హై బడ్జెట్, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్ తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో రూపొందిస్తున్నారు.



# పాన్ ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్ ప్రభాస్

ప్రాంతీయ సినిమా హద్దులు దాటి పాన్ ఇండియా రేంజ్‌కు వెళ్లిన స్టార్‌హీరోస్ చాలా కొద్దిమందే కనిపిస్తారు. తన బ్లాక్ బస్టర్ సినిమాలు, రికార్డు బాక్సాఫీస్ వసూళ్లతో వారిలో ముందు నిలుస్తున్నారు. రెబెల్ స్టార్ ప్రభాస్. బాహుబలి సినిమాతో మొదలైన ప్రభాస్ పాన్ ఇండియా జర్నీ రీసెంట్‌గా కల్కితో దిగ్విజయంగా కొనసాగుతోంది.



థియేట్రికల్, డిజిటల్, శాటిలైట్, ఓవర్సీస్ బిజినెస్.. ఇలా ఏ విషయంలో చూసిన ప్రభాస్ మరే స్టార్ హీరో అందుకోలేనంత స్థాయికి చేరుకున్నారు. ప్రభాస్ సినిమాలు బాలీవుడ్ స్టార్‌తో పోటీ పడేంతగా నార్త్‌లో కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ఆయన స్క్రీన్‌ప్రెజెన్స్, ఛరిష్మా ఉత్తరాది ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. అందుకే బాలీవుడ్‌లో తన సినిమాలతో బాక్సాఫీస్ రికార్డులు క్రియేట్ చేస్తున్నారు ప్రభాస్. తమిళ, మలయాళ, కన్నడలోనూ స్థానిక స్టార్ హీరోలతో ప్రభాస్ సినిమాలు పోటీపడడం నిజమైన పాన్ ఇండియా ట్రెండ్ నిదర్శనంగా నిలుస్తోంది. ఓవర్సీస్‌లోనూ ప్రభాస్ ఆకర్షణకు తిరుగులేదు. ఆయన సలార్, కల్కి సినిమాలు ఓవర్సీస్‌లో వసూళ్ల చరిత్ర సృష్టించాయి. డిజిటల్ మార్కెట్‌లో హిందీ, రీజనల్‌గా హక్కుల్ని తీసుకునే ట్రెండ్ ప్రభాస్ సినిమాలతో మరింతగా పెరిగింది. సలార్ హిందీ వెర్షన్ హాట్ స్టార్ తీసుకోగా, రీజనల్ లాంగ్వేజ్‌లు నెట్ ఫిక్స్ దక్కించుకుంది. కల్కి సినిమా రైట్స్ నెట్ ఫ్లిక్స్ తీసుకోగా, ప్రైమ్ వీడియో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ రైట్స్ కొనుగోలు చేసింది. ఇలా థియేట్రికల్, ఓటీటీ, ఇతర బిజినెస్‌ల ద్వారా ప్రభాస్ సినిమాలు నిర్మాణ వ్యయాన్ని ఎన్నో రెట్ల లాభాలు ఆర్జిస్తున్నాయి. నిర్మాతలకుప్రభాస్ సినిమాలు బెస్ట్ రిటర్న్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ తీసుకొస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం తన ఫ్రాంఛైజీ సినిమాలతో భారీ పాన్ వరల్డ్‌లైనప్ చేసుకున్నారు. ఆయన సలార్2, కల్కి2, స్పిరిట్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్నాయి.




# 'బ్లాక్ మ్యాజిక్' మూవీ టైటిల్

ఏ2బీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో 'బ్లాక్ మ్యాజిక్' చిత్రాన్ని ప్రకటించారు అభిరుచి గల రజత్‌రావు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. ప్రముఖ మలయాళ దర్శకులు సురేష్ ఉన్నితన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రేమిస్తే' భరత్ హీరోగా నటిస్తున్నారు. లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సీనియర్ నటులు లాలూ, అజ్మల్ అమీర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ కుమార్ కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. జెమిన్ జామ్ అయ్యనాథ్ సినిమాటోగ్రాఫర్. బిజిబాల్, ఆర్ సోమశేఖరన్, విష్ణు మోహన్‌సితార సంగీతం అందిస్తుండగా, గోపీ సుందర్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రజత్‌రావు మాట్లాడుతూ, 'ఇప్పటికే ఈ చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. డిసెంబర్‌లో సినిమా రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నాం అని చెప్పారు. దర్శకులు సురేష్ ఉన్నితన్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో అద్భుతమైన ట్విస్ట్‌లు ఉంటాయి. థియేటర్స్‌లో ప్రేక్షకులు థ్రిల్ ఫీల్ అయ్యే సన్నివేశాలు చిత్రీకరించాం అని అన్నారు. చిత్రం: బ్లాక్ మ్యాజిక్, నటీనటులు: 'ప్రేమిస్తే' భరత్, లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్, లాల్, అజ్మల్ అమీర్ తదితరులు. బ్యానర్: ఏ2బీ ప్రొడక్షన్, నిర్మాత: రజత్‌రావు, దర్శకుడు: సురేష్ ఉన్నితన్, కథ, స్క్రీన్‌ప్లే: సురేష్ ఉన్నితన్, కథ, స్క్రీన్‌ప్లే: శ్రీకుమార్ ఆర్యూటీ: సినిమా టోగ్రాఫర్: జామ్ అయ్యనాథ్, సంగీతం: బిజిబాల్, ఆర్ సోమశేఖరన్, విష్ణుమోహన్ సితార, నేపథ్య సంగీతం: గోపీ సుందర్ తదితరులు.



# 'లక్కీ భాస్కర్' సక్సెస్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

'మహానటి', 'సీతారామం' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన హ్యాట్రిక్ చిత్రం 'లక్కీభాస్కర్' ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. జి.వి ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళికానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. ఈ సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న నిర్మాతలు, అక్టోబరు 30వ తేదీ సాయంత్రం నుంచేప్రీమియర్ షోలు ప్రదర్శించారు. నిర్మాతల నమ్మకం నిజమై మొదటి షో నుంచే ఈ సినిమాకి పాజిటివ్ టాక్ లభించింది. షో షోకి వసూళ్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'సోషల్ మీడియాలో ఎక్కడా సినిమా గురించి ఒక్క నెగిటివ్ కామెంట్ కూడా కనిపించలేదు. అంతలా సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. అందుకే ప్రేక్షకులకు థాంక్స్ చెప్పడం కోసం మీడియా ముందుకి వచ్చాము. థాంక్స్ అనేది చాలా చిన్నమాట. సినిమా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమకు మాటల్లో చెప్పలేనంత సంతోషం కలుగుతోంది. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. అన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి, 'నాగవంశీ ఈ సినిమా మీద ఎంతో నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదలకు ముందే వంశీ చెప్పారు. సినిమాకి ఎక్కడైనా నెగటివ్ కామెంట్ వస్తే అడగండని. అయితే ఈ స్థాయి స్పందన లభిస్తుందని నేను కూడా ఊహించలేదు. నటుడు రాజ్ కుమార్ కశిరెడ్డి మాట్లాడుతూ, 'దుల్కర్ సల్మాన్ గారి స్నేహితుడి పాత్ర కోసం వెంకీ గారు నన్ను తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కసిరెడ్డి కొత్తగా కనిపించాడు అని అందరూ చెబుతుంటే సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మీడియా నుంచి ఎదురైన పలు ఆసక్తికర ప్రశ్నలకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి సమాధానమిచ్చారు. దర్శకుడు వెంకీ అట్లూరి బ్యాంకింగ్ నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. ప్రేమకథలు చేసే నేను, కాస్త భిన్నంగా సందేశాత్మక సినిమా చేద్దామని 'సార్' కథ రాసుకోవడం జరిగింది. ఈసారి ఇంకా విభిన్నంగా ఏదైనా చేద్దామనుకున్నాను. ఆ ఆలోచన నుంచే 'లక్కీ భాస్కర్' కథ పుట్టింది. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల నుంచి కూడా ఈ సినిమాకి ఆదరణ లభిస్తోంది. ఇంకో ఆశ్యర్యకర విషయమేంటంటే ఇందులో ఫైట్లు లేనప్పటికీ మాస్ ప్రేక్షకులు ఈ సినిమా నచ్చిందని చెబుతున్నారు. బ్యాంకింగ్, షేర్స్ గురించి కొంత రీసెర్చ్ చేశాను. మా నాన్న స్నేహితుడు కుటుంబరావుకి వీటిపై అవగాహన ఉంది. ఆయనతో కలిసి కొన్ని రోజులు ట్రావెల్ చేసి వాటికి సంబంధించిన విషయాలను తెలుసుకొని కథలో పొందుపరిచాను. సంభాషణలకు మంచి పేరు వస్తుండటం సంతోషంగా ఉంది. మణిరత్నం గారు, త్రివిక్రమ్ గారి స్ఫూర్తితోనే నేను సినీ పరిశ్రమలోకి వచ్చాను. దుల్కర్ గారు స్టార్ అయినప్పటికీ ఒక వ్యక్తి కాళ్లు పట్టుకునే సన్నివేశం చేయడానికి ఏమాత్రం వెనుకాడలేదు. ఇప్పుడు ఆ సన్నివేశానికి అంత మంచి పేరు రావడానికి కారణమే ఆయనే. నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలుగులో కొత్త జానర్ సినిమా చేశాము. ప్రేక్షకుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. మొదటి రోజు కలెక్షన్లు చాలా బాగా వచ్చాయి. విడుదలకు ముందే 'లక్కీ భాస్కర్'కి నెగటివ్ రివ్యూలు రావని నేను నమ్మకం వ్యక్తం చేశాను. ఇప్పుడు ఆ నమ్మకం నిజమైనందుకు సంతోషంగా ఉంది. 'రాజవారు రాణిగారు' సినిమాలో కశిరెడ్డి నటన, డైలాగ్ డెలివరీ నచ్చింది. అప్పటి నుంచే అతనికి మా బ్యానర్‌లో అవకాశం ఇవ్వాలని అనుకన్నాము. లక్కీభాస్కర్ రూపంలో అది కుదిరింది.



# ఆకట్టుకుంటున్న 'జితేందర్ రెడ్డి' ట్రైలర్

రాకేశ్ వర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి, ఉయ్యాలా జంపాల, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇటీవలే విడుదలై అందరినీ ఆకట్టుకుంది. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునే అంశాలతో ఉండగా, ప్రధాన పాత్రలు పోషించిన రాకేష్ పర్ఫార్మెన్స్ హైలైట్‌గా నిలిచింది. నిజ జీవిత ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అన్ని సన్నివేశాలను చక్కగా చిత్రీకరించారు. కాలేజీ రోజుల నుంచే ప్రజా సమస్య కోసం పోరాడుతూ దేశం కోసం ధర్మం కోసం నక్సలైట్లతో జితేందర్ రెడ్డి చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో చూపించారు. అంతే కాకుండా, ఆ తర్వాత అతను రాజకీయాల్లోకి రావడం, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్‌తో మాట్లాడటం ట్రైలర్‌లో చూపించారు. యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో డైలాగ్స్ ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. చక్కని కెమెరా వర్క్‌కి నేపథ్య సంగీతం కూడా తోడవడం కలిసొచ్చే అంశం. టెక్నికల్‌గా ఈ సినిమా అన్ని విభాగాల్లో హైలైట్‌గా నిలిచింది. రాకేష్ ఇప్పటి వరకు పోషించిన అన్ని పాత్రల్లోకి ఇది చాలా డిఫరెంట్ అని తెలుస్తుంది. ఈ చిత్రం కోసం తన ఫిజికల్ ట్రాన్స్ ఫర్‌మేషన్ కూడా మెచ్చుకొనే విధంగా ఉంది. 1980 కాలంలో జగిత్యాల చుట్టూ పక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'జితేందర్ రెడ్డి'. ముదురుగంటి క్రియేషన్స్‌పై ముదురుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. జితేందర్ రెడ్డి సినిమాకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాటికే విడుదలైన సినిమా టీజర్, గ్లిమ్స్, మూడు పాటలు ప్రేక్షకులని అమితంగా ఆకట్టుకున్నాయి. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కడం ఆసక్తికర అంశం. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా వైశాలిరాజ్, రియాసుమన్, ఛత్రపతిశేఖర్, సుబ్బరాజు, రవి ప్రకాష్.. పలువురు ముఖ్య పాత్రలు పోషించారు. సాంకేతిక నిపుణులు: దర్శకుడు: విరించి వర్మ, నిర్మాత: ముదురు గంటి రవీందర్ రెడ్డి, సహ నిర్మాత: ఉమ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాణిశ్రీ పొడుగు, ఛాయా గ్రాహకులు: వీ ఎస్ జ్ఞానశేఖర్, సంగీత దర్శకులు: గోపీసుందర్, ఎడిటర్: రామకృష్ణ అర్రం, పీఆర్: మధు విఆర్.



# ఏ బాధ్యతైనా మహిళలు సిద్ధంగా ఉండాలి!



ఆడపిల్లలకు చదువెందుకని ప్రశ్నించే రోజులవి. ఆమెను కూడా పదో తరగతి తర్వాత ఇంట్లో వాళ్లు చదువు మానేయమన్నారు. కానీ, పంతంతో భోజనం మానేసి మరీ అమ్మానాన్నలను చదువుకుంటానని ఒప్పించింది. అయినా, మంచి సంబంధమని ఇంటర్ చదువు తుండగానే ఆమెకు పెళ్లి చేశారు పెద్దవాళ్లు. అలాంటి పరిస్థితుల్లో తిరిగి చదువు కొనసాగించడమే కాదు, చదువుకున్న కళాశాలలకే ప్రిన్సిపల్ అయ్యారామె. తాజాగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని డా. బిఆర్ అంబేడ్కర్ న్యాయకళాశాలలో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన డా.కె.సీతామాణిక్యం స్ఫూర్తి తెలుసుకుందాం..

ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందంటారు. కానీ నా విజయం వెనుక మావారున్నారు. రావులపాలెం పక్కన ఊబలంక అనే చిన్న పల్లెటూరు మాది. అమ్మ బుల్లి వెంకాయమ్మ, నాన్న పేర్రెడ్డి, వారికిఎనిమిది మంది సంతానం. నేను ఏడోదాన్ని. నా చిన్నప్పుడే రాజమండ్రిలో స్థిరపడ్డాం. అమ్మానాన్నలు నన్ను అల్లారుముద్దుగా పెంచారు. అయితే, అప్పట్లో అమ్మాయిల చదువుకు అంతగా ప్రాధాన్యం ఇచ్చేవారు కాదు. మంచి సంబంధమని 17 ఏళ్ల వయసులో విశాఖకు చెందిన తమ్మిరెడ్డితో నాకు వివాహం జరిపించారు. ఇంటర్ చదువుతుండగానే పెళ్లంటే ఇక నేను ఇంటికి పరిమితమవ్వాల్సిదే అనుకున్నా. కానీ పెళ్లి చూపుల్లో చదువుకుంటావా? అని ఆయన అడగడంతో నా సంతోషానికి అవధుల్లేవు. అలా మావారి సహకారంతో ప్రైవేటుగా డిగ్రీ చదివా. ఇంటి పనులన్నీ పూర్తయ్యాక రాత్రి 10 గంటలకు పుస్తకం తీసేదాన్ని మళ్లీ ఉదయాన్నే లేచి ఇంటి పనులు ప్రారంభించేదాన్ని. అలా ఎంఎ హిస్టరీ, బ్యాచిలర్ ఆఫ్ లా, ఎంఎ ఇంగ్లీష్ చేశా. తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ లా (ఎల్ఎల్ఎం) పూర్తి చేశా. 2006లో సైబర్ నేరాలపై ఒడిశాలోని బ్రహ్మపుర విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డీ పట్టానూ పొందా. 2014లో ఎల్ఎల్‌డి (పోస్ట్ డాక్టోరల్ ఇన్ లా) పూర్తిచేశా. ఎపి నుంచి ఆ డిగ్రీ పొందిన తొలివ్యక్తిని నేనే. నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ఎల్ఎల్‌డి పట్టా అందుకోవడం నేనెప్పటికీ మర్చిపోలేదు.

**ఆ స్టూడియోలో చూసి...** నిజానికి మెదట్లో నాకు న్యాయవిద్యపై అంతగా అవగాహన లేదు. డిగ్రీ చదువుతున్న సమయంలో పద్మాలయా స్టూడియో సందర్శనకు వెళ్లాం. అక్కడ ఓ కోర్టు సన్నివేశానికి సంబంధించిన సెట్ వేశారు. మావారు నన్ను జడ్జి కుర్చీలో కూర్చోబెట్టి ఫొటో తీశారు. అది ఒక రకంగా నన్ను ఉత్సాహపరిచింది. అలా జడ్జి కావాలని న్యాయవిద్యలోకి ప్రవేశించా. అయితే, ఎల్ఎల్ఎమ్ చదువుతున్న సమయంలో అప్పటి ప్రొఫెసర్ల బోధన తీరు నన్ను ఆకట్టుకుంది. దాంతో ప్రొఫెసర్‌గా మారితే ఎక్కువ మంది న్యాయమూర్తులను తీర్చిదిద్దగలనని భావించి బోధన వైపు అడుగులేశా. 2006లో ఏయూ న్యాయ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరిన నేను, తర్వాత అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా, తాజాగా ప్రిన్సిపల్‌గానూ బాధ్యతలు చేపట్టా. బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ మాదిరిగా, తాజాగా ప్రిన్సిపల్‌గానూ బాధ్యతలు చేపట్టా. బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ మాదిరిగా మా కాలేజీలో లీగల్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ (ఎల్‌పివో) నిర్వహిస్తున్నాం. దాని ద్వారా విదేశాలకు న్యాయపరమైన సేవలు అందించొచ్చు. నేను ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌గా ఉన్న సమయంలో న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఓ న్యాయసేవల కంపెనీలో 40 మంది విద్యార్థులకు ఉద్యోగాలొచ్చాయి. విద్యార్థులకు సాంకేతికతతో ముడిపడిన అంశాలనే పరిశోధనకు ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నా. సైబర్ నేరాలు పెరుగుతోన్న నేపథ్యంలో సెంటర్ ఫర్ సైబర్ లా' ఏర్పాటుచేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నా. దీనిద్వారా సైబర్ నేరాలపై అవగాహన పెంచడంతోపాటు డిప్లొమా కోర్సులు, కాన్ఫరెన్సుల నిర్వహణ, వాటి ద్వారాచట్టాల్లో అవసరమైన సవరణలకు సలహాలు ఇవ్వొచ్చు. 2022 ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారం (జాతీయ అవార్డు), 2023లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నా ఇప్పటి వరకూ నా పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నళ్లలో 120కు పైగా ప్రచురితతమయ్యాయి. నాలుగు పరిశోధనా పత్రాలకు పేటెంట్లు దక్కడం ఆనందంగా ఉంది. ఎందరో గొప్ప జడ్జిలనూ, న్యాయవాదులనూ అందించిన ఈ కళాశాలను, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల సరసన చేర్చాలన్నదే నా లక్ష్యం. ఇల్లు, పని ప్రదేశాల్లో ఎక్కడైనా సరే కొత్త బాధ్యతలు తీసుకోవడానికి మహిళలు సిద్ధంగా ఉండాలి. పని చేసుకుంటూ వెళ్తుంటే ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. నేపథ్యమేదైనా పట్టుదలతో అనుకున్నది సాధించుకోవచ్చు. □

# అంతర్జాతీయ బ్రెయిన్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలిగా..



మానవ శరీరానికి యజమాని మెదడే.. దాని ఆదేశాల ప్రకారమే అవయవాలన్నీ పనిచేస్తాయి. ఈ సమన్వయం వెనకున్న రహస్యాన్ని ఛేదించాలనే తపనే.. శుభా టోలేను న్యూరో సైంటిస్ట్‌గా మార్చింది. ఆమె తన విశేషమైన పరిశోధనలతో మెదడు, నరాల సమస్యలకు ఆధునాతన పరిష్కారాలెన్నో చూపించారు. ఈ కృషి తాజాగా అంతర్జాతీయ బ్రెయిన్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐబిఆర్ఓ) అధ్యక్షురాలిగా ఎంపికయ్యేలా చేసింది.

ఐబిఆర్ఓ 57 దేశాలకు చెందిన 69 సైంటిఫిక్ సొసైటీలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ సంస్థకు అద్యక్షురాలిగా శుభ డిసెంబరు 31, 2028వరకూ పదవిలో ఉంటారు. అభివృద్ధి చెందుతోన్న దేశం నుంచి మొదటిసారి ఈ పదవిని అందుకుని గుర్తింపు సాధించారామె. మెదడు ఒక సంక్లిష్టమైన పజిల్ దాని నిర్మాణం అందరి లోనూ ఇంచుమించు ఒకేలా ఉన్నా.. ఆలోచనలు, అభిప్రాయాలు, భావాలు, భావోద్వేగాలు. మాత్రం వేర్వేరుగా ఉంటాయి. ఇదే నాకు మెదడు రహస్యాలు తెలుసుకోవాలన్న ఆసక్తిని పెంచిన, న్యూరోసైంటిస్ట్‌గా కెరియర్‌ని ఎంచుకునేలా చేసింది అంటారు శుభ.

**మెచ్చే మెంటార్‌గా.....** శుభా టోలేది ముంబయి. తల్లి అరుణ ఆక్యుపేషనల్ థెరపిస్ట్. తండ్రి పద్మాకర్ టోలే కేంద్ర ప్రభుత్వ సంస్థకు డైరెక్టర్. శుభ ముంబయిలోని సెంయింట్ జేవియర్స్ కాలేజ్‌లో బిఎసీల్స్-బయోకెమిస్ట్రీ చేశారు. అమెరికాలో ఎంఎస్సీ, పిహెచ్‌డిలను పూర్తిచేశారు. బయోమార్కర్స్ శుభ పరిశోధనాంశం యూనివర్సిటీ ఆఫ్ షికాగోలో పోస్ట్ డాక్టారల్ పరిశోధన చేశారు. అదే తనని న్యూరోసైన్స్ రంగంలో భవిష్యత్తును ఊహించుకునేలా చేసిందంటారు. శుభ. 1999లో ఇండియాకు తిరిగి వచ్చి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లో చేరారు. గ్రాడ్యుయేట్ స్టడీస్ డీన్‌గా తర్వాతి తరం శాస్త్రవేత్తలు ఎందరినో తీర్చిదిద్దారు. సైన్స్ చాలామందికి కొరకుడు పడని జడ పదార్థాం. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు రావాలంటే.. విద్యార్థులకు ఈ రంగంపై ఆసక్తి పెంచడం చాలా అవసరం అంటారు శుభ. పోస్ట్ డాక్టోరల్, రిసెర్చ్‌లను ప్రోత్సహిస్తూ.. విద్యార్థులు మెచ్చే మెంటార్‌గా పేరు తెచ్చుకున్నారు.

**సమస్యలపై సమరం...** శుభ ఓ పక్క మెదడుపై పరిశోధనలు చేస్తూనే, మరోవైపు భారతీయన సైన్స్ అభివృద్ధికీ ఆటంకంగా మారిన సమస్యలపైనా యుద్ధం ప్రకటించారు. ముఖ్యంగా స్టెమ్ రంగాల్లో మహిళల ఎదుగుదలను నియంత్రిస్తున్న విషయాలకు కల్పించారు. ప్రసూతి సెలవుల్లోన ఉన్న పోస్ట్‌డాక్టోరల్ పరిశోధకురాళ్లకు టెక్నికల్ సపోర్ట్ ఇప్పించారు. సైన్స్ పరిశోధనల్లో మునిగి తేలేవారు. వ్యక్తిగత జీవితాన్నీ సృజనాత్మక అభిరుచుల్నీ వదిలేస్తారని అందరూ అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. నాకెంతో ఇష్టమైన కథక్ ప్రదర్శనలు ఇప్పటికీ ఇస్తుంటా. ఓ పక్క ఇంటినీ పిల్లల్నీ చూసుకుంటూ, మరోవైపు ల్యాబ్ పనులు నిర్వర్తిస్తూ, ఇంకోవైపు వివిధ సంస్థల్లో పలు హోదాల్లో బాధ్యతల్ని నిర్వహించడం కత్తిమీద సామే. ప్రతి ఒక్కరికీ ఉన్నట్లే నాకూ రోజుకి 24 గంటలే. అందుకే, ప్రతి పనికీ మధ్య సన్నని గీత గీసుకుంటూ. ఎప్పటికప్పుడు పనిని షెడ్యూల్ చేసుకుంటా. ఈ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ నా జీవనశైలికి సరిపోతుంది అంఆరామె. మెదడులోని స్పందనల కేంద్రాలు, జన్యువుల పనితీరు మీద ప్రత్యేక దృష్టి సారించినందుకు ఇన్నొవేషన్ ఇన్ న్యూరో సూన్స్ నేషనల్ ఉమన్ బయో సైంటిస్ట్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు శుభను వరించాయి. ఆమె భర్త సందీప్ త్రివేది కూడా శాస్త్రవేత్తే. వారికి ఇద్దరు పిల్లలు. కీలక పరిశోధనలెన్నో.. జన్యుపరమైన లోపాలు మెదడుని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవాలంటే మొదట మెదడుని నియంత్రించే జన్యువులను అర్థం చేసుకోవాలి. అంటారు శుభ. మెదడు అభివృద్ధి, పనితీరుపై ఆమె విశేష పరిశోధనలు చేశారు. క్షీరదాల్లోని నాడీవ్యవస్థపైన చేసిన అధ్యయనంలో మెదడులోని కార్టెక్స్, హిప్పోక్యాంపస్ అమిగ్దల డెవలప్‌మెంట్‌ని నియంత్రించే మాస్టర్ రెగ్యులేటర్ జన్యువును కనుగొన్నారు. ఫలితంగా ఆటిజం, మూర్ఛ వంటివాటికి కారనాలు తెలుసుకోగలిగారు. అలానే తెలివి తేటలకు కారణమయ్యే నియో కార్టెక్స్ డెవలప్‌మెంట్‌ని అర్థం చేసుకోగలిగారు. మెదడులో హిప్పోక్యాంపస్ రూపుదిద్దుకోవడానికి కారణమైన ఆర్గనైజర్, న్యూరాన్లు, గ్లియాన్లు, కణాల పనితీరుకి సంబంధించిన రెగ్యులేటర్‌తో పాటు మరెన్నో మెదడుకు సంబంధించిన అంశాలను పనితీరుకి సంబంధించిన రెగ్యులేటర్‌తో పాటు మరెన్నో మెదడుకు సంబంధించిన అంశాలను కనుగొన్నారు. ఈ ఆవిష్కరణలు మరిన్ని న్యూరాలజీ పరిశోధనలకు బాటలు వేశాయి. □

# ఇక చాలు అనిపిస్తోంటే..

కొద్ది దూరం నడిచినా.. వ్యాయామాలు చేసినా ' ఈరోజుకి ఇక చాల్లే' అనిపిస్తోందా? ఉదయాన్నే మనికి ఇంటి పనులు ఎదురు చూస్తుంటాయి. అందుకే లేవగానే గబగబా చేసేస్తుంటాం. పైగా ఖాళీ కడుపు.. నీరసం మామూలే. అలా సగం సగం చేస్తేనేమో ఫలితం ఉండదు కాబట్టి.. వీటిని తాగి చేయండి.



★ గ్రీన్ టీ. దీనిలో తక్కువ మొత్తంలో కెఫీన్, ఎక్కువ పరిమాణంలో యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి ఉత్తేజానినన అందించడమే కాదు.. మెటబాలిజాన్నీ మెరుగుపరుస్తాయి. ★. రెండు క్యారెట్లు, సగం బీట్‌రూట్ ముక్క కలిపి జ్యూస్ చేసుకొని తాగండి. దీన్నుంచి ఎ,సి విటమిన్లు, ఫొలేట్, పొటాషియం పుష్కలంగా అందుతాయి. వీటిల్లోని నైట్రేట్లు కండరాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, కావాల్సిన శక్తినిస్తాయి. కెలోరీలు తక్కువ కాబట్టి, బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యఛాయలను తగ్గించడమే కాదు. చర్య ఆరోగ్యాన్నీ సంరక్షిస్తాయి. ★. ఉదయాన్నే తీసుకుంటే జలుబు అనుకుంటాం కానీ.. కొబ్బరినీళ్లు చేసే మేలెంతో వీటిల్లో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తినిస్తాయి. మధ్యస్థ రకమైన వ్యాయామాలు చేసే ముందు ఈ నీటిని తీసుకుంటే చాలామంచిది. ★. నీళ్లలో నిమ్మరసం, కాస్త తేనె కలుపుకొని తాగి చూడండి. శరీరానికి తాజా అనుభూతితో పాటు ఉత్తేజమూ కలుగుతుంది. బరువు తగ్గడంలో సాయ పడటమే కాదు. నిమ్మ లోని విటమిన్- సి రోగనిరోధక తనూ పెంచు తుంది. □

## చెలి చిట్కా

వామును బుగ్గనపెట్టుకుని నమిలి చప్పరిస్తూ రసాన్ని మింగితే గొంతులో నొప్పి గొంతులో గురగుర శబ్దాలు తగ్గుతాయి. □

# గర్వించకు మనసా!



'అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమిమీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను, అట్టి వాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (యిర్మీయా 9:24). కొందరు తమ తెలివితేటల్ని బట్టి, మరికొందరు తమ ఆస్తిఅంతస్తులనుబట్టి, ఇంకొందరు హోదాను బట్టి అతిశయిస్తుంటారు. నిజమే తమకు అన్ని కలిగినప్పుడు వాటి విషయంలో గర్విస్తుంటారు. సమాజంలో తామే గొప్పవారంగా భావిస్తుంటారు. కానీ భూమిపై కృపను చూపిస్తూ, నీతిన్యాయాలను జరిగించే దేవుడిని బట్టి మనం అతిశయించాలని దేవుడి కోరిక. అసలు దేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకోవడమే గొప్ప ధన్యత. ఇలాంటి దేవుడిని మనం ఆరాధిస్తూ, ఆయన నీతిలో జీవించడం బట్టి దేవుడు సంతోషించేవాడుగా ఉన్నాడు. కానీ మనం చాలాసార్లు మనకున్న తలాంతులను బట్టి అతిశయించేవారంగా, ఇతరులను తృణీకరించేవారంగా ఉంటాం. మన నీతిక్రియలు మురికిపేలికలు వంటివి. అయినా ఆ మురికిలోనే మునిగితేలిపోతుంటాం. దేవుడిని పరిశీలించం. ఆయన గుణగణాలను ధ్యానించం. అవును మనల్ని మనం చూసుకుంటే ఎలాంటి మార్పు ఉండదు. కానీ దేవుడి నీతిలో, న్యాయంలో నిత్యం మనల్ని మనం పరిశీలించుకుంటే, దేవుడి భక్తిలో వృద్ధి చెందగలం. ఎంతైనా మనల్ని మనం తగ్గించుకుంటాం. అతిశయించే మనసుభావనకు ఏమాత్రం చోటు ఇవ్వం. నిత్యం దేవుడిని క్షమాపణలు వేడుకుంటూ, మంచి విశ్వాసంలో జీవించగలం. అందుకే మన కన్నులు ఎప్పుడూ దేవుడిపై ఉంచాలి. మనసులో ఆయనను ఆరాధిస్తూ ఉండాలి. ఇలాంటివారి విషయంలో దేవుడు సంతోషిస్తాడు. ఈవిధంగా జీవిస్తూ, మనమూ అన్ని విషయాల్లో వృద్ధి చెందుదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచిగా పండ్ల పచ్చళ్లు

దోర వెక్కాయకి కాసింత జీలకర్ర ఇనినన పచ్చి మిరపకాయలు చేర్చి రోట్లో దంచితే.. నోరూరకుండా ఉంటుందా? పైనాపిల్‌ని ముక్కలుగా కోసి ఎవరైనా తింటారు. అదే ఎండుమిర్చి వేసి పచ్చడి చేసి చూడండి. ఇన్ని రోజులూ ఇకఎందుకు తినలేదా అనిపిస్తుంది. ఇవే కాదు పండ్లతో చేసే పచ్చళ్లు ఇంకా బోలెడు ఉన్నాయి. అందులో ఇకో కొన్ని ..

## వెలక్కాయ రోటి పచ్చడి

**కావాల్సినవి :** పచ్చి వెలక్కాయ-ఒకటి, జీలకర్ర-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతి గింజలు-నాలుగు, పచ్చిమిర్చి-రెండు, ఎండు మిరపకాయలు-నాలుగు, ఇంగువ-పావుచెంచా, ఉప్పు-తగినంత, బెల్లం-కొద్దిగా (నచ్చితే), పసుపు-పావుచెంచా, నూనె-రెండు చెంచాలు, కరివేపాకు-రెబ్బ.



**తయారీ :** వెలక్కాయ గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో నూనెపోసి అందులో ఎండు మిర్చి, మెంతి గింజలు, ఇంగువ, జీలకర్ర, మిన పప్పు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. నూనె తప్పించి తక్కిన తిరగమోత గింజలని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ మిగిలిన నూనెలో వెలక్కాయ గుజ్జు వేసి మూతపెట్టి మగ్గపెట్టుకోవాలి. పచ్చిగా ఉంటే కొద్దిగా నీళ్ళ, ఉప్పు వేస్తే త్వరగా మగ్గిపోతుంది. మిక్సీ లేదా రోట్లో ముందుగా తిరగమోత గింజలని దంచి ఆ తర్వాత వెలక్కాయ గుజ్జు వేసి రుబ్బుకోవాలి. నెయ్యి వేసుకుని తింటే అన్నంలోకి చాలా బాగుంటుంది.

## పచ్చి బొప్పాయితో..

**కావాల్సినవి :** పచ్చిబొప్పాయి-ఒకటి, నిమ్మరసం-అరకప్పు, కారం-అరకప్పు, ఉప్పు-పావు కప్పు, ఆవపిండి-పావుకప్పు, తాలింపుకోసం, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు-ఐదారు, కరివేపాకు-రెబ్బ, నూనె-అరకప్పు, మెంతులు-చెంచా.

**తయారీ :** పచ్చి బొప్పాయిని చెకునకతీసి తడిలేకుండా తుడిచి చిన్నముక్కలుగా కోసి ఎండలో పదినిమిషాలపాటు పెట్టుకోవాలి. తర్వాత స్టౌ వెలిగించి కడాయిలో మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించి మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక పాత్రలో తరిగిన బొప్పాయి ముక్కలు, నిమ్మరసం, కారం, ఆవపిండి, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి కడాయి పెట్టి, మొత్తం నూనె వేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు, పసుపు వేసి వేగనివ్వాలి. ఇందులోనే.. వెల్లుల్లి రెబ్బల్ని కచ్చాపచ్చాగా దంచి వాటినిఇ కూడా ఇదే నూనెలో వేసి బాగా వేగనివ్వాలి. ఆ తర్వాత స్టౌ కట్టేసి పోపుని చల్లారనివ్వాలి. దీన్ని మనం ముందుగా కలిపి పెట్టుకుననన మిశ్రమంలో వేసుకుని బాగా కలపాలి. ఇది వెంటనే కన్నా.. రెండు రోజులు ఊరితే బాగుం టుంది.



## కొబ్బరి తీయడం సులువే !

కొబ్బరి పచ్చడి.. దానికదే సాటి కదూ! అయితే.. టెంకాయ పగలగొట్టడం, పెంకు తీయం కాస్త జటిలమైన సంగతి కానీ కోకోనట్ స్లైసర్ టూల్ గనుక కొనుక్కున్నామంటే ఆ పని తేలిగ్గా పూర్తయి పోతుంది. మందమైన స్పూన్‌లా కనిపించే ఈ సాధనం ఇనుముతో తయారైనందున మన్నిక ఎక్కువే. దీంతో కొబ్బరికాయను సులువుగా పగలగొట్టి, కొబ్బరి తీయొచ్చు. వేళ్లకి గాయమౌతుందో, గచ్చు పగులుతుందో అన్న బెంగ ఉండదిక. □



## జామకాయతో...

**కావాల్సినవి :** దోర జామకాయలు-మూడు, పచ్చిమిర్చి-ఆరు, చింతపండు గుజ్జు-చెంచాన్నర, ఎండు మిరపకాయలు-నాలులు, ఉప్పు-తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఇంగువ-పావుచెంచా చొప్పున, ఉప్పు తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు జీలకర్ర, మినపప్పు, ఇంగువ పావుచెంచా చొప్పున, నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు

**తయారీ :** ముందుగా జామకాయల్ని శుభ్రం చేసి సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక అందులో నిలువుగా చీల్చిన పచినచమిర్చి వేసి వేయించుకోవాలి. ఇందులోనే జీలకర్ర మినపప్పు, ధనియాలు కూడా వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో రెండు చెంచాల నూనె వేసి అందులో జామ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఇందులోనే చింతపండు గుజ్జు కూడా వేసి మగ్గనివ్వాలి. ఇప్పుడు రోట్లో ముందుగా వేయించి పెట్టుకున్న జీలకర్ర పచ్చిమిర్చి, ధనియాలు, మినపప్పు మిశ్రమాన్ని రుబ్బుకోవాలి. అవి నలిగాక మగ్గిన జామకాయ ముక్కల్ని వేసి రుబ్బుకోవాలి. అప్పుడు స్టౌపైన కడాయి పెట్టి అందులో ఎండు మిర్చి,ఆవాలు, ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు వేసి తాలింపు పెట్టుకుంటే సరిపోతుంది. అన్నంలోకి బాగుంటుంది.



## దానిమ్మ ఊరగాయ ..

**కావాల్సినవి :** దానిమ్మ గింజలు-కప్పు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, జీలకర్ర-అరచెంచా, కారం-అరచెంచా, నూనె-రెండు చెంచాలు, ఆవాలు-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా కడాయిలో జీలకర్రని పొడిగా వేయించుకోవాలి. రోట్లో లేదా మిక్సీలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్రని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పానరతలో దానిమ్మ గింజలు, జలకర్ర-వెల్లుల్లిపొడి, ఉప్పు, కారం వేసి కలపాలి. స్టౌ వెలిగించి.. ఒక పాన్ నూనె పోసి వేడయ్యాక ఆవాలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తాలింపు చల్లారాక సిద్ధం చేసుకున్న దానిమ్మ గింజలపై వేసుకుంటే పచ్చడి సిద్ధం. దోసెల్లోకి బాగుంటుంది.



## పైనాపిల్‌తో..

**కావాల్సినవి :** పైనాపిల్-ఒకటి, ఉప్పు, కారం, మిరయాలపొడి-తగినంత, వేయించిన చిల్లీఫ్లేక్స్-చెంచా, కాల్చిన వెల్లుల్లి రెబ్బలు-ఐదు, ఆవనూనె-చెంచా, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి-రెండు చెంచాలు, పంచదార-చెంచా (పైనాపిల్ మరీ పుల్లగా ఉంటే అవసరం అవుతుంది), చాట్‌మసాలా చెంచా (నచ్చితే), దానిమ్మ గింజలు - చెంచా.



**తయారీ :** .. ఫైనాఫిల్ పచ్చగా ఉంటే ఒకటిరెండు రోజుల ఎండలో పెడితే పండిపోతుంది. దాని చెక్కుతీసి ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై నుండే పొట్టు తీసేసి గ్యాస్‌పొయ్యిమీద కాని గ్రిల్‌మీద కాల్చుకోవాలి. దీనివల్ల పచనచడికి చక్కని స్మోకీ రుచి అబ్బుఉంది.ఇప్పుడొక పాత్రలో అనాస ముక్కలు, ఉప్పు, మిరియాలపొడి, కారంచ చిల్లీఫ్లేక్స్ సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, చల్లార్చిన వెల్లుల్లి రెబ్బలు,చాట్‌మసాలా, దానిమ్మ గింజలు, చివరిగా ఆవనూనె వేసికలపాలి. వీటనినననంటినీ చెంచాతోకానీ, చేత్తోకానీ మెదిపి ఓ పదినిమిషాల తర్వాత తింటే అద్భుంతంగా ఉంటుంది. □

# ఈ స్టార్ ప్లేయర్లు నో యూజ్


అర్ష్‌దీప్ సింగ్


యజ్వేంద్ర చాహల్


ఇషాన్ కిషన్


కెఎల్ రాహుల్


మ్యాక్స్‌వెల్


రిషబ్ పంత్


మిచెల్ స్టార్క్


షమి


శ్రేయస్ అయ్యర్


మహ్మద్ సిరాజ్

## దిగ్గజాలు 10 మందికి బిగ్ షాక్

## నట్టేట ముంచిన ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ఫ్రాంచైజీలను నమ్ముకున్న పలువురు స్టార్ ప్లేయర్లకు వాటి నుండి అవమానాలు తప్ప లేదు. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పాటు పలు ఫ్రాంఛైజీలు ఊహించని, ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకుని నమ్ముకున్న వారిని నట్టేట ముంచాయి. కొందరు స్టార్ ప్లేయర్లవల్ల ఉపయోగంలేదని ఫ్రాంచైజీల యాజమాన్యాలు వారిని బలవంతంగా బయటకు పంపాయి. అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్‌తో సహా రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్ వంటి 10 మంది దిగ్గజాలు విడుదల చేసి షాకిచ్చాయి. ఐపీఎల్‌న చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ విడుదల చేసింది. ఐపీఎల్-2024 వేలంలో కోల్‌కతా అతడిని రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. స్టార్క్ మొత్తం 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు తీశాడు. మొదటి క్వాలిఫయర్, ఫైనల్స్‌లో అతడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కోల్‌కతా ఛాంపియన్‌గా నిలవడంలో స్టార్క్ పాత్ర కీలకం. అటువంటి ప్లేయర్‌ను ఇప్పుడు బయటకు పంపింది. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని అవసరం లేదంటూ గుజరాత్ టైటాన్స్ విడుదల చేసింది. గాయం కారణంగా, వన్డే ప్రపంచ కప్ ఫైనల్ నుండి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్న షమీ, గత ఐపీఎల్‌లోనూ ఆడలేకపోయాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌ను విడుదల చేసింది. గత ఐపిఎల్‌లో 10 మ్యాచ్‌ల్లో 5.78 సగటుతో 52 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా ఆరు వికెట్లు తీశాడు. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్‌ను కూడా రాజస్థాన్ రాయల్స్ బయటకు పంపింది. ఐపిఎల్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చాహల్ చరిత్ర సృష్టించాడు. టి20 ప్రపంచ ఛాంపియన్ భారత్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను పంజాబ్ కింగ్స్ విడుదల చేసింది. అతను జట్టు ప్రధాన బౌలర్ కావడం విశేషం. 2019లో పంజాబ్ టీమ్‌లో చేరాడు. గత సీజనులో 19 వికెట్లు తీశాడు. ఇక వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్‌ను ముంబై ఇండియన్స్ విడుదల చేసింది. ఐపిఎల్-2022కు ముందు కిషన్‌తో మళ్లీ రూ.15.25 కోట్లకు ముంబై ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో యువరాజ్ సింగ్ తర్వాత వేలంలో రెండవ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అయితే 14 మ్యాచ్‌ల్లో ఒక అర్థ సెంచరీతో సహా 320 పరుగులు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను విడుదల చేసింది. ఐపిఎల్‌లో సిరాజ్‌కు 93 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను 93 ఇన్నింగ్స్‌లో 30.34 సగటుతో 93 వికెట్లు తీశాడు. 21 పరుగులకే 4 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు.
కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ హయంలో గత ఐపిఎల్‌లో టైటిల్‌ను గెలుచుకుంది. అయినా అతన్ని బయటకు పంపించింది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను కూడా ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. లక్నో తొలి సీజన్ నుండి దానితో అనుబంధం కలిగి ఉన్నాడు. అతని కెప్టెన్సీలో గత ఐపిఎల్‌లో ఆ టీమ్ 7వ స్థానంలో ఉండగా, మొదటి, రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. రిషబ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్ బయటకు పంపింది. పంత్ కెప్టెన్సీలో ఢిల్లీ గత ఐపిఎల్‌లో 6వ స్థానంలో నిలిచింది.



## మూడో టెస్టులో 143 పరుగుల

# ఆధిక్యంలో కివీస్

## 263 పరుగులకు భారత్ ఆలౌట్

**న్యూఢిల్లీ:** టీమిండియాతో జరుగుతున్న మూడో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు మ్యాచ్ ముగిసిన సమయానికి న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ముంబైలో శనివారం నాడు జరిగిన సెకండ్ ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. క్రీజులో అజాజ్ పటేల్ 7 పరుగులతో కొనసాగుతున్నాడు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు, రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. 28 పరుగుల వెనుకంజతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. తొలి ఓవర్‌లోనే టామ్ లేథమ్‌ను ఒక పరుగుకే ఆకాశ్ దీప్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఆతర్వాత పిచ్ నెమ్మదిగా స్పిన్నర్లకు సహకరించింది. దీంతో జడేజా, అశ్విన్ చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు న్యూజిలాండ్ బ్యాటింగ్ కుదేలైంది. డేవన్ కాన్వే 22 పరుగులు, రచిన్ రవీంద్ర 4 పరుగులు, డారిల్ మిచెల్ 21 పరుగులు, టామ్ బ్లండెల్ 4 పరుగులు, గ్లెన్ ఫిలిప్ 26 పరుగులు, ఇష్ సోధి 8 పరుగులు, మ్యాట్ హెన్రీ 10 పరుగుల స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 86 పరుగులతో రెండో రోజు ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా 263 పరుగులకు ఆలౌట్ అయింది. శుభమన్ గిల్ 90 పరుగులు, రిషభ్ పంత్ 60 పరుగులతో హాఫ్ సెంచరీలతో రాణించారు. వాషింగ్టన్ సుందర్ 38 పరుగులతో ఆకట్టుకున్నాడు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 28 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. న్యూజిలాండ్ తొలిరోజు 10 వికెట్లు నష్టానికి 235 పరుగులు, రెండో రోజు 9 వికెట్లు నష్టానికి 171 పరుగులు చేయగా, భారత్ 10 వికెట్ల నష్టానికి 263 పరుగులతో కొనసాగుతోంది. ఇక న్యూజిలాండ్ రెండోఇన్నింగ్స్ దాదాపు ముగిసినట్లే. దీంతో మూడోరోజు ఆదివారం మ్యాచ్ ముగిసే అవకాశం ఉంది.

## సియోల్ ఓపెన్ టెన్నిస్‌లో సెమీస్‌కు భారత్ జోడీ



**న్యూఢిల్లీ:** సియోల్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-100 ఛాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ జోడీ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెన్నిస్ ప్లేయర్ మైనేని సాకేత్-రామకుమార్ రామనాధన్ జోడీ సెమీఫైనల్స్‌లోకి చేరుకుంది. దక్షిణ కొరియాలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పురు షుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామకుమార్ జంట 6-3, 6-1తో దక్షిణ కొరియాకు చెందిన యోంగ్ సియోక్ జియోంగ్-యుసంగ్ పార్క్ జోడీపై గెలుపుసాధించింది. 59 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ జంట 4 ఏఎస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను 4 సార్లు బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో ఆడుతున్న హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ భారత్‌కే చెందిన తన భాగస్వామి నిక్కీ కలియంద పునాచా జోడీ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ అనిరుధ్-నిక్కీ జంట 1-6, 3-6తో దక్షిణ కొరియాకుచేందిన జిసుంగ్ నామ్-బ్రిటన్‌కు చెందని జోషువా పారిస్ జోడీ చేసిలో ఓటమిపాలైంది.



## వరల్డ్ రెజ్లింగ్‌లో భారత్‌కు ఏకైక కాంస్యం

**న్యూఢిల్లీ:** ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఏకైక కాంస్య పతకం లభించింది. నాన్ ఒలింపిక్ వెయిట్ కేటగిరీల్లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించారు. అల్బేనియా రాజధాని టిరానాలో శనివారం ముగిసిన సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో మహిళల ఫ్రీస్టయిల్ 59 కేజీల విభాగంలో మాన్సి అహ్లావత్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.
కాంస్య పతక బౌట్‌లో మానిస 5-0తో కెనడా రెజ్లర్ లారెన్స్ బ్యూరెడార్డ్‌ను ఓడించింది. సెమీ ఫైనల్లో మాన్సి 1-4తో మంగోలియాకు చెందిన సుఖీ సెరెన్ చిమెడ్ చేతిలో ఓడిపోయింది. 65 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో మనిషా భన్వాలా 2-8తో జపాన్‌కు చెందిన మివా మొరికావా చేతిలో పరాజయం పాలైంది. కాగా పారిస్ ఓపెన్ మాస్టర్స్-1000 టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ ద్వయం కథ ముగిసింది. డబుల్స్ ఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 6-7 (13/15), 5-7తో నెదర్లాండ్స్‌కు చెందిన వెస్లీ కూలాఫ్-క్రొయేషియాకు చెందిన మెక్‌టిక్ జంట చేతిలో ఓడింది.

## నివాబుపా హెల్త్ ఇన్సూరెన్స్ రూ.2,200 కోట్ల ఐపిఒ

**ముంబై, నవంబరు 2:** ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ 'నివాబుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్' ఐపిఒ త్వరలోనే మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు రానుంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఐపిఒ ద్వారా రూ.800 కోట్లు విలువ చేసే తాజా ఈక్విటీ షేర్లను జారీచేయనున్నట్లు నివా బుపా తెలిపింది. రూ.1,400 కోట్లవిలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్ బుపా సింగపూర్ హోల్డింగ్స్ లిమిటెడ్, ఇన్వెస్టర్ ఫెటిల్ టోన్ ఎల్‌ఎల్‌పి తమ వాటాలను విక్రయించనున్నారు. ప్రమోటార్లకు కంపెనీలో 89.07శాతం వాటా కలిగి ఉన్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని కంపెనీ నికర ఆదాయాన్ని బలోపేతం చేయడానికి, మిగిలిన డబ్బుని కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. నవంబరు 13న దలాల్ స్ట్రీట్‌లో షేర్లు లిస్ట్ కానున్నాయి. ధరలశ్రేణి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూ రెన్స్, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ తర్వాత దేశీయంగా ఐపిఒకు రానున్న నాలుగో ఆరోగ్య బీమా సంస్థనే నివా బుపా. 2024 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రాతిపదికన సంస్థ నికర లాభం రూ.12.5 కోట్ల నుంచి రూ.81.85 కోట్లకు చేరింది. జూన్ త్రైమాసికంలో కంపెనీ రూ.18.8 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, కోటాక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ, యాక్సిస్ కేపిటల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మోతీలాల్ ఓస్వాల్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## 'ఎక్స్'లో ఇంజినీరింగ్ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, నవంబరు 2:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. అయితే ఎక్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇంజినీరింగ్ విభాగపు ఉద్యోగులకు పెద్ద మొత్తంలో లే ఆఫ్‌లు ప్రకటించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఎక్స్ యాజమాన్యం ఉద్యోగులను ఓ పేజీ నివేదిక కోరింది. ఈ నేపథ్యంలో తాజాగా మెయిళ్ల ద్వారా ఉద్యోగులకు సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే ఉద్యోగుల తొలగింపుపై యాజమాన్యం బహిరంగంగా స్పందించలేదు. 2022 అక్టోబరులో ఎలాన్ మస్క్ ఎక్స్‌ను కొనుగోలు చేసినప్పుడు కంపెనీ విలువ సుమారు 44 బిలియన్లు. అప్పట్లో ఈ సంస్థలో ఉన్న 6వేల మంది ఉద్యోగుల్లో దాదాపు 80శాతం మందిని తొలగించారు. ఈ యేడాది జనవరిలో ఆన్‌లైన్‌లో విద్వేషపూరిత కంటెంట్ రాకుండా పర్యవేక్షించే వెయ్యి మంది సేఫ్టీ సిబ్బందిని ఎక్స్ తొలగించింది. కాగా సంస్థలో వస్తున్న వివిధ ఒడుదుడుకుల కారణంగా ప్రస్తుతం ఎక్స్ విలువ 9.4 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమం ఎక్స్‌కు ఉన్న విలువను అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన సోషల్ మీడియా ట్రూత్ అధిగమించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సోషల్ మీడియా ఎక్స్ కంటే ట్రంప్ ట్రూత్ మీడియా విలువైనదిగా రికార్డ్ సృష్టించింది. ట్రంప్‌నకు సంబంధించిన ట్రూత్ సోషల్ మీడియా షేర్లు దూసుకుపోతున్నట్లుగా ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ ఫిడిలిటీ వెల్లడించింది. ప్రస్తుతం ఎక్స్‌కు 9.4బిలియన్ డాలర్ల విలువ ఉండగా, ట్రంప్ ట్రూత్ 10బిలియన్ డాలర్లతో ముందు స్థానంలో ఉందని పేర్కొంది. కాగా ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డినాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా భారీఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తున్న విషయం విదితమే.



## కార్లకు బీమాతో నో టెన్షన్!

**ముంబై, నవంబరు 2:** ఇటీవల వచ్చిన దానా తుపాను కారణంగా ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్‌లోని పలు ప్రాంతాలకు నష్టం వాటిల్లింది. ఇళ్లు, కార్లు, ఇతర ఆస్తులు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా కార్లకు సంబంధించి ఇలాంటి సమయంలో బీమా అనేది బాధితులను ఆదుకుంటుంది. అయితే ఆ బీమాలో ప్రతి వైపరీత్యాలకు కవరేజీ ఉండడం చాలా ముఖ్యం. ఆ అంశాన్ని కారు బీమా తీసుకునే ముందే గమనించాలి. అన్ని రకాల పాలసీల్లో దీన్ని అమలు చేయకపోవచ్చు. ప్రస్తుతం కార్ల వినియోగం బాగా పెరిగింది. వాటిని కొనడంతో పాటు విపత్తు సమయంలో రక్షణకు అవసరమైన బీమా తీసుకోవడం చాలా అవసరం. సాధారణంగా కార్లు కొనుగోలు చేసినప్పుడు బీమా పాలసీ తీసుకుంటాం. ఆ సమయంలో బీమా కవరేజీని పూర్తిగా పరిశీలించాలి. అలాగే అనేక కంపెనీల బీమాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే మనకు అనుకూలమైన దాన్ని ఎంపిక చేసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలపై అందించే కవరేజీపై నిబంధనలను స్పష్టంగా చదవాలి. వాటిలో షరతులను కూడా తెలుసుకుని, పూర్తి కవరేజీ ఉంటేనే బీమా తీసుకోవాలి. సమగ్ర కవరేజ్ పాలజీ ద్వారా వివిధ ప్రకృతి వైపరీత్యాల వల్ల కారుకు కలిగే నష్టాలకు బీమా అందిస్తుంది. సుడిగాలులు, వర్షాలు, వరదల సమయంలో కారుకు కలిగే నష్టాలకు పరిహారం అందచేస్తుంది. అయితే పాలసీ, బీమా ప్రొవైడర్‌పై ఆధారపడి కొన్ని షరతులు, నిబంధనలు ఉంటాయి. బీమా తీసుకునే ముందు వాటిని సమగ్రంగా పరిశీలన చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా కారు దెబ్బతింటే బీమా క్లెయిమ్ చేసుకోవడానికి ఒక నిర్దిష్ట విధానం అనుసరించాలి. ముందుగా ప్రమాదం జరిగిన తీరును, కలిగిన నష్టాన్ని బీమా కంపెనీకి తెలియచేయాలి. వాహనం దెబ్బతిన్న వెంటనే వీలైనంత త్వరగా ఈపనిచేయాలి. అలాగే మీ ఫిర్యాదు బీమా కంపెనీకి అందినట్లు నిర్ధారణ చేసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న మునుపటి మొత్తాన్ని చెల్లించాలి. అనంతరం బీమా కంపెనీ తమ నిబంధనలు, షరతుల ఆధారంగా నష్టాన్ని అంచనా వేసి చెల్లింపును విడుదల చేస్తుంది.



## యుపిఐ లైట్‌తో ఇక చెల్లింపుల వెల్లువ

**ముంబై, నవంబరు 2:** సామాన్యులు కూడా మరింత సులువుగా లావాదేవీలు జరిపేందుకు యుపిఐ లైట్ అనే వెర్షన్ కూడా అందుబాటులోకివచ్చింది. చిన్న మొత్తాల చెల్లింపుల కోసం ఆన్ డివైస్ వాలెట్‌గా ఇది పనిచేస్తుంది. లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి డబ్బులను యుపిఐ లైట్‌కు పంపించుకోవచ్చు. ఇప్పుడు కొత్తగా యుపిఐ లైట్‌లోకి డబ్బు ఆటోమెటిక్‌గా ట్రాన్స్‌ఫర్ అవుతుంది. నవంబర్ ఒకటి నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. యుపిఐ లైట్‌లో సొమ్ము నిర్ణీత పరిమితి కన్నా తక్కువగా ఉంటే గతంలో మాన్యువల్‌గా టాప్ అప్ చేసుకోవాల్సి వచ్చేది. కానీ నవంబరు ఒకటి నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. వాలెట్‌లో బ్యాలెన్స్ తక్కువగా ఉంటే కొత్త ఫీచర్ సాయంతో ఆటోమేటిక్‌గా టాప్ అప్ అవుతుంది. దీంతో మీ డిజిటల్ చెల్లింపులకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఆటో టాప్ ఫీచర్ తీసుకువచ్చింది. ఉదాహరణకు మీ యుపిఐ లైట్ వాలెట్‌లో రూ.100 సెట్ చేసుకున్నారు. అంటే మీ ఖాతాలో రూ.100 కంటే తక్కువ మొత్తం ఉంటే లింక్‌చేసిన బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా డబ్బులు యాడ్ అవుతుంది. గతంలో అయితే పరిమితి కన్నా తక్కువ డబ్బులు ఉంటే మీరు మాన్యువల్‌గా ట్రాన్స్‌ఫర్ చేసుకోవాల్సి వచ్చేది. యుపిఐ లైట్ ద్వారా డబ్బును మాత్రమే పంపే వీలుంటుంది. ఈ ఖాతాలోకి నేరుగా వేరొకరు డబ్బులు పంపడానికి వీలుండదు. లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి మాత్రమే డబ్బులు జమ చేసుకునే అవకాశం ఉంది. యుపిఐ లైట్‌ను చాలా సులభంగా వినియోగించుకోవచ్చు. చిన్న మొత్తాల లావాదేవీలు నిర్వహించడానికి బాగా ఉపయోగపడుతుంది. పిన్ లేకుండా చెల్లింపులు జరపవచ్చు. నెట్‌వర్క్ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా సురక్షితంగా పనిచేస్తుంది. ఇది ఒక ఆన్ డివైస్ వాలెట్ లాంటిది. గతంలో యుపిఐ లైట్ ద్వారా గరిష్టంగా రూ.500 విలువైన లవాదేవీలు నిర్వహించే వారుండేది. వాలెట్‌లో గరిష్టంగా రూ.2 వేలు ఉంచుకోవాలి. కొత్తగా వచ్చిన ఆటో టాప్ నేపథ్యంలో వాటిని సవరించారు. ఇప్పుడు గరిష్టంగా రూ.4వేలు ఉంచు కునే అవకాశం లభించింది. లావాదేవీ గరిష్ట పరిమితిని పెంచాలని ఆర్‌బిఐ ప్రతిపాదించింది.




# వాణిజ్యం

## మారుతి ఫస్ట్ 'ఈవీ' రెడీ టు లాంచ్

**ముంబై, నవంబరు 2:** భారతీయ మార్కెట్లో అమ్మకాలపరంగా అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి అడుగు పెట్టడానికి సన్నద్ధమైంది. ఇందులో భాగంగానే కంపెనీ టయోటాలో కలిసి ఇవిఎక్స్ పేరుతో ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేయడానికి సన్నద్ధమైంది. టయోటా కిర్లోస్కర్ మోటార్, మారుతి సుజుకీ ఇండియా రెండూ కలిసి మొదటి ఎలక్ట్రిక్ కారును 2025లో ఇవిఎక్స్ కారును లాంచ్ చేయనున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉండనుంది. కంపెనీ ఈ ఎలక్ట్రిక్ కారును గుజరాత్‌లోని తయారీ కర్మాగారంలో ఉత్పత్తి చేయనుంది. మారుతి సుజుకీ తయారీ కర్మాగారం, గుజరాత్ హన్సల్‌పూర్‌లో ఉంది. దీని వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7,50,000 యూనిట్లు. ప్రస్తుతం ఇక్కడ బాలెనో, స్విఫ్ట్, డిజైర్, ఫ్రాంక్స్ వంటి మోడల్‌లు తయారవుతున్నాయి. ఈ కార్లను సంస్థ దేశీయ విఫణిలో మాత్రమే కాకుండా, విదేశాలకు కూడా ఎగుమతి చేయనుంది. మారుతి సుజుకీ లాంచ్ చేయనున్న కొత్త ఇవి ఎక్స్ కారు 60 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ పొందుతుంది. ఇది ఒక ఫుల్ చార్జ్‌తో 500 కిలోమీటరు నుంచి 550 కిలోమీటర్ రేంజ్ అందిస్తుందని తెలుస్తోంది. ఇవిఎక్స్ ఆల్ వీల్ డ్రైవ్ సిస్టం పొందనున్నట్లు తెలిసింది. లాంచ్‌కు సిద్ధమవుతున్న మారుతి సుజుకీ ఎలక్ట్రిక్ కారుకు సంబంధించిన చాలా వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.




## పోర్ట్ ఫోలియో స్టాక్‌లో కోటి షేర్లు విత్‌డ్రా!

**ముంబై, నవంబరు 2:** దేశీయ ప్రముఖ పెట్టుబడిదారు విజయ్‌కేడియా పోర్ట్‌ఫోలియో స్టాక్ గడచిన వారంలో దేశీయ స్టాక్ మార్కెట్లో పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు మంచి పెరుగుదలను చూడడంతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించిన విషయం విదితమే. ఈ వారం పటేల్‌ఇంజినీరింగ్ ఒక ఒప్పందం గురించి స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. నాన్-కోర్ ఆస్తులను ఆఫ్ లోడ్ చేసే వ్యూహంలో భాగంగా వెల్‌స్పన్ మిచిగాన్ ఇంజినీర్స్ లిమిటెడ్‌లో మిగిలిన 9.99శాతం ఈక్విటీ వాటాను రూ.100 కోట్లకు విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. డీల్ విజయవం తంగా పూర్తికావడంతో అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం కంపెనీకి నగదు ప్రవాహాలకు గణనీయంగా పెంచడంలో దోహదపడుతుదని పటేల్ ఇంజినీరింగ్ వెల్లడించింది. కంపెనీ వ్యూహాత్మక ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడానికి అదనపు ఆర్థిక బలాన్ని అందిస్తుందని పేర్కొంది. ఈ ఆదాయాన్ని ఉపయోగించడం వల్ల కంపెనీ బ్యాలెన్స్ షీట్ బలోపేతం అవుతుంది. కీలక రంగాల్లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం ద్వారా, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, ఆవిష్కరణలను నడపడం, మార్కెట్ ఉనికిని విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. వెల్స్పన్ మిచిగాన్ ఇంజినీర్స్ లిమిటెడ్‌లో వాటాను వెల్స్పన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కొనుగోలు చేసిందని వెల్లడైంది. అయితే సెప్టెంబరు 2024లో ప్రముఖ ఇన్వెస్టర్ విజయ్ కేడియా పటేల్ ఇంజినీరింగ్ కంపెనీలో ఉన్న 1.20 కోట్ల షేర్లను విక్రయించినట్లు వెల్లడైంది. దీంతో కంపెనీలో ఆయనకున్న 1.42 శాతం వాటాలు చేతులు మారాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సెప్టెంబర్ 2024 నాటికి పటేల్ ఇంజినీరింగ్ ప్రమోటర్ల వాటాలో 88.7 శాతం తాకట్టులో ఉన్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.